LGTV

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,255 | పేజీలు -12 | గురువారం -16 - జూలై - 2026 | వెల రూ.2/-

లోకల్ గైడ్ www.localguidenews.com తెలంగాణ

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

## ఇరాన్‌పై భీకర దాడులకు ప్రణాళిక..

- సిచ్యుయేషన్ రూమ్‌లో ట్రంప్ ఎమర్జెన్సీ మీటింగ్
- పశ్చిమాసియా మరోసారి రణరంగంగా మారబోతుందా? వైమానిక దాడులతో దద్దరిల్లనుందా? మునుపటి కంటే.. భీకరంగా దాడులు జరగబోతున్నాయా? అంటే అవుననే సమాధానం వస్తోంది.ఖమేనీ అంత్యక్రియల తర్వాత ఇరాన్ వైఖరిలో మార్పులు కనిపిస్తున్నాయి.



పశ్చిమాసియా మరోసారి రణరంగంగా మారబోతుందా? వైమానిక దాడులతో దద్దరిల్లనుందా? మునుపటి కంటే.. భీకరంగా దాడులు జరగబోతున్నాయా? అంటే అవుననే సమాధానం వస్తోంది .ఖమేనీ అంత్యక్రియల తర్వాత ఇరాన్ వైఖరిలో మార్పులు కనిపిస్తున్నాయి. మిగతా 2లో

## రండి.. చట్టాన్ని ఎదుర్కోండి: షేక్ హసీనా రాకపై బంగ్లాదేశ్ సర్కార్ స్పందన

- ఈ ఏడాది చివరి నాటికి బంగ్లాదేశ్ వెళతానంటున్న షేక్ హసీనా
- హసీనాకు స్వాగతమన్న ప్రధాని రెహమాన్ సలహాదారు జాహెద్
- అయితే తనపై ఉన్న కేసులను హసీనా ఎదుర్కోవాలని వ్యాఖ్య



బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా మళ్లీ స్వదేశానికి తిరిగి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారనే వార్తలపై అక్కడి ప్రస్తుత ప్రభుత్వం అత్యంత దూకుడుగా స్పందించింది. మిగతా 2లో

## జైల్లో పెట్టినా ప్రజల కోసం పోరాటం ఆగదు



- బాల్కొండ నియోజకవర్గం, భీంగల్ ప్రజల దశాబ్దాల కల అయిన అభివృద్ధి పనులను తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ తాను తలపెట్టిన శాంతియుత 'కఠోర నిరాహార దీక్ష'ను పోలీసు బలగాలతో అడ్డుకోవడం రాష్ట్ర ప్రభుత్వ అప్రజాస్వామిక, రాక్షస చర్య అని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు.
- ప్రజా సమస్యల సాధన కోసం తాను అహింసా మార్గంలో నిరసన తెలియజేస్తుంటే, ప్రభుత్వం పోలీసులతో ఉక్కుపాదం మోపాలని చూడటం శోచనీయమన్నారు.

బాల్కొండ నియోజకవర్గం, భీంగల్ ప్రజల దశాబ్దాల కల అయిన అభివృద్ధి పనులను తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ తాను తలపెట్టిన శాంతియుత 'కఠోర నిరాహార దీక్ష'ను పోలీసు బలగాలతో అడ్డుకోవడం రాష్ట్ర ప్రభుత్వ అప్రజాస్వామిక, రాక్షస చర్య అని బాల్కొండ మిగతా 2లో

## ఫ్యూచర్ సిటీకి స్టెప్పింగ్ స్టోన్‌గా అమెజాన్ డేటా సెంటర్

**ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి అమెజాన్ డేటా సెంటర్ మైలురాయి**

**ఫ్యూచర్ సిటీలో అమెజాన్ డేటా సెంటర్‌కు రేవంత్ శంకుస్థాపన**

**ఫ్యూచర్ సిటీలో ఫార్చ్యూన్-500 కంపెనీలకు ఆహ్వానం**

- మెట్రో విస్తరణ, ఈవీ బస్సులు, మూసీ ప్రక్షాళనకు ప్రాధాన్యం
- భూములు ఇచ్చిన రైతులకు పరిహారం అందించాలని ఆదేశం
- 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్న సీఎం
- ఫ్యూచర్ సిటీలో అమెజాన్ కొత్త డేటా సెంటర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు.
- 2047 కల్లా 3 ట్రిలియన్ ఎకానమీకి చేరుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.
- నగరంలో ఉన్న పరిశ్రమలను బయటకు తరలిస్తామన్నారు.
- మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ చేపట్టామని, డీజిల్ నుంచి ఈవీలుగా బస్సులను మారుస్తామని వెల్లడించారు.
- ఈవీ వాహనాల రిజిస్ట్రేషన్‌లో జీరో ట్యాక్స్ అమలు చేస్తున్నామని అన్నారు.
- ఫార్చ్యూన్ కంపెనీలకు హబ్‌గా హైదరాబాద్ మారనుందని, ప్రపంచంలోనే అత్యంత అధునాతనమైన నగరాన్ని నిర్మిస్తున్నామని వెల్లడించారు.




ఫ్యూచర్ సిటీలో అమెజాన్ కొత్త డేటా సెంటర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. 2047 కల్లా 3 ట్రిలియన్ ఎకానమీకి చేరుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. భారత జీడీపీకి 10శాతం అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. కాలుష్యరహిత నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతామని చెప్పారు. నగరంలో ఉన్న పరిశ్రమలను బయటకు తరలిస్తామన్నారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ చేపట్టామని, డీజిల్ నుంచి ఈవీలుగా బస్సులను మారుస్తామని వెల్లడించారు. ఈవీ వాహనాల రిజిస్ట్రేషన్‌లో జీరో ట్యాక్స్ అమలు చేస్తున్నామని అన్నారు. ఫార్చ్యూన్ కంపెనీలకు హబ్‌గా హైదరాబాద్ మిగతా 2లో

## అప్పుడు ముగ్గురు.. ఇప్పుడు అందరూ!

కాళేశ్వరంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల దిగువ ప్రాంతాల్లో నివసించే ప్రజల ప్రాణాలు, ఆస్తుల భద్రత దృష్ట్యా బ్యారేజీల్లో నీటిని ఎత్తిపోయొద్దని, నిల్వ చేయొద్దని రిటైర్డ్ హైదరాబాద్ ఇంజనీర్ల సంఘం అభిప్రాయపడింది. ఎన్‌డీఎసఏ ( జాతీయ ఆనకట్టల భద్రతా ప్రాధికార సంస్థ) సూచించిన అన్ని భద్రతా చర్యలు పూర్తయ్యే వరకు నీటిని ఎత్తిపోయడం కానీ, నిల్వ చేయడం వద్దని పేర్కొంది. ఆ సంఘం అధ్యక్షుడు జంబుల్ రెడ్డి, ఉపాధ్యక్షులు రఘుమారెడ్డి ఈ మేరకు ఓ ప్రకటన చేశారు




కాళేశ్వరంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల దిగువ ప్రాంతాల్లో నివసించే ప్రజల ప్రాణాలు, ఆస్తుల భద్రత దృష్ట్యా బ్యారేజీల్లో నీటిని ఎత్తిపోయొద్దని, నిల్వ చేయొద్దని రిటైర్డ్ హైదరాబాద్ ఇంజనీర్ల సంఘం అభిప్రాయపడింది. మిగతా 2లో

## దేశంలోనే ప్రభుత్వ ఆధ్వర్యంలోని తొలి ఏఐ యూనివర్సిటీ




- దేశంలో ఏఐ విద్య, టెక్నాలజీ, ఆవిష్కరణలకు సంబంధించి కర్ణాటకను ఒక ప్రముఖ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రంగం సిద్ధమైంది.
- విద్య, పరిశోధన, డిజిటల్ మౌలిక సదుపాయాల్లో పెట్టుబడులు పెట్టడం ద్వారా రాష్ట్రం 'ఏఐ-స్థానిక కర్ణాటక'ను నిర్మించే దిశగా కృషి చేస్తుందని అన్నారు.

దేశంలో ఏఐ విద్య, టెక్నాలజీ, ఆవిష్కరణలకు సంబంధించి కర్ణాటకను మిగతా 2లో

## రూ.1.27 లక్షల కోట్లతో 'సెమీకండక్టర్ మిషన్ 2.0'కు ఆమోదం!

**సెమీకండక్టర్ల స్వదేశీ ఉత్పత్తిని సాధించడమే లక్ష్యం**

- దేశాన్ని గ్లోబల్ టెక్నాలజీ హబ్‌గా మార్చే దిశగా కేంద్ర ప్రభుత్వం మరో చారిత్రాత్మక అడుగు వేసింది.
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం (జూలై 15, 2026) జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన 'ఇండియా సెమీకండక్టర్ మిషన్ 2.0' (ISM 2.0) కింద రూ.1.27 లక్షల కోట్ల బడ్జెట్ ప్రతిపాదనకు ఆమోదముద్ర వేశారు.



దేశాన్ని గ్లోబల్ టెక్నాలజీ హబ్‌గా మార్చే దిశగా కేంద్ర ప్రభుత్వం మరో చారిత్రాత్మక అడుగు వేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం (జూలై 15, 2026) జరిగిన కేంద్ర మంత్రివర్గ మిగతా 2లో

## ప్రశాంత్ రెడ్డి నిర్బంధం.. ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక పాలనకు నిదర్శనం

**కోర్టుకు పోయి బెయిల్ తెచ్చుకొని ఆరుగురిని హత్య చేశాడు"**

- నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం వేల్పూరులో ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డిని పోలీసులు నిర్బంధించడాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు.
- సోషల్ మీడియాతో ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ శాంతియుతంగా నిరాహార దీక్ష చేయాలని నిర్ణయించుకున్న ప్రశాంత్ రెడ్డిని పోలీసులు నిర్బంధించడం దారుణమన్నారు.



నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం వేల్పూరులో ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డిని పోలీసులు నిర్బంధించడాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. సోషల్ మీడియాతో ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ప్రజా సమస్యలపై మిగతా 2లో

## 50 నామినేటెడ్ పదవులు ఈ నెలలోనే భర్తీ




- మంచి పనితీరు కనబరిచిన వారిని రెన్యువల్ చేస్తామన్న మహేశ్ గౌడ్
- పార్టీ పదవులపై మీనాక్షి నటరాజన్ తో చర్చించామని వెల్లడి
- మండల కమిటీలలో డీసీసీల రిపోర్ట్ ఫైనల్ అని స్పష్టీకరణ

ఈ నెలలోనే 50 నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటించారు. మిగతా 2లో

## హెల్త్ కార్డుల పంపిణీ కూడా జూటాయే

**డేట్లు, డెడ్‌లైన్లు మారుతున్నాయి..**

**ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధం**

- అర్హులందరూ జాబితాలో పేరుండేలా చూడాలి
- 'సర్' కార్యక్రమంలో పాల్గొన్న కేటీఆర్ కుటుంబసభ్యులతో కలిసి వివరాల నమోదు
- కార్డుల జారీ లేదు- ప్రీమియం వసూలు చేసి పథకం అమలు చేయకపోవడం మోసమే
- ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల ఎంప్లాయిస్ హెల్త్ స్కీం విషయంలో రేవంత్ ప్రభుత్వం తీరు కొండంత రాగం తీసి కూసింత పాట పాడినట్లుంది అని అసెంబ్లీలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ టి.హరీష్‌రావు ధ్వజమెత్తారు.
- రేవంత్‌కు హడావుడి ఎక్కువ.. అసలు విషయం తక్కువ అని, హెల్త్ కార్డులు ఇవ్వడంతోపాటు ఈరోజు నుంచే ఉచిత వైద్య సేవలు అందిస్తామని చెప్పిన మాటలు జూటా అని తేలిపోయిందని విమర్శించారు.
- పథకం అమలుకు మార్గదర్శకాల విడుదల లేదు.. నెట్‌వర్క్ హాస్పిటల్స్‌తో సంతృప్తికరమైన ఒప్పందం లేదు.. పథకం అమలు చేయకుండానే రెండు నెలలుగా ఉద్యోగుల జీతం, పెన్షన్ల నుంచి 1.5 శాతం కోత విధించిన సర్కారు పథకం అమలులో మాత్రం చేతులెత్తేసిందని ధ్వజమెత్తారు.



పాడినట్లుంది అని అసెంబ్లీలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ టి.హరీష్‌రావు ధ్వజమెత్తారు.రేవంత్‌కు హడావుడి ఎక్కువ.. అసలు విషయం తక్కువ అని, హెల్త్ కార్డులు ఇవ్వడంతోపాటు ఈరోజు నుంచే ఉచిత వైద్య సేవలు అందిస్తామని చెప్పిన మాటలు జూటా అని తేలిపోయిందని

ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల ఎంప్లాయిస్ హెల్త్ స్కీం విషయంలో రేవంత్ ప్రభుత్వం తీరు కొండంత రాగం తీసి కూసింత పాట విమర్శించారు. పథకం అమలుకు మార్గదర్శకాల విడుదల లేదు.. నెట్‌వర్క్ హాస్పిటల్స్‌తో మిగతా 2లో

## జవహర్‌నగర్ డంప్‌యార్డ్ తరలింపు వరకు పోరాటం ఆగదు



- జవహర్‌నగర్ డంప్‌యార్డ్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమానికి పూర్తి మద్దతు ఇస్తానని, సమస్య పరిష్కారమై డంప్‌యార్డ్ తరలించే వరకు ప్రజలతో కలిసి పోరాటం కొనసాగిస్తానని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు.
- బుధవారం శామీర్‌పేట్‌లోని తన నివాసంలో జవహర్‌నగర్ డంప్‌యార్డ్ వ్యతిరేక అఖిలపక్ష నేతలు, జేఏసీ నాయకులు, స్థానిక ప్రజలు ఎంపీని కలిసి తమ ఉద్యమానికి నాయకత్వం వహించాలని కోరారు.

జవహర్‌నగర్ డంప్‌యార్డ్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమానికి పూర్తి మద్దతు ఇస్తానని, మిగతా 2లో

## ఇరాన్‌పై భీకర దాడులకు ప్రణాళిక..

శత్రువులపై కాలు దువ్వుతున్నట్లుగా కనిపిస్తోంది. శాంతి ఒప్పందం పేరుతో చర్చలు జరుపుతున్నా.. దాడులకు మాత్రం ఏ మాత్రం వెనకాడడం లేదు. ఇరు పక్షాలు కూడా పరస్పర దాడులకు దిగుతున్నాయి. దీంతో మధ్యప్రాచ్యం మరోసారి అట్టుడుకుతోంది.గత రాత్రి ఇరాన్‌లోని ప్రధాన లక్ష్యాలపై అమెరికా ఏడు గంటల పాటు భీకర దాడులు చేసింది. ఇప్పుడు మరోసారి అత్యంత భీకర స్థాయిలో దాడులు చేసేందుకు అమెరికా సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వైట్‌హౌస్‌లోని అత్యంత భద్రత కలిగిన సిచ్యుయేషన్ రూమ్‌లో అత్యున్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఇరాన్‌కు భారీ నష్టం కలిగించి, హార్ముజ్ జలసంధిని తిరిగి తెరవడంతో పాటు అణు కార్యక్రమాన్ని నిలిపివేయాలనే అమెరికా డిమాండ్‌ను అంగీకరించేలా ఒత్తిడి తీసుకురావడమే ప్రధాన లక్ష్యంగా చర్చలు జరిగినట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంది.సిచ్యుయేషన్ రూమ్ సమావేశానికి ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, విదేశాంగ మంత్రి మార్కో రుబియో, రక్షణ మంత్రి పీట్ హెగ్‌సెత్, జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ ఛైర్మన్ జనరల్ డాన్ కేన్, సీఐఏ డైరెక్టర్ జాన్ ర్యాట్‌క్లిఫ్, వైట్‌హౌస్ ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్‌కాఫ్ సహా పలువురు కీలక అధికారులు హాజరైనట్లు సమాచారం. ఈ సమావేశంలో ఇరాన్‌లోని వ్యూహాత్మక లక్ష్యాలపై తీవ్ర స్థాయి దాడులకు కార్యాచరణ రూపొందించినట్లు తెలుస్తోంది. దీంతో రాబోయే రోజుల్లో యుద్ధం మరింత విస్తరించే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.అమెరికా మీడియా ఆక్సియోస్ కథనం ప్రకారం.. ప్రస్తుతం అమెరికా లక్ష్యం హార్ముజ్ జలసంధి గుండా ప్రయాణించే నౌకలపై దాడులు చేసే ఇరాన్ సామర్థ్యాన్ని తీవ్రంగా బలహీనపరిచేలా కీలక లక్ష్యాలపై భారీ దాడులు నిర్వహించడం టార్గెట్‌గా పెట్టుకున్నట్లు తెలుస్తోంది.ఇటీవల కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం విఫలమైన తర్వాత ఇరాన్ మళ్లీ దాడులు ప్రారంభించింది. జోర్డాన్, కువైట్, బహ్రెయిన్‌లోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ తాజా క్షిపణి దాడులు జరిపింది. దీనికి ప్రతిస్పందనగా అమెరికా మంగళవారం మధ్యాహ్నం నుంచి ఇరాన్ నౌకాశ్రయాలపై నౌకాదళ దిగ్బంధం అమలు ప్రారంభించింది. ఈ పరిణామంతో పశ్చిమాసియాలో పరిస్థితులు మరింత దిగజారిపోయాయి.ఇక సమావేశానికి ముందు ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ.. ఇరాన్‌పై వరుస దాడులు కొనసాగుతాయని హెచ్చరించారు. "ఈ రాత్రి తీవ్రంగా దాడి చేస్తాం.. రేపు ఇంకా తీవ్రంగా దాడి చేస్తాం.. ఆ తర్వాతి రోజు కూడా అదే కొనసాగుతుంది. వచ్చే వారం పరిస్థితి ఇరాన్‌కు మరింత కఠినంగా మారుతుంది." అని ట్రంప్ వ్యాఖ్యానించారు.

## రండి.. చట్టాన్ని ఎదుర్కోండి: షేక్ హసీనా రాకపై బంగ్లాదేశ్ సర్కార్ స్పందన

ఆమె ఢాకాకు రావాలనుకోవడాన్ని తాము మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని పేర్కొంటూనే.. దేశద్రోహం, మానవ హక్కుల ఉల్లంఘన కేసుల్లో మరణశిక్ష పడిన నేరస్థురాలిగా ఆమె చట్టాన్ని ఎదుర్కోవాల్సిందేనని స్పష్టం చేసింది.2024 ఆగస్టులో జరిగిన ప్రజా తిరుగుబాటుతో బంగ్లాదేశ్‌ను వదిలి పారిపోయిన షేక్ హసీనా... ప్రస్తుతం భారత్ లో తలదాచుకుంటున్నారు. అయితే, ఈ ఏడాది చివరినాటికి ఆమె స్వచ్ఛందంగా ఢాకాకు చేరుకుని, తన 'అవామీ లీగ్' పార్టీని మళ్లీ బతికించేందుకు సన్నాహాలు చేసుకుంటున్నట్లు ఆమె సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి.హసీనా రాకపై బంగ్లాదేశ్ ప్రధానమంత్రి తారిఖ్ రెహమాన్ సలహాదారు జాహెద్ ఉర్ రెహమాన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 2024 నాటి విద్యార్థుల ఉద్యమాన్ని ఉక్కుపాదంతో అణచివేసి, వందల మంది ప్రాణాలు తీసిన నేరాలపై హసీనా కోర్టులో పోరాడాలని ఆయన అన్నారు. దేశ ప్రజలంతా ఆమెకు పడిన మరణశిక్ష అమలు కావాలని కోరుకుంటున్నారని, ఆమె వస్తే న్యాయం జరుగుతుందని వ్యాఖ్యానించారు.అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్ లో జరిగే ఈ విచారణ అంతా పారదర్శకంగా ఉంటుందని, ప్రపంచ దేశాల పరిశీలకులు దీనిని గమనించవచ్చని చెప్పారు. ఒకవేళ కోర్టు ఆమెను నిర్దోషిగా ప్రకటిస్తే దానికి కూడా తాము సిద్ధమేనని, హసీనా రాకపై ప్రభుత్వంపై ఎలాంటి ఒత్తిడి లేదని స్పష్టం చేశారు.గత ఏడాది నవంబర్‌లో ఢాకాలోని ప్రత్యేక ట్రైబ్యునల్... విద్యార్థుల నిరసనల అణచివేత కేసులో హసీనాకు ఆమె లేని సమయంలోనే మరణశిక్ష విధించింది. అయితే ఈ కేసులన్నీ రాజకీయ కక్షసాధింపు చర్యలేనని హసీనా కొట్టిపారేస్తున్నారు. అప్పటినుంచి ఆమెను తమకు అప్పగించాలంటూ బంగ్లాదేశ్ భారత్‌ను కోరుతోంది.హసీనా తాజా ప్రణాళికలపై భారత విదేశాంగ శాఖ అత్యంత జాగ్రత్తగా స్పందించింది. భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ.. "ఈ విషయంలో మా విధానంలో ఎలాంటి మార్పు లేదు. నేరస్థుల అప్పగింత అనేది పూర్తిగా ఒక చట్టపరమైన ప్రక్రియ. దాని ప్రకారం ఏది జరగాల్సి ఉంటే అది చట్టబద్ధంగానే జరుగుతుంది" అని చెప్పారు.

## జైల్లో పెట్టినా ప్రజల కోసం పోరాటం ఆగదు

ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రజా సమస్యల సాధన కోసం తాను అహింసా మార్గంలో నిరసన తెలియజేస్తుంటే, ప్రభుత్వం పోలీసులతో ఉక్కుపాదం మోపాలని చూడటం శోచనీయమన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.గత ప్రభుత్వ హయాంలో మంజూరై, దాదాపు 75 శాతం పనులు పూర్తి చేసుకున్న భీంగల్ 100 పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. అలాగే, భీంగల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు పూర్తి చేయాలని, మూతపడిన భీంగల్ బస్ డిపోను పునఃప్రారంభించాలని కోరారు. గత మున్సిపల్ ఎన్నికల ముందు రూ. 12 కోట్ల నిధులతో ప్రారంభించిన సీసీ రోడ్ల నిర్మాణ పనులు ఇంకా అసంపూర్తిగా ఉన్నాయని, వాటిని వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పెండింగ్ పనుల సాధన కోసమే 15వ తేదీన చుక్క మంచి నీరు కూడా ముట్టకుండా ఒక రోజు కఠోర నిరాహార దీక్షకు పూనుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు.ప్రజలకు ఇబ్బంది కలగకుండా, ఎలాంటి రాస్తారోకోలు, ధర్నాలు చేయకుండా, తనకు తాను శిక్ష వేసుకుంటూ అత్యంత శాంతియుతంగా ఒకరోజు దీక్ష చేస్తానని ప్రకటిస్తే ప్రభుత్వం ఎందుకు ఉలిక్కిపడుతోందని ప్రశాంత్ రెడ్డి ప్రశ్నించారు.

## దేశంలోనే ప్రభుత్వ ఆధ్వర్యంలోని తొలి ఏఐ యూనివర్సిటీ

ఒక ప్రముఖ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రంగం సిద్ధమైంది. ఈ మేరకు 6వ తరగతి నుంచే ఏఐ విద్యను ప్రవేశపెట్టాలని, అలాగే బెంగళూరులో భారతదేశపు మొట్టమొదటి ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తుందని ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ బుధవారం ఎక్స్‌లో తెలిపారు.విద్య, పరిశోధన, డిజిటల్ మౌలిక సదుపాయాల్లో పెట్టుబడులు పెట్టడం ద్వారా రాష్ట్రం 'ఏఐ-స్థానిక కర్ణాటక'ను నిర్మించే దిశగా కృషి చేస్తుందని అన్నారు. ప్రతిపాదిత ఏఐ యూనివర్సిటీని బెంగళూరులో స్థాపిస్తామని, ఏఐ, వర్ధమాన సాంకేతికత (జుఎవతీస్త్రఅఅస్త్ర ̄వష్ట్రఅశీశ్రీశీస్త్రఎ)ల్లో నైపుణ్యం కలిగిన నిపుణులను అభివృద్ధి చేయడంపై దృష్టిసారిస్తుందని తెలిపారు. విద్యాసంస్థలు, స్టార్టప్‌లు, పరిశ్రమల మధ్య పరిశోధన, ఆవిష్కరణ, సహకారానికి మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వం ఒక ఏఐ హబ్‌ను కూడా ఏర్పాటు చేయాలని ఆలోచిస్తుందని వెల్లడించారుఈ ప్రణాళికలోని ముఖ్యమైన అంశాల్లో మొదటిది 6వ తరగతి నుంచే విద్యార్థులకు ఏఐ విద్యను పరిచయం చేయడం అని శివకుమార్ అన్నారు. ఏఐపై విద్యార్థులకు ప్రాథమిక అవగాహన కల్పించడం, టెక్నాలజీ రంగంలో కెరీర్ కోసం వారిని సిద్ధం చేయడమే లక్ష్యమని పేర్కొన్నారువిద్యారంగంతో పాటు రెండు హైపర్‌స్కేల్ గ్రీన్ డేటా సెంటర్లను ఏర్పాటు చేసే ప్రణాళికలను కూడా ప్రభుత్వం ప్రకటించిందని చెప్పారు.

## 50 నామినేటెడ్ పదవులు ఈ నెలలోనే భర్తీ

బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. గతంలో పనితీరు కనబరిచిన వారిని రెన్యూవల్ చేసే అవకాశం ఉందన్నారు. డీసీసీల పనితీరు బాగోలేకపోతే మార్చే అవకాశం ఉందని వెల్లడించారు. పార్టీ పదవులపై మీనాక్షి నటరాజన్‌తో చర్చించామని తెలిపారు. రెండు రోజుల్లో సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ అవుతామన్నారు. రెన్యువల్ విషయంలో ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. మండల కమిటీలో డీసీసీల రిపోర్ట్ ఫైనల్ అని స్పష్టం చేశారు.ఎంపీ రేణుకా చౌదరితో మాట్లాడానని మహేశ్ తెలిపారు. 'తాను మాట్లాడిన ఉద్దేశం వేరని నాతో అన్నారు. ఖమ్మంలో బీజేపీ, బీఆర్ఎస్ రెండూ కూడా కాంగ్రెస్ వైపు చూస్తున్నాయని అన్నట్లు రేణుక నాతో చెప్పారు.. కానీ ఆ వ్యాఖ్యలపై దుష్ప్రచారం చేశారు' అని తెలిపారు. కూనంనేని మిత్రపక్షం అయినప్పటికీ అక్కడ కాంగ్రెస్ క్యాడర్ కూడా ఉందన్నారు. దానిని కాపాడుకునే ప్రయత్నంలో ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడి ఉంటారని చెప్పుకొచ్చారు. కూనంనేనితో తమకెలాంటి విభేదాలూ లేవన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకోవాలని చెప్పారు. ప్రతి చిన్న విషయానికీ గాంధీభవన్ రావటం మానుకోవాలని క్యాడర్‌కు సూచించారు. నలుగురు ఐదుగురు మినహా అందరు డీసీసీ అధ్యక్షుల పనితీరు బాగుందని మహేశ్ గౌడ్ కితాబిచ్చారు.రాష్ట్రంలో 50 నామినేటెడ్ పదవులను ఈ నెలలోనే భర్తీ చేస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటించారు. ప్రస్తుతం మంచి పనితీరు కనబరిచిన వారిని రెన్యువల్ చేసే అవకాశం ఉందన్నారు. డీసీసీల పనితీరు బాగోలేకపోతే మార్చే అవకాశం ఉందని వెల్లడించారు. పార్టీ పదవులపై మీనాక్షి నటరాజన్‌తో చర్చించామని తెలిపారు.

## జవహర్‌నగర్ డంప్‌యార్డ్ తరలింపు వరకు పోరాటం ఆగదు

సమస్య పరిష్కారమై డంప్‌యార్డ్ తరలించే వరకు ప్రజలతో కలిసి పోరాటం కొనసాగిస్తానని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. బుధవారం శామీర్‌పేట్‌లోని తన నివాసంలో జవహర్‌నగర్ డంప్‌యార్డ్ వ్యతిరేక అఖిలపక్ష నేతలు, జేఏసీ నాయకులు, స్థానిక ప్రజలు ఎంపీని కలిసి తమ ఉద్యమానికి నాయకత్వం వహించాలని కోరారు. గత 20 ఏళ్లుగా డంప్‌యార్డ్ కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడిందని వారు వివరించారు.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. పార్టీలు, జెండాలకు అతీతంగా ప్రజలు ఏకమవడం అభినందనీయమన్నారు. డంప్‌యార్డ్ సమస్యపై తాను ఎప్పటి నుంచో పోరాడుతున్నానని, గతంలో ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను అమలు చేయకపోవడం వల్లే పరిసర ప్రాంతాలు విషవలయంగా మారాయని ఆరోపించారు. మూసీ నది కంటే దారుణమైన పరిస్థితి డంప్‌యార్డ్ పరిసరాల్లో నెలకొందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఉద్యమమే మార్గమని, జేఏసీ పిలుపునకు స్పందించిన వారిని అరెస్టు చేయడం సమస్యకు పరిష్కారం కాదన్నారు. పార్లమెంట్‌లోనూ ఈ అంశాన్ని లేవనెత్తుతానని, జవహర్‌నగర్ డంప్‌యార్డ్‌ను అక్కడి నుంచి తొలగించే వరకు ప్రజలతో కలిసి ఉద్యమిస్తానని భరోసా ఇచ్చారు.ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మల్కాజిగిరి ఎంపీగా ఉన్న సమయంలో డంప్‌యార్డ్ తొలగిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని ఈటల డిమాండ్ చేశారు

# ఫ్యూచర్ సిటీకి స్టెప్పింగ్ స్టోన్‌గా అమెజాన్ డేటా సెంటర్

మారనుందని, ప్రపంచంలోనే అత్యంత అధునాతనమైన నగరాన్ని నిర్మిస్తున్నామని వెల్లడించారు.పరిశ్రమలకు సింగిల్ విండో ద్వారా అనుమతులు ఇస్తున్నామని, పారిశ్రామికవేత్తలకు అనేక రకాల ప్రోత్సాహకాలు అందిస్తున్నామని సీఎం చెప్పుకొచ్చారు. ప్రతి రంగానికి ప్రత్యేక పాలసీలు రూపొందించామని తెలిపారు. పాలసీలపై ఎప్పటికప్పుడు రివ్యూలు నిర్వహిస్తున్నామన్నారు. ఫ్యూచర్ సిటీకి అమెజాన్ డేటా సెంటర్ స్టెప్పింగ్ స్టోన్‌గా ఉంటుందన్నారు.ఫ్యూచర్ సిటీకి రాబోయే రోజుల్లో మరిన్ని పెట్టుబడులు రానున్నాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కాగా, ఫ్యూచర్ సిటీలో 202 ఎకరాల్లో అమెజాన్ డేటా సెంటర్ నిర్మాణం జరగనుంది.12 ఏళ్లలో రూ.60వేల కోట్లను అమెజాన్ వెచ్చించనుంది. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణా రావు, వాకిటి శ్రీహరి, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సలహాదారు రామకృష్ణా రావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఫ్యూచర్ సిటీని ప్రపంచంలోనే అత్యాధునిక నగరంగా తీర్చిదిద్దాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అమెజాన్ డేటా సెంటర్ ఏర్పాటు ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుందని, దీనివల్ల మరిన్ని పెట్టుబడులు, అంతర్జాతీయ పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చే అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. ఫ్యూచర్ సిటీలో అమెజాన్ డేటా సెంటర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన సందర్భంగా మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఫ్యూచర్ సిటీలో ఫార్చ్యూన్-500 కంపెనీలను ఆహ్వానిస్తున్నామని రేవంత్ తెలిపారు. గతేడాది నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్‌కు 108 దేశాల నుంచి పరిశ్రమలు పాల్గొన్నాయని గుర్తు చేశారు. 2034 నాటికి తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యమన్నారు. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. 2047 నాటికి దేశం 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యంలో తెలంగాణ వాటా 10 శాతం ఉండేలా కృషి చేస్తామని అన్నారు.ఈ లక్ష్యాల సాధనకు భారీ పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, ఉపాధి అవకాశాలు అవసరమని, అందుకే 'తెలంగాణ రైజింగ్' విధానాన్ని తీసుకొచ్చామని చెప్పారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధి కోసం మంత్రులు, అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు నగరంలోని పరిశ్రమలను దశలవారీగా తరలిస్తామని, మెట్రో విస్తరణ చేపడతామని సీఎం వెల్లడించారు. డీజిల్ తో నడిచే ఆర్టీసీ బస్సులను నగరం వెలుపలికి తరలించి, వాటి స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నగరంలో ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేసే వారికి జీరో ట్యాక్స్ విధించే నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.మూసీ నదిని పూర్తిగా ప్రక్షాళన చేసి కాలుష్య రహితంగా మారుస్తామని, మెట్రో విస్తరణ, మూసీ పునరుద్ధరణ, పరిశ్రమల తరలింపుతో కూడిన ప్రాంతాన్ని 'కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్)'గా అభివృద్ధి చేస్తామని వివరించారు. ఈ ప్రాంతాన్ని భవిష్యత్తులో సేవల రంగానికి అనుగుణంగా పునర్నిర్మిస్తామని చెప్పారు. అలాగే ఔటర్ రింగ్ రోడ్డు వెలుపల నుంచి రీజినల్ రింగ్ రోడ్డు వరకు 10 కిలోమీటర్ల పరిధిని తయారీ పరిశ్రమల (మ్యాన్యుఫ్యాక్చరింగ్) జోన్‌గా అభివృద్ధి చేస్తామని వెల్లడించారు.ఫ్యూచర్ సిటీ కోసం భూములు ఇచ్చిన రైతుల సేవలను ప్రభుత్వం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని రేవంత్ అన్నారు. వారికి ఎలాంటి నష్టం జరగకుండా తగిన పరిహారం అందించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఫ్యూచర్ సిటీలో అమెజాన్ డేటా సెంటర్‌కు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత్ ఫ్యూచర్ సిటీని ప్రభుత్వం అభివృద్ధి చేయాలని అనుకుంటుందన్నారు. అభివృద్ధిలో భాగంగానే అమెజాన్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఫ్యూచర్ సిటీకి వచ్చే పెట్టుబడులకు, పరిశ్రమలకు ఇది మంచి ప్రోత్సాహాన్ని ఇస్తుందన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీని ప్రపంచంలోనే అత్యంత అధునాతన నగరంగా నిర్మించాలని అనుకున్నట్టు చెప్పారు. ఫ్యూచర్ సిటీలో ఫార్చ్యూన్ 500లోని కంపెనీలను ఆహ్వానిస్తున్నామని అన్నారు. గతేడాది గ్లోబల్ సమ్మిట్ ఏర్పాటు చేసి 108 దేశాల నుండి పరిశ్రమలను ఆహ్వానించినట్టు చెప్పారు. తన టీంలోని మంత్రులు ఫ్యూచర్ సిటీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. 2034 వరకు 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీని సాధించడమే తన లక్ష్యం అని తెలిపారు. 2047 వరకు 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. 2047 వరకు భారత ప్రభుత్వం 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీని లక్ష్యంగా పెట్టుకుందని అందులో 10శాతం జీడీపీ తెలంగాణ నుండి ఉండాలన్నారు. అది సాధించాలంటే పెట్టుబడులు కావాలని, వసతులు కావాలని నిరుద్యోగం పోవాలన్నారు. అందుకోసమే తమ ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ పాలసీని తీసుకువచ్చిందన్నారు. తెలంగాణ రైజింగ్ పాలసీలో ప్రముఖ విద్యావేత్తలను, వ్యాపారవేత్తలను చేర్చామని చెప్పారు. పరిశ్రమలకు సింగిల్ విండోలోనే అన్ని అనుమతులు ఇస్తామన్నారు. రాబోయే 14ఏళ్లలో 7మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టాలని అమెజాన్ భావిస్తోందని కానీ తమ లక్ష్యాన్ని చేరుకునేందుకు అది సరిపోదన్నారు. 2034 వరకు ఫ్యూచర్ సిటీలో లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టాలని కోరారు. అందుకోసం మీకు ఎలాంటి సహాకారం కావాలన్నా అందిస్తామని అన్నారు. మంత్రులు, అధికారులను సంప్రదించి మీకు ఏం కావాలన్నా అడగొచ్చని చెప్పారు. తాను దీనిపై తరచూ రివ్యూ నిర్వహిస్తానని అన్నారు. ఒక పాలసీ లేకపోతే రాష్ట్రం అభివృద్ధి జరగదని అన్నారు. అందుకే తెలంగాణను అభివృద్ధి చేసేందుకే పాలసీలను రూపొందించామన్నారు. రాష్ట్రానికి అన్వెస్ట్ మెంట్ పాలసీ, మెడికల్ పాలసీ, స్పోర్ట్స్ పాలసీ, ఎనర్జీ పాలసీ, టూరిజం పాలసీలు ఉన్నాయని చెప్పారు. నిరుద్యోగాన్ని పోగొట్టేందుకు స్కిల్ యూనివర్సిటీని తీసుకువచ్చామన్నారు. 2047 నాటికి భారత్ వంద సంవత్సరాల స్వతంత్ర ఉత్సవాలను జరుపుకోబోతుందని ఆ నాటికి దేశ జీడీపీలో తెలంగాణ జీడీపీ 10 శాతం ఉండేలా పనిచేస్తున్నామని అన్నారు.ఇందులో భాగంగానే అధికారులు, మంత్రులు నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు. అమెజాన్ డేటా సెంటర్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి మైలురాయిగా మారుతుందని అన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు వచ్చినప్పుడు ఇది సాధ్యం కాదని చాలా మంది అన్నారని కానీ ఇప్పుడు ఎంతో అభివృద్ధి చెందుతోందని చెప్పారు. ఫార్మా కంపెనీలు, ఐటీ కంపెనీలు వచ్చాయన్నారు. కానీ నగరాన్ని కాలుష్య రహితంగా మార్చాలంటే ప్రజలకు సౌకర్యాలు కల్పించా లంటే నగరంలోని పరిశ్రమలను తరలించాల్సిన అవసరం ఉందన్నారు.

# హెల్త్ కార్డుల పంపిణీ కూడా జూటాయే

సంతృప్తికరంగా ఒప్పందం లేదు.. [illegible] అమలు చేయకుండానే రెండు నెలలుగా ఉద్యోగుల జీతం, పెన్షన్ల నుంచి 1.5 శాతం కోత విధించిన సర్కారు పథకం అమలులో మాత్రం చేతులెత్తేసిందని ధ్వజమెత్తారు. అభయ హస్తం మేనిఫెస్టోలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగుల సంక్షేమం విషయంలో ఇచ్చిన హామీ 30 నెలలు గడుస్తున్నా నెరవేర్చకపోవడం సిగ్గుచేటన్నారు. ఉద్యోగుల కంట్రిబ్యూషన్‌తో అన్ని రకాల జబ్బులకు, అన్ని హాస్పిటల్స్‌ల్లో వైద్యం అందించే విధంగా హెల్త్ కార్డులు జారీ చేస్తామన్న మాట నిలబెట్టుకోవడానికి ఇంకెంత సమయం కావాలి అని ఆయన ప్రశ్నించారు. ముందు జూన్ 2 నుంచి హెల్త్ స్కీం అమలు చేస్తాం అన్నరు.. తర్వాత జులై 15 నుంచి అన్నరు.. అతీ లేదు గతీ లేదు..డేట్లు, డెడ్ లైన్లు మారుతున్నాయి తప్ప హామీని మాత్రం లబెట్టుకోలేకపోతున్నారు అని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సంక్షేమం పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యానికి ఇది నిదర్శనమన్నారు. రాష్ట్ర ఏర్పాటులో, అభివృద్ధిలో ఉద్యోగులు, ఉపాధ్యాయుల పాత్రను గుర్తించిన కేసీఆర్ రెండుసార్లు పీఆర్సీ, 73 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చి గౌరవించారని, పెన్షనర్ల వయస్సు పెరుగుతన్నకొద్దీ వారి అవసరాలు తీరేలా పెన్షన్ పెంచారని, ఒక్క రూపాయి తీసుకోకుండా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పింఛనర్లకు వెల్‌నెస్ సెంటర్లు, ఇతర హాస్పిటల్స్ ద్వారా నాణ్యమైన వైద్య సేవలుందించారని వివరించారు. 1శాతం బేసిక్ పేతో మరింత పటిష్ఠంగా ఉద్యోగుల హెల్త్ స్కీం రూపొందించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం చర్యలు తీసుకున్నదన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లపై ఏమాత్రం కనికరం లేకుండా 1.5 శాతం కోత విధిస్తున్నదని, 30 నెలలు గడిచినా పీఆర్సీ లేదు, హెల్త్ కార్డులు లేవు, 6 డీఏల జాడే లేదు.. సీపీఎస్ రద్దు ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. పెన్షన్ బకాయిల అందక మానసిక వ్యథతో రిటైర్డ్ ఉద్యోగులు ప్రాణాలు తీసుకుంటున్నారన్నారు. మలి వయస్సులో పోరాటం చేయాల్సిన దుస్థితి కల్పించావని, హాస్పిటల్స్‌కు నిధులు చెల్లించకుండా పోలీసులకు భద్రత పథకాన్ని అటకెక్కించావని ఆరోపించారు.జర్నలిస్టుల హెల్త్ కార్డులను గాలికి వదిలేసి జర్నలిస్టుల సంక్షేమాన్ని ప్రశ్నార్థకం చేశావన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఎక్కువున్నాయని విద్యా కమిషన్‌తో చెప్పించావు,. మొన్న రిటైర్డ్ ఇంజినీర్లను జైలుకు పంపుతానని బెదిరింపులకు పాల్పడ్డావు.. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉద్యోగుల పట్ల ఎందుకు పగతో వ్యవహరిస్తున్నావు రేవంత్ రెడ్డీ అని హరీశ్‌రావు నిలదీశారు. ఇప్పటికైనా మేనిఫెస్టోలో ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోకుంటే వారి పక్షాన బీఆర్ఎస్ పోరాటానికి సిద్ధం అవుతుందని హెచ్చరించారు. హెల్త్ కార్డులు వెంటనే జారీ చేసి పథకం అమలు చేయకుండా కోత విధించిన డబ్బులను తిరిగి వారి ఖాతాల్లో జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కుఅత్యంత శక్తివంతమైన ఆయుధమని, అర్హులైన ప్రతి ఒకరూ ఓటరు జాబితాలో తమ పేరు ఉండేలా చూసుకొని, తప్పులుంటే సవరించుకోవాలని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్)లో భాగంగా మంగళవారం హైదరాబాద్‌లోని నివాసంలో తన ఓటరు వివరాలను ఎన్యుమరేషన్ ఫారంలో నింపి ఎన్నికల అధికారులకు సమర్పించారు.జఙఎ ఢ నాశీఝశ్రీ +బఱఎవంఈ కార్యక్రమంలో కేటీఆర్ సతీమణి శైలిమ, కుమారుడు హిమాన్షు కూడా పాల్గొని తమ వివరాలను అధికారులకు అందజేసి, పౌర బాధ్యతను నెరవేర్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా చూడాలని, నకిలీ ఓట్లను గుర్తించి తొలగించాలని అధికారులకు సూచించారు. దేశ పౌరుడిగా ఓటరు జాబితాలో సరైన వివరాలు నమోదు చేయడం ప్రతి ఒకరి బాధ్యత అని ఆయన గుర్తుచేశారు. బూత్‌స్థాయి నుంచి పార్టీ కార్యకర్తలు అప్రమత్తంగా ఉంటూ, ఓటర్లకు అవగాహన కల్పించాలని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.అని పవన్ కళ్యాణ్ వైద్యులకు తెలియచేశారు. రెండు భుజాలకు ఒకేసారి శస్త్ర చికిత్స చేయడం వల్ల నొప్పి తీవ్రత భరించలేని స్థాయిలో ఉంటుందని వైద్యులు తెలిపారు. ఈ క్రమంలో కుడి భుజానికి సంబంధించిన రొటేటర్ కఫ్ ఇంజ్యూరీకి శనివారం ఆపరేషన్ చేశారు. ముందస్తుగా చేయాల్సిన వైద్య పరీక్షలను శుక్రవారం నిర్వహించారు. శనివారం రోజున నిర్వహించిన ఆపరేషన్‌కు మూడున్నర గంటల సమయం పట్టినట్లు వైద్యులు తెలిపారు.

## రూ.1.27 లక్షల కోట్లతో 'సెమీకండక్టర్ మిషన్ 2.0'కు ఆమోదం!

సమావేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన 'ఇండియా సెమీకండక్టర్ మిషన్ 2.0' **(ISM 2.0)** కింద రూ.1.27 లక్షల కోట్ల బడ్జెట్ ప్రతిపాదనకు ఆమోదముద్ర వేశారు.ఈ భారీ ప్రాజెక్టు ద్వారా దేశంలోకి దాదాపు రూ.4 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు, సుమారు రూ.2 లక్షల కోట్ల విలువైన సెమీకండక్టర్ల స్వదేశీ ఉత్పత్తిని సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో బుధవారం సమావేశమైన కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. యూరియా నేషనల్ ఇన??వెస్ట్‌మెంట్ పాలసీకి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. సెమీకాన్ 2.0 కోసం 1,27,500 కోట్ల రూపాయల కేటాయింపులకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. వరుణ నది వెంట 6/4 లైన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి 10,998 కోట్ల రూపాయలు కేటాయింపుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గంగానది వెంట ఆరులేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి 14,448 కోట్ల రూపాయలు కేటాయించింది. మొబైల్ ఫోన్ తయారీ పథకం కోసం 62,500 కోట్ల రూపాయలు కేటాయింపునకు పచ్చజెండా ఊపింది. పారాదీప్-హరిదాస్పూర్ రైల్వే లైన్ డబ్లింగ్ కోసం 2,542 కోట్ల రూపాయలు కేటాయింపు చేసింది. దంగోపోసి- రాజ్ కర్ సావన్ మధ్య నాలుగవ రైల్వే లైన్ నిర్మాణానికి 1,365 కోట్ల రూపాయలు కేటాయింపునకు ఆమోదం తెలిపింది. **ISM** 2.0 ప్రధాన లక్ష్యాలు – మూడు సూత్రాల దశ విజయవంతం కావడంతో, కేంద్ర బడ్జెట్ 2026-27లో ప్రకటించిన ఈ రెండో దశలో కేవలం చిప్ తయారీకే పరిమితం కాకుండా సమగ్ర ఎకోసిస్టమ్ నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇందులో ప్రధానంగా మూడు అంశాలపై దృష్టి పెట్టనున్నారు:స్వదేశీ స్టార్టప్‌ల కు ఊతం: సొంతంగా చిప్ డిజైన్‌లు తయారుచేసే స్వదేశీ కంపెనీలు, స్టార్టప్‌లకు **(IP Design Houses)** ఆర్థిక ప్రోత్సాహకాలు అందించడం.పూర్తి స్థాయి ఎకోసిస్టమ్: కేవలం ఫ్యాబ్రికేషన్ మాత్రమే కాకుండా సెమీకండక్టర్ తయారీ పరికరాలు, కెమికల్స్, రసాయనాలు, గ్యాస్‌లు, రా మెటీరియల్స్ మరియు టెస్టింగ్ నెట్‌వర్క్‌ను దేశీయంగా అభివృద్ధి చేయడం.

నైపుణ్యాభివృద్ధి **(Skill Development):** పరిశ్రమ అవసరాలకు తగ్గట్టుగా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన మానవ వనరులు, నిపుణులను తయారుచేయడానికి ప్రత్యేక శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం. ప్రస్తుతం భారతదేశ సెమీకండక్టర్ మార్కెట్ విలువ సుమారు 50 బిలియన్ డాలర్లుగా ఉండగా.. ఈ దశాబ్దం ముగిసే సమయానికి (2030 నాటికి) ఇది ఏకంగా 100 నుండి 110 బిలియన్ డాలర్లకు చ ని అంచనా. ఈ నేపథ్యంలో జపాన్, అమెరికా, యూరప్, సింగ పూర్‌లకు చెందిన పలు అంతర్జాతీయ టెక్ దిగ్గజాలు 'ఇండియా సెమీకండక్టర్ మిషన్ 2.0' భాగస్వామ్యం కోసం ఆసక్తి చూపుతున్నా యని ఇండియా ఎలక్ట్రానిక్స్ అండ్ సెమీకండక్టర్ అసోసియేషన్ **(IESA)** వెల్లడించింది.

## ప్రశాంత్ రెడ్డి నిర్బంధం.. ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక పాలనకు నిదర్శనం

ప్రభుత్వాన్ని నిలదీస్తూ శాంతియుతంగా నిరాహార దీక్ష చేయాలని నిర్ణయించుకున్న ప్రశాంత్ రెడ్డిని పోలీసులు నిర్బంధించడం దారుణమన్నారు. ఇది ప్రజాస్వామ్య వ్యతిరేక పాలనకు నిదర్శనమంటూ వ్యాఖ్యానించారు.'బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్‌లోని తన నివాసంలో ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డిని పోలీసులు నిర్బంధించడాన్ని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. భీంగల్ మున్సిపాలిటీ అభివృద్ధి, 100 పడకల ఆసుపత్రి నిర్మాణం, ఆర్టీసీ డిపో పునరుద్ధరణ వంటి ప్రజా సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూ శాంతియుతంగా నిరాహార దీక్ష చేపట్టాలని ప్రశాంత్ రెడ్డి నిర్ణయించుకుంటే.. ఆయనను పోలీసులు నిర్బంధించడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక పాలనకు నిదర్శనం. మాది 'ప్రజా ప్రభుత్వం' అని చెప్పుకుంటూ ప్రతిపక్షాన్ని నిర్బంధించడం, పోలీసు రాజ్యాన్ని నడపడం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అలవాటుగా మారింది. హిట్లర్ స్ఫూర్తితో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ అధికార అహంకారంతో వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే ప్రతిపక్ష గొంతులపై అణిచివేత చర్యలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలి' అని ఎక్స్‌లో హరీశ్ రావు పోస్ట్ చేశారు.షాబాద్ నరరూప రాక్షసుడు రాజ్ కుమార్ కేసు విషయంలో మాజీ మంత్రి హరీష్ రావు సంచలన ఆరోపణలు చేశారు. "సీఎం రేవంత్ రెడ్డి సన్నిహితుడు, ఓ మార్కెట్ కమిటీ చైర్మన్ రూ.20 లక్షలు లంచం తీసుకొని ఆరుహత్యల నిందితుడు రాజ్ కుమార్‌ను అరెస్టు కాకుండా కాపాడారు. మార్కెట్ కమిటీ చైర్మన్ అండదండలతో పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న రాజ్‌కుమార్‌ను పోలీసులు అరెస్ట్ చేయకుండా 45 రోజులు టైమ్ ఇచ్చి కాపాడారు. ఈలోపు నిందితుడు కోర్టుకు పోయి బెయిల్ తెచ్చుకొని ఆరుగురిని హత్య చేశాడు" అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్సీపీ స్పోక్స్‌పర్సన్ నాగార్జున యాదవ్ అనే నాయకుడు రేవంత్ రెడ్డిని పెయింట్ వేస్తారు అన్నందుకే ఆయనను అరెస్ట్ చేశారని, నల్లబాలు ట్విట్టర్‌లో ట్వీట్ చేస్తే పోలీసులు అతనిని జైలుకు తరలించారు. కానీ రేప్ చేసిన నిందితుడు రాజ్ కుమార్‌ను అరెస్ట్ చేయకుండా, అతడితో కూర్చొని పోలీసులు మందు తాగారు అని హరీశ్ రావు ఆరోపించారు.కాగా రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన షాబాద్ మండలం దైవాలగూడ సామూహిక హత్యల కేసులో నిందితుడు రాజ్‌కుమార్ కోసం పోలీసుల గాలింపు కొనసాగుతోంది. ఆ హంతకుడి కోసం తెలుగు రాష్ట్రాలతో పాటు సరిహద్దు ప్రాంతాలలో పోలీసులు గాలింపులు చేపడుతున్నారు. ఈ విషయంలో ఎటువంటి పుకార్లు నమ్మవద్దని ఏదైనా ఉంటే తామే అధికారికంగా ప్రకటిస్తామని పోలీసులు ప్రకటించారు.ఖసమన్వయకర్త, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ తీవ్రస్థాయి లో ధ్వజమెత్తారు.

# అప్పుడు ముగ్గురు.. ఇప్పుడు అందరూ!

ఎన్‌డీఎస్ఏ ( జాతీయ ఆనకట్టల భద్రతా ప్రాధికార సంస్థ) సూచించిన అన్ని భద్రతా చర్యలు పూర్తయ్యే వరకు నీటిని ఎత్తిపోయడం కానీ, నిల్వ చేయడం వద్దని పేర్కొంది. ఆ సంఘం అధ్యక్షుడు జంబుల్ రెడ్డి, ఉపా?ధ్యక్షులు రఘుమారెడ్డి ఈ మేరకు ఓ ప్రకటన చేశారు.సింగరేణిలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు వేల కోట్లు దోచుకున్నాయని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. గతంలో ఓ వెలుగు వెలిగిన సింగరేణిలో నేడు నీలినీడలు కమ్ముకున్నాయని, అవినీతి అక్రమాల వల్ల అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్నారు. సింగరేణి భరోసా యాత్రలో భాగంగా ఆయన మంగళవారం భూపాలపల్లి, మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో పర్యటించారు. కార్మికులతో, క్యాతన్‌పల్లి, జీడీకే ఓపెన్‌కాస్టు 5 ఆవరణలో నిర్వహించిన సభల్లో మాట్లాడారు. భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలంలోని తాడిచర్ల బ్లాక్ 2 గని భూములను పరిశీలించి స్థానికులతో ముచ్చటించారు. పదేళ్లలో బీఆర్ఎస్ సింగరేణిలో రూ.26 వేల కోట్లు దోచుకుంటే ఈ రెండున్నరేళ్లలో కాంగ్రెస్ రూ.27 వేల కోట్లు దోచుకుందని ఆరోపించారు. సింగరేణిని అప్పుడు బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ బంగారు బాతులా వాడుకుంటున్నాయన్నారు. అప్పుడు హరీశ్‌రావు, కేటీఆర్, కవిత దోచుకుంటే... ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో హోల్‌సేల్‌గా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎక్కడికక్కడ దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు.తాడిచర్ల బ్లాక్ 2 బొగ్గు గని ప్రాజెక్టు రాష్ట్రానికి ఒక మణికిరీటం కానుందని, దాంతో ఈ ప్రాంత ఆర్థిక రూపురేఖలు మారిపోనున్నాయన్నారు. వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని, వ్యాపారాభివృద్ధి జరగడంతో పాటు చిన్నతరహా అనుబంధ పరిశ్రమలు వస్తాయని చెప్పారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వ తాజా నిర్ణయంతో ఈ బ్లాక్ సింగరేణి పరమైందని, 20 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరపడిందని చెప్పారు. మార్కెట్ ధర ప్రకారమే నిర్వాసితులకు పరిహారం చెల్లిస్తామన్నారు. తాడిచర్ల బ్లాక్ కేటాయింపుపై కొందరు న్యాయపరమైన బెదిరింపులకు దిగుతున్నారని, ఈ విషయంలో అవసరమైతే తాను జైలుకు వెళ్లడానికైనా సిద్ధమని చెప్పారు. 2013-14 ప్రాంతంలో కాంగ్రెస్ ప్రభుత్వం 430కి పైగా బొగ్గు బ్లాక్‌లను గుర్తించి 118 బొగ్గు బ్లాకులను నామినేషన్ పద్ధతిలో ఇవ్వడాన్ని నాడు సుప్రీంకోర్టు తప్పుపట్టిందని, అప్పటి కేంద్ర మంత్రులే ఆ కుంభకోణంలో జైలుకు వెళ్లాల్సి వచ్చిందన్నారు. మోదీ ప్రభుత్వంలో కోల్ ఇండియాలోని 15 సంస్థలకు క్యాప్టివ్‌మైన్ల కింద కొన్ని బొగ్గు బ్లాకులు కేటాయించడం మినహా మిగతావాటిని పారదర్శకంగా వేలం పాటల్లోనే కేటాయిస్తున్నామని చెప్పారు. సింగరేణి పరిస్థితి మేడిపండులా ఉందని, దాన్ని కాపాడుకునేందుకే తాడిచర్ల బ్లాక్ 2ను కేటాయించామని తెలిపారు. సింగరేణి ప్రాంతంలోని ఒక్క బొగ్గు బ్లాక్ కూడా ప్రైవేటుకు వెళ్లదని, వేలం వేసే ప్రతీ బ్లాక్ సింగరేణికి వచ్చేలా ప్రయత్నం చేయాలన్నారు. జెన్‌కో, ట్రాన్స్‌కోల నుంచి సింగరేణికి రావాల్సిన రూ.60 వేల కోట్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం...



లోకల్ గైడ్. ఖమ్మం.పోలీస్ డ్యూటీ మీట్ లో ప్రతిభ చూపిన పోలీస్ అధికారులను అభినంధించిన పోలీస్ కమిషనర్జులై 7 నుండి 9 వరకు వరంగల్ జిల్లా మామునూరు పోలీస్ శిక్షణ కళాశాల పరేడ్ గ్రౌండ్లో జరిగిన భద్రాద్రి జోనల్ పోలీస్ డ్యూటీ మీట్-2026 లో వృత్తి నైపుణ్యాల్లో ప్రతిభ కనబరచి పతకాలు సాధించిన పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. జోనల్ స్థాయిలో కనబరిచిన ప్రతిభనే రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచాలన్నారు.

**పతకాలు సాధించినవారు:**

టాస్క్‌ఫోర్స్ ఇన్స్పెక్టర్ వి. ఉదయ్ కుమార్, ఫోరెన్సిక్ సైన్స్, చట్టం దర్యాప్తు రాత పరీక్షలలో రెండు బంగారు పతకాలు, వేలిముద్రల ప్రాక్టికల్ పరీక్షలో కాంస్యం పతకం సాధించారు. కూసుమంచి ఎస్సై వి. దివ్య, వైద్య-న్యాయ పరిశీలన పరీక్షలో రజిత పతకం, ఫోరెన్సిక్ సైన్స్ రాత పరీక్షలో కాంస్య పతకం సాధించారు. ఏ ఆర్ కానిస్టేబుల్ ఎం. మహేష్, యాక్సెస్ కంట్రోల్ పరీక్షలో కాంస్యం పతకం సాధించారు.ఏ ఆర్ కానిస్టేబుల్ పి.కిరణ్, డాగ్ స్క్వాడ్ పోటీలో కాంస్య పతకం సాధించారు.ఈ డ్యూటీ మీట్లో జోనల్ పరిధిలోని వరంగల్, ఖమ్మం పోలీస్ కమిషనరేట్లతో పాటు, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన పోలీసులు అధికారులు కంప్యూటర్ పరిజ్ఞానం, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్, లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్, ప్రొఫెషన్, ఫోటో, వీడియో గ్రాఫిక్ విభాగాల్లో పోటీ పడ్డారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం, ఏసీపీ సాంబరాజు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులు ఎస్బీఐ ఎస్జిఎస్పి శాలరీ ప్యాకేజ్ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ఎస్బీఐ శాలరీ ప్యాకేజ్‌తో

ప్రభుత్వ ఉద్యోగులకు మరింత ఆర్థిక భద్రత

ఎస్బీఐ స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ శాలరీ ప్యాకేజ్

ప్రయోజనాల కరపత్రాలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, జూలై -15:లోకల్ గైడ్ :రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ఆర్థిక భద్రత, మెరుగైన బ్యాంకింగ్ సేవలు, కుటుంబ సభ్యులకు అదనపు ప్రయోజనాలు కల్పించే లక్ష్యంతో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) అందిస్తున్న స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ శాలరీ ప్యాకేజ్ (ూ+ూూ) ద్వారా లభించే ప్రయోజనాలను ప్రతి ప్రభుత్వ ఉద్యోగి సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు.బుధవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్బీఐ రూపొందించిన ఎస్.జి.ఎస్.పి. శాలరీ ప్యాకేజ్ కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఎస్బీఐ అధికారులు ప్యాకేజ్‌లో ప్రభుత్వ ఉద్యోగులకు అందుబాటులో ఉన్న ప్రత్యేక సౌకర్యాలు, భీమా రక్షణ, కుటుంబ సభ్యులకు లభించే ప్రయోజనాలు, రుణ సదుపాయాలు, డిజిటల్ బ్యాంకింగ్ సేవలు తదితర అంశాలను కలెక్టర్‌కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎస్బీఐ ప్రత్యేకంగా రూపొందించిన స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ శాలరీ ప్యాకేజ్ ద్వారా అనేక విలువైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం సాధారణ శాలరీ ఖాతాలను నిర్వహిస్తున్న ఉద్యోగులు తమ ఖాతాలను స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ శాలరీ ప్యాకేజ్ ఖాతాలుగా మార్చుకోవడం ద్వారా అదనపు ఆర్థిక భద్రతతో పాటు పలు ప్రత్యేక బ్యాంకింగ్ సేవలను పొందే అవకాశం ఉంటుందని అన్నారు.ఉద్యోగులు మాత్రమే కాకుండా వారి కుటుంబ సభ్యులు కూడా ఎస్బిఐ రిష్తే ద్వారా ప్రత్యేక బ్యాంకింగ్ సేవలను పొందగలరని, అవసరమైన సమయంలో ఆకర్షణీయమైన రుణ సదుపాయాలు, ప్రాధాన్య సేవలు, డిజిటల్ బ్యాంకింగ్ సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ ప్యాకేజ్ ద్వారా లభించే ప్రయోజనాలపై అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు పూర్తి అవగాహన పెంపొందించుకుని వాటిని వినియోగించుకోవాలని సూచించారు.స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ శాలరీ ప్యాకేజ్ ద్వారా ఒక కోటి రూపాయల వరకు ఉచిత ప్రమాద భీమా రక్షణ ఉంటుందన్నారు.ఎస్బిఐ రిష్తే ద్వారా కుటుంబ సభ్యులకు ప్రత్యేక బ్యాంకింగ్ సౌకర్యాలు, ఆకర్షణీయమైన ప్రయోజనాలు ఉంటాయన్నారు. తక్కువ వడ్డీ రేట్లతో వ్యక్తిగత, గృహ, వాహన తదితర రుణ సౌకర్యాలు పొందవచ్చని తెలిపారు. ఆధునిక డిజిటల్ బ్యాంకింగ్ సేవలు, యోనో వంటి సౌకర్యాల ద్వారా సులభమైన బ్యాంకింగ్ లావాదేవీలు పొందవచ్చని తెలిపారు.ప్రాధాన్య కస్టమర్ సేవలు, వేగవంతమైన బ్యాంకింగ్ సేవలు, ఇతర ప్రత్యేక విలువ ఆధారిత ప్రయోజనాలు ఉంటాయన్నారు.ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తమకు అందుబాటులో ఉన్న ఈ ప్రత్యేక అవకాశాన్ని వినియోగించుకుని సాధారణ శాలరీ ఖాతాలను ూ+ూూ ఖాతాలుగా మార్చుకోవాలని, ఇందుకు సంబంధించి సమీప ఎస్బీఐ శాఖను సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకుని అవసరమైన ప్రక్రియను పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్బీఐ రీజినల్ మేనేజర్ వనపల్లి శ్రీనివాసరావు, చీఫ్ మేనేజర్ రామ్ బరన్, ఎల్డీఎం ఎ. రవిప్రసాద్, కలెక్టరేట్ ట్రెజరీ బ్రాంచ్ మేనేజర్ డి. సునీత, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మేర యువ భారత్ లో యువ వాలంటీర్ నియామకాలకు దరఖాస్తు ఆహ్వానం




నిజామాబాదు జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్ ), జూలై 15: భారత ప్రభుత్వ యువజన వ్యవహారాల మరియు క్రీడాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో (మై భారత్), మేరా యువ భారత్ నిజామాబాద్ జిల్లాలో వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలు కోసం మరియు గ్రామీణ ప్రాంతాల్లో యువజన సంఘాల నిర్మాణం కోసం యువ వాలంటీర్ల నియామకానికి దరఖాస్తు ఆహ్వానించడం అయినది. ఉమ్మడి నిజామాబాద్ కామారెడ్డి జిల్లాల మేరా యువ భారత్ అధికారి బి. రమేష్ తెలిపిన వివరాల ప్రకారం దేశ నిర్మాణంలో యువత భాగస్వామ్యాన్ని పెంచడం, నైపుణ్యాలను మెరుగుపరచడం మరియు ప్రభుత్వ పథకాలను గడపగడపకు తీసుకువెళ్లడం ప్రతి గ్రామంలో యువజన సంఘాల ఏర్పాటులో కీలక పాత్ర పోషించడం, యువతకు సామాజిక సేవ వైపు తీసుకు వెళ్లడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. అర్హత వయసు 18 నుంచి 29 సంవత్సరాల మధ్య ఉండాలి. విద్య అర్హత కనీసం పదో తరగతి ఉత్తీర్ణత. నిజామాబాద్ జిల్లాకు చెందిన వారై ఉండాలి. సామాజిక సేవ పట్ల ఆసక్తి ఉండాలి. దరఖాస్తు విధానం ఆసక్తిగల అభ్యర్థులు మై భారత్ అధికారిక పోర్టల్ కు వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకొని ఆన్లైన్ దరఖాస్తును సమర్పించాలని ఇందులో ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు.ఈ నెల 20 వ తేదీ లోగా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలి. ఎంపికైన అభ్యర్థులకు గౌరవ వేతనం 5 వేలు రూపాయలు , రెండు సంవత్సరాల కాలం పాటు, ప్రతి మండలానికి ఇద్దరు యువ వాలెంటర్ లు అవసరం. ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుంది. శిక్షణ మరియు సర్టిఫికెట్ అందజేయబడుతుంది. మరిన్ని వివరాలకు మేరా యువభారత్ నిజామాబాద్ కార్యాలయం ఫోన్ నెంబర్ 7780338076 ను సంప్రదించాలి.

## ఎన్యూమరేషన్ ఫారంల సమర్పణకు సమీపించిన గడువు త్వరితగతిన ఫారంలను బీ.ఎల్.ఓలకు అందజేయాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 15 : ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా ఎన్యూమరేషన్ ఫారంల సమర్పణకు గడువు ముగియనున్న నేపథ్యంలో ఓటర్లు త్వరితగతిన తమ ఫారంను బీ.ఎల్.ఓలకు అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. వివరాలను డిజిటలైజ్ చేయాల్సి ఉందన్నారు. అంతేకాకుండా ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెత్/డిలీటెడ్ (ఏ.ఎస్.డీ)ఓటర్ల జాబితాను సైతం రూపొందించాల్సి ఉన్నందున చివరి నిమిషం వరకు వేచి చూడకుండా వెంటదివెంట ఎన్యూమరేషన్ ఫారాలను బీ.ఎల్.ఓలకు అందించాలని అన్నారు. ప్రత్యేకించి నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం పరిధిలోని ఓటర్లు ఫారం అందజేసే విషయంలో తాత్సారం చేయవద్దని సూచించారు. ఎన్యూమరేషన్ ఫారం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే ఓటరు జాబితా నుండి పేరు గల్లంతు అవుతుందని తెలిపారు. ఒకవేళ ఎవరికైనా గత 2002 ఎస్ఐఆర్ వివరాలు తెలియకపోతే సర్కిల్ వారీగా నెలకొల్పిన హెల్ప్ డెస్క్ ను, లేదా బీఎల్ఓ లను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. అయినప్పటికీ వివరాలు తెలియని పక్షంలో ప్రస్తుత ఓటరు జాబితా వివరాలు పొందుపరచి ఫారం సమర్పించవచ్చని అన్నారు. అలాంటి వారి పేరు కూడా ముసాయిదా ఓటరు జాబితాలో చేర్చబడుతుందని తెలిపారు. వారికి ఎన్నికల రిటర్నింగ్ అధికారి (ఈ.ఆర్.ఓ) నోటీసు జారీ చేసే హియరింగ్ కు పిలుస్తారని, ఎన్నికల సంఘం నిర్దేశించిన 13 రకాల గుర్తింపు ధృవీకరణ పత్రాలలో ఏదైనా ఒక దానిని చూపిస్తే ఓటరు తుది జాబితాలో పేరు చేరుస్తారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారం అందజేయాలని కలెక్టర్ సూచించారు. ఈ విషయంలో బూత్ లెవెల్ ఏజెంట్లు క్షేత్రస్థాయిలో ఉంటూ క్రియాశీలక పాత్ర పోషించాలని, ప్రతి రోజు ఓటర్ల నుండి 50 చొప్పున ఫారంలు సేకరించి బీ.ఎల్.ఓలకు అందించేలా చొరవ చూపాలన్నారు. ఈ.ఆర్.ఓలు, ఏ.ఈ.ఆర్.ఓలు కూడా క్షేత్రస్థాయిలో ఉంటూ, ఎన్యూమరేషన్ ఫారంల సేకరణ, వాటి డిజిటలైజేషన్ ప్రక్రియలు వేగవంతం అయ్యేలా పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా అందుబాటులో లేని, చనిపోయిన, శాశ్వతంగా వలస వెళ్ళిన, రెండు చోట్ల ఓటు కలిగిన ఓటర్ల పేర్లను గుర్తిస్తూ పక్కాగా జాబితాను రూపొందించి, వాటిపై బీ.ఎల్.ఏల సంతకాలు తీసుకోవాలన్నారు.

## నిజామాబాద్ నుండి యూ.కేకు బియ్యం ఎగుమతులు లాంఛనంగా జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 15 :భారత్--యునైటెడ్ కింగ్‌డమ్ మధ్య అమల్లోకి వచ్చిన సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం (జశీఎజూతీవష్ట్రవఅంఱఙవ జుషశీఅశీఎఱష ఎతీుఎవ ూస్త్రతీవవఎవఅ్ - జజుూూ) ద్వారా ఎగుమతులకు లభిస్తున్న అవకాశాలను వినియోగించుకుంటూ నిజామాబాద్ నగరంలోని గజానన్ రైస్ మిల్ యాజమాన్యం యునైటెడ్ కింగ్‌డమ్‌కు బియ్యం ఎగుమతులకు అనుమతులు సాధించింది. ఈ మేరకు గజానన్ రైస్ మిల్లు నుండి యూ.కే కు ఎగుమతి అవుతున్న సోనా మసూరి ఎక్స్పోర్ట్ క్వాలిటీ బియ్యం నిల్వలతో కూడిన వాహనాలకు కలెక్టర్ ఇలా త్రిపాఠి లాంఛనంగా జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సీఈటీఏ అమలుతో భారతీయ వ్యవసాయ ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లలో మరింత ప్రాధాన్యత లభిస్తోందని తెలిపారు. ముఖ్యంగా తెలంగాణలో నాణ్యమైన వరి ఉత్పత్తికి ప్రసిద్ధి చెందిన నిజామాబాద్ జిల్లా నుంచి యూకేకు బియ్యం ఎగుమతులు ప్రారంభం కావడం జిల్లాకు గర్వకారణమని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యమైన బియ్యాన్ని ఉత్పత్తి చేసి విదేశాలకు ఎగుమతి చేయడం ద్వారా రైతులకు మెరుగైన ధరలు లభించడంతో పాటు జిల్లాకు మంచి గుర్తింపు వస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని దేశాలకు కూడా జిల్లా నుంచి వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు పెరిగేలా అధికారులు, ఎగుమతిదారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరస్వామి, ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్, గజానన్ రైస్ మిల్ ప్రతినిధి హితేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ లోనే ఇసుక బుకింగ్ ప్రక్రియ జరగాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ప్రభుత్వ అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలి

ఇంజనీరింగ్ శాఖల వారీగా ఇసుక వినియోగంపై సమగ్ర నివేదిక సమర్పించాలి

ఇసుక సరఫరాపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర




ఖమ్మం, జూలై 15:లోకల్ గైడ్ :జిల్లాలో వివిధ ఇంజనీరింగ్ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రభుత్వ అభివృద్ధి పనులకు ఇసుక సరఫరా ఆన్లైన్ లోనే బుకింగ్ జరగాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఇసుక సరఫరాపై వివిధ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇసుక సరఫరా ఆన్లైన్ లో పూర్తి పారదర్శకంగా జరగాలన్నారు. జిల్లాలో పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులకు ఇప్పటివరకు ఎంత పరిమాణం ఇసుక, ఎక్కడెక్కడి నుండి పొందింది నివేదిక స్పూర్పించాలన్నారు. ఇసుకను టీజీఎండీసీ, స్యాండ్ బజార్, స్థానికంగా సమకూర్చుకోవాలని, ఇదీ బుకింగ్ ఆన్లైన్ లోనే చేయాలని అన్నారు.జిల్లాలోని అన్ని స్యాండ్ బజార్ లలో 1000 క్యూబిక్ మీటర్ల మేర ఇసుక అందుబాటులో ఉంచామన్నారు. ఇసుక రీచ్ ల వారీగా వచ్చిన ఆదాయం వివరాలు వెంటనే సమర్పించాలని, ఇట్టి ఆదాయాన్ని నిబంధనల మేరకు ఆయా గ్రామ పంచాయతీ తదితరాలకు పంపిణీకి చర్యలు తీసుకోవాలని అన్నారు.ఇంజనీరింగ్ శాఖలు తమ తమ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల విషయమై సమస్యలు ఉంటే వెంటనే నివేదిక అందించాలని, అట్టి సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత శాఖలచే చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఎలాంటి అలసత్వం లేకుండా, నిర్ణీత గడువులోపు అభివృద్ధి పనుల పూర్తికి కార్యాచరణ చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఈ యుగంధర్ రావు, పీవో టిజిఎండిసి జి. శంకర్, మైన్స్ ఏజి ఏ. రమేష్, విద్యా శాఖ ఇఇ బుగ్గయ్య, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, పీఆర్ ఇఇ లు మహేష్ బాబు, రామకోటి, డిఇ లు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ శర్మ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల కోసం ఏఐటియుసి సమరశీల పోరాటాలు.

జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి .




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ నిరంతరం రాజీలేని సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి తెలిపారు.బుధవారం నకిరేకల్ మార్కెట్ యార్డ్ లో జరిగిన ఏఐటీయూసీ నియోజక వర్గ 5 వ మహాసభ లో ముఖ్య అతిథి గా పాల్గొని మాట్లాడుతూ భారతదేశంలో 1920 అక్టోబర్ 31 ఆవిర్భవించిన మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటియుసి స్వాతంత్రానికి పూర్వమే కార్మిక చట్టం, ఫ్యాక్టరీల చట్టం, పారిశ్రామిక విధానాల చట్టం ,కనీస వేతన చట్టం, సాధించుకోవడం జరిగింది . బ్రిటిష్ వలసవాద సామ్రాజ్యవాదం నుండి విముక్తి చేయుటకు జరిగిన స్వాతంత్ర సంగ్రామంలో కార్మిక వర్గాన్ని సంఘటితము చేసి సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా స్వతంత్ర సాధనే ధ్యేయంగా విరోచిత పోరాటాలు చేసిన గొప్ప కార్మిక సంఘం ఏఐటీయూసీ ,నాడు సామ్రాజ్యం వాద పెట్టుబడిదారుల చేతుల్లో నలిగిపోయిన కార్మిక వర్గానికి దిక్సూచిగా నిలిచిన అనేక ఉద్యమాల ద్వారా కార్మిక చట్టాలను హక్కులను సాధించిన ఏకైక సంఘం ఏ ఐ టి యు సి .తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాల అవుతున్న నేటికీ రాష్ట్రంలో అవుట్సోర్సింగ్ కాంటాక్ట్ కార్మికుల ,జీవితాలు మారలేదు కనీస వేతనం లేక పిఎఫ్ , ఈ ఎస్ ఐ,అమలు నోచుకోక శ్రమదోపిడికి గురవుతున్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచడంలో ప్రభుత్వం విఫలమైంది. సివిల్ సప్లై, మార్కెట్ ,అంగన్వాడి, ఆశ వర్కర్లు ,మధ్యాహ్న భోజన కార్మికులు, ఐకెపి, భవన నిర్మాణ రంగా కార్మికులు, ప్రభుత్వ హాస్టల్లో వంట కార్మికులు ,అవుట్సోర్సింగ్ మిషన్ భగీరథ , ఆటో డ్రైవర్స్ ,ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులు, గ్రామపంచాయతీ ,కార్మికులు చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నారని కార్మికులపై ప్రభుత్వాలు చిన్న చూపు చూపుతుందని అన్నారు. కార్మికుల కోసం నిరంతరం పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న ముఖ్యమైన 44 కార్మిక చట్టాలను కేంద్రంలోనీ నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 4 కోడ్లుగా కుదించి కార్పొరేట్ సంస్థలకు, గుత్త పెట్టుబడిదారులకు అనుగుణంగా కార్మికులకు నష్టం కలిగించే విధంగా మార్పులు తెస్తుందనీ ఆయన మండిపడ్డారు.ఈనెల 19 న గుర్రంపోడు లో జరిగే ఏఐటీయూసీ నల్లగొండ జిల్లా 11 మహాసభలను జయప్రదం చేయాలని దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎల్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. ఉపాధి హామీ పథకం నీరుగార్చే విధంగా కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేసిందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు గౌని లక్ష్మీనరసయ్య,వంగూరి రవి, పందిరి యాదగిరి,పాల్వాయి సాగర్, ఎషబోయిన అనిల్, ఇంద్రకంటి శ్రీను, వింజమూరి పరమేష్, బొజ్జ ముత్తయ్య, రమేష్ లింగయ్య, లింగయ్య యాదగిరి,బాలస్వామి వెంకటేష్ జంగయ్య, సైదులు, బాలరాజు, సాగర్ రాజు, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ కు వ్యతిరేకంగా పార్లమెంటులో చట్టం చేసేంతవరకు నిరంతరం శాంతియుత పోరాటం కొనసాగించాలి.

మాల మహానాడు అండ్ రాక్స్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ ఆర్.ఎస్ రత్నాకర్.



. నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పార్లమెంటులో చట్టం చేసేంతవరకు నిరంతరం శాంతియుత పోరాటం కొనసాగించాలని మాల మహానాడు అండ్ రాక్స్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ పిలుపునిచ్చారు బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణలో మాల సామాజిక వర్గం ఎస్సీ వర్గీకరణతో పూర్తిగా ఉనికి కోల్పోయిన ది అన్నారు. ఆంధ్రాలో మాల సామాజిక వర్గ ఉనికి వెంటిలేటర్ పై ఉన్న దన్నారు.నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీ ఏ గొంతు కోసింది అన్నారు.ఎస్సీ వర్గీకరణ పేరుతో దళితుల పై దేశవ్యాప్తశీగా రాజకీయ కుట్ర జరుగుతుందన్నారు.అసలు ఈ ఎస్సీ వర్గీకరణను శాంపుల్ గా పంజాబ్ హర్యానాలో మొట్టమొదటిగా ఈ దేశంలో చేసింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే, వర్గీకరణ కు బీజం కాంగ్రెస్ పార్టీ వేస్తే దీన్ని దేశం మొత్తం చేశాడు మన మోడీ సాబ్ అన్న రు, నిజానికి ఎస్సీ రిజర్వేషన్ వల్ల వందలో 1-2 కి బెనిఫిట్ జరుగుతోంది, ఇది కూడా అధికారిక లెక్క కాదు,ఈ వందలో యిద్దరికిచ్చే ఈ ఫలాలను, సమన్యాయం, సామాజిక న్యాయం పేరుతో దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 1108 ఎస్సీ కులాలకు ఎలా పంచుతారు మోడీ అని ప్రశ్నించారు. అలాగే ఈ రెండు సీట్లను తెలుగు రాష్ట్రాల్లో 59 ఎస్సీ కులాలకు చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఎలా పంచుతారు? ఇది దళితుల ఐక్యతపై కుట్ర కాదా అని ప్రశ్నిస్తూ ఉన్నాను అన్నారు, సామాజిక న్యాయం దళితులకు ఇచ్చే రిజర్వేషన్లలో మాత్రమేనా ఈ దేశ సంపదలో అక్కర్లేదా? అన్నారు.మోడీ చంద్రబాబు రేవంత్ రెడ్డి క్యాబినెట్లో మంత్రి పదవుల విషయంలో సామాజిక న్యాయం అక్కర్లేదా? అన్నారు. మాల వర్గం పై కుట్ర చేస్తుంటే , ఎస్సీ వర్గీకరణ చట్టాలు అయిపోయినవి కదా, ఇక చేసేదేముందని అనుకోకండి అన్నారు., ప్రజల తలుచుకుంటే ఏ చట్టాలైన ప్రభుత్వాలు ప్రజాస్వామ్యంలో వెనక్కి తీసుకోవాల్సిందే, తెలుగు రాష్ట్రాల్లో అన్ని రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి తొక్కేస్తా ఉంటే మాల ప్రజా ప్రతినిధులు నోరు మెదపకపోవడం, ఘోరం అన్యాయం, చెంచా గిరికి అలవాటు పడ్డ మాల నాయకులు రాజకీయ పార్టీలకు విశ్వాసంగా ఉన్నారే తప్ప జాతి పట్ల విశ్వాసంగా లేరన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలి అన్నారు .. తెలుగు రాష్ట్రాల్లో ఏ నాడు ఎదుర్కొనటువంటి గడ్డు పరిస్థితిని మాల సామాజిక వర్గం ఈరోజు ఎదుర్కొంటూ ఉంది అన్నారు, పూర్తిగా తెలుగు రాష్ట్రాల్లో మన కులం తన ఉనికిని కోల్పోఇంది అన్నారు , శాంతియుత పోరాటానికి సిద్ధం కండి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీరం సతీష్ కుమార్, ఈద అంజయ్య,, మానే కాశయ్య, బోగరి విజయ్ కుమార్, అనిమల్ల నరహరి నానీ, చిన్నా తదితరులు ఉన్నారు.

## ప్రతి విద్యార్థిలో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

21వ శతాబ్దపు నైపుణ్యాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలి

ఏఐ, ఐసీటీ ఆధారిత బోధనా విధానాలను సమర్థవంతంగా వినియోగించాలి



పెద్దపల్లి, జూలై-15(లోకల్ గైడ్ )విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక కృషి చేయాలని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ నాణ్యమైన విద్యాబోధన అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు.బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మూడురోజుల ఇంటిగ్రేటెడ్ ఇన్-సర్వీస్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. అంతర్గాం, పాలకుర్తి, శ్రీరాంపూర్, ఓదెల, పెద్దపల్లి మండలాలకు చెందిన భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుల కోసం ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించి ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ప్రతి ఉపాధ్యాయుడు తన బోధనా నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకుంటూ ప్రతి విద్యార్థి నిర్దేశిత లెర్నింగ్ అవుట్‌కమ్స్ సాధించేలా కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా చదవడం విమర్శనాత్మక ఆలోచన సమస్య పరిష్కార నైపుణ్యాలుకమ్యూనికేషన్ స్కిల్స్ వంటి 21వ శతాబ్దపు నైపుణ్యాలను విద్యార్థుల్లో పెంపొందించేలా బోధన కొనసాగించాలని తెలిపారు.అభ్యసనలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి రిమీడియల్ తరగతులు నిర్వహించడం ద్వారా అవసరమైన విద్యా సహాయాన్ని అందించాలని, ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టుల్లో అవసరమైన అభ్యసన సామర్థ్యాలను సాధించేలా ఉపాధ్యాయులు కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని సూచించారు.మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా ప్రస్తుత ప్రపంచంలో కృత్రిమ మేధస్సు వినియోగం పై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. భౌతిక శాస్త్ర బోధనలో ఏఐ టూల్స్‌ను ఉపయోగించి లెసన్ ప్లాన్లు రూపొందించడం, ప్రశ్నాపత్రాల తయారీ, బోధనను మరింత సమర్థవంతంగా నిర్వహించడం వంటి అంశాలపై రిసోర్స్ పర్సన్లు శిక్షణ అందించారు.అదేవిధంగా ఐసీటీ ఆధారిత బోధనలో భాగంగా దీక్షయాప్ వినియోగం, శిక్షా ఫౌండేషన్ రూపొందించిన శిక్ష కో-పైలట్ వేదికను విద్యాబోధనలో ఉపయోగించే విధానాన్ని వివరించారు. బొమ్మలు, ఆటల ఆధారిత సైన్స్ బోధన, తరగతి గదిలో పాఠ్యపుస్తకాన్ని సమర్థవంతంగా వినియోగించడం, అభ్యాస దీపికలు, ప్రభుత్వం అందించే వర్క్‌బుక్‌ల వినియోగం, ప్రయోగాత్మక బోధనలో ల్యాబొరేటరీ మాన్యువల్‌ను తప్పనిసరిగా ఉపయోగించాల్సిన అవసరాన్ని రిసోర్స్ పర్సన్లు వివరించారు.శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులతో కలెక్టర్ ప్రత్యక్షంగా ముచ్చటించి, శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని పాఠశాలల్లో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. కృత్యాధారిత బోధన ద్వారా విద్యార్థుల్లో అభ్యసన నైపుణ్యాలు మరింత మెరుగుపడతాయని తెలిపారు. గత సంవత్సరం నిర్వహించిన శిక్షణతో పోలిస్తే ఈ ఏడాది శిక్షణలో పొందుపరిచిన ముఖ్యాంశాలను మరోసారి పునశ్చరణ చేసుకుని, వాటిని తరగతి గదిలో అమలు చేసి విద్యార్థులను ఉత్తమ ప్రగతి దిశగా నడిపించాలని ఉపాధ్యాయులకు సూచించారు.అనంతరం పాఠశాలలోని డిజిటల్ క్లాస్ రూమ్ లు, ప్రీ ప్రైమరీ తరగతి గదులు, బోజన శాల తదితర వాటిని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారులు, రిసోర్స్ పర్సన్లు, శిక్షణ నిర్వాహకులు, అంతర్గాం, పాలకుర్తి, శ్రీరాంపూర్, ఓదెల, పెద్దపల్లి మండలాలకు చెందిన భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు రైతుల పక్షపాతి కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ 2 వ వర్ధంతి సభను జయప్రదం చెయ్యండి

సింగరేణి సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో చిత్ర పటానికి ఘన నివాళ్లు

ఖమ్మం లో రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో రెండో వర్ధంతి సభ

సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నాయకుడు గుగులోత్ తేజ నాయక్



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, జులై 15 : మండలంలోని మాదారం గ్రామంలో సిపిఎంఎల్ మాస్ లైన్ సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ చిత్రపటానికి పూలతో నివాళ్లు అర్పించిన కమ్యూనిస్ట్ నాయకులు. ఈ సందర్భంగా మాస్ సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీ నాయకుడు గుగులోత్ తేజ నాయక్ మాట్లాడుతూ 16 న రైతు పక్షపాతి రాయల చంద్రశేఖర్ 2 వ వర్ధంతి నీ జయప్రదం చెయ్యాలని కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా గా మాట్లాడుతూ దేశంలో పాలకులు మారుతున్నారు కానీ రైతుల జీవితాలు మారటం లేదని అలాంటి రైతాంగం కోసం అహర్నిశలు శ్రమించి వారి హక్కుల కోసం జీవితాన్ని త్యాగం చేసిన ఆదర్శ రైతుల పక్షపాతి అమరుడు కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ రెండో వర్ధంతి సభ జూలై 16వ తారీఖున ఖమ్మం లో రామ నరసయ్య విజ్ఞానకేంద్రంలో జరుగుతుంది. అఖిలభారత ఐక్య రైతు సంఘం ( ఏఐయుకేఎస్) ఖమ్మం జిల్లా డివిజన్ తేజ నాయక్ ఆయన ఉన్నారు అన్నారు. ఈరోజు జరిగిన సిపిఐ(ఎంఎల్ )మాస్ లైన్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల నాయకుడు అధ్యక్షులుగా పులిగాని నర్సిరెడ్డి బాధ్యతలు నిర్వహించారు కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ రైతాంగ ఉద్యమంలో అఖిలభారత స్థాయి నాయకుడిగా ఉత్తర దేశ పర్యటన చేశారు. చరిత్రక మైన ఢిల్లీ సరిహద్దుల్లో కొనసాగిన రైతాంగ పోరాటంలో పాల్గొని మూడు నల్ల చట్టాలను రద్దు చేసేంతవరకు చంద్రశేఖర్ పోరాటం ఆగలేదని తేజ నాయక్ అన్నారు. కామ్రేడ్ చంద్రశేఖర్ అమరుడై 2026జూలై 16 కు రెండు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఖమ్మం లో రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో రెండో వర్ధంతి సభను జరుపుకోబోతున్నామని సభను విజయవంతం చేయాలని కోరారు. ఎమర్జెన్సీ అనంతరం సిపిఎంఎల్ పార్టీ ఇచ్చిన పిలుపుని అందుకోని అధ్యక్షునిగా. రాష్ట్ర నాయకుడిగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ బాధ్యతలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కమిటీ సభ్యుడు రావుల నాగేశ్వరరావు. సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీ మండల కమిటీ నాయకుడు కోయిల శ్రీనివాసరావు, ( లారీ డ్రైవర్) పార్టీ సానుభూతిపరులు పబ్బుల రాము పోలే పోయిన పెద్దవెంకన్న గుంపిడి నరేందర్ బుచ్చి రాములు ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ .హైదరాబాద్ మహాధర్నాకు నల్గొండ నుంచి బయలుదేరిన సీపీఎం నాయకులురాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లో నిర్వహించిన మహాధర్నాలో పాల్గొనేందుకు నల్గొండ పట్టణం నుంచి బయలుదేరిన వాహనాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హాశం జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా హాశం మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఆ హామీలను విశ్వసించి నిరుద్యోగ యువత కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చిందన్నారు. అయితే ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఉద్యోగాల భర్తీ విషయంలో ఎలాంటి చిత్తశుద్ధి చూపకపోవడంతో నిరుద్యోగులు తీవ్ర నిరాశకు గురవుతున్నారని విమర్శించారు.రంగారెడ్డి జిల్లాలో ప్రకటించిన యూత్ డిక్లరేషన్ ప్రకారం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఖాళీలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం, నేడు ఆ హామీలను అమలు చేయకుండా మాట తప్పిందని అన్నారు.రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 19,000 పోలీస్ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, ఎన్నికల హామీ ప్రకారం నిరుద్యోగ భృతి అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలోని అన్ని శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి నిర్దిష్టమైన జాబ్ క్యాలెండర్ ప్రకటించి, నియామకాలపై కాలపరిమితితో కూడిన కార్యాచరణను వెల్లడించాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం ఏటా కోటి ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీ కూడా అమలు కాకుండా మిగిలిపోయిందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి ఉద్యోగాల భర్తీ ప్రక్రియను ప్రారంభించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ యువతను ఐక్యం చేసి మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా, పట్టణ, మండల నాయకులు బండ శ్రీశైలం, ఎం.డి. సలీమ్, దండెంపల్లి సత్తయ్య, నలపరాజు సైదులు, మల్లం మహేష్, బొల్లు రవీందర్, ఎం. కిరణ్, కండె యాదగిరి, ఎం.డి. ఆదిల్, రాజేష్, నవదీప్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో గంగారం తండా పంచాయతీ కార్యదర్శి

సర్పంచ్ తో సైతం దురుసు ప్రవర్తన

పోలీస్ స్టేషన్ కు చేరిన మత్తు కార్యదర్శి



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, జులై 15 : మండలంలోని గంగారం తండా గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి నిత్యం మద్యం సేవించి విధులకు హాజరవ్వడమే కాకుండా ఏకంగా సర్పంచ్ పైన, గ్రామస్తుల పైన చిందులు వేసి కారేపల్లి పోలీసు స్టేషన్ కు చేరిన విషయం మండలంలో కలకలం రేపుతోంది. ఇదే విషయమై సర్పంచ్ కిరణ్ పలుమార్లు హెచ్చరించినప్పటికీ ఆయన ప్రవర్తనలో ఏమాత్రం మార్పు రావడం లేదని గ్రామస్తులు తెలిపారు. బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్‌తో కార్యదర్శి దురుసుగా ప్రవర్తించాడని గ్రామస్తులు ఆయనను కారేపల్లి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. అనంతరం పోలీసులు ద్విచక్ర వాహనం పై వచ్చిన కార్యదర్శిని డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించినట్లు తెలిసింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఆధారంగా కార్యదర్శి పై పోలీసులకు, సంబంధిత శాఖ ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు సర్పంచ్ కిరణ్ తెలిపారు. ఘటన పై పోలీసులు విచారణ చేస్తున్నట్లు తెలిసింది.గ్రామపంచాయతీ కార్యదర్శి గ్రామ పాలనలో కీలక బాధ్యతలు నిర్వహించే అధికారి. ప్రజల సమస్యలు పరిష్కరించడం, అభివృద్ధి పనులను పర్యవేక్షించడం, ప్రభుత్వ పథకాలను సమర్థంగా అమలు చేయడం ఆయన బాధ్యత. అలాంటి అధికారి విధుల సమయంలో మద్యం సేవించి వస్తున్నారనే ఆరోపణలు గ్రామస్తుల్లో తీవ్ర ఆందోళనకు దారితీశాయి. సమగ్ర విచారణ చేపట్టి అధికారి పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. గతంలో పంచాయతీ కార్యదర్శి ప్రవర్తన తీరుపై పలుమార్లు మండల పంచాయతీ అధికారి దృష్టికి తీసుకెళ్లిన కార్యదర్శి పై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, కార్యదర్శి ప్రవర్తనలో మార్పు రావడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు.

## ఎల్‌నినో ప్రభావంతో రైతన్నలు నష్టపోతున్నారు:



లోకల్ గైడ్ : ఖమ్మం: మంత్రి తుమ్మలఎల్‌నినో ప్రభావంతో రైతన్నలు కొంత నష్టపోతున్నారని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. అనుకున్న సమయానికి వర్షాలు లేకపోవడం వల్ల రైతులు ఆందోళనలో ఉన్నారని తెలిపారు. దానికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల వైపు వెళ్తే బాగుటుందని సూచించారు. ఈరోజు మంత్రి తుమ్మల న్యూస్ చానెల్ తో మాట్లాడారు.రేపటి నుంచి ఆగస్టు రెండో వారంలోగా ఆరుతడి పంటలపైన అవగాహన కల్పిస్తున్నామని మంత్రి తుమ్మల తెలిపారు. ఆయా జిల్లాల వారీగా వివరాలు తీసుకుంటామని చెప్పుకొచ్చారు. ఈ పంటల కోసం అన్నదాతలకు తమ ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాన్ని ఇంకా నిర్ణయించలేదని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడటమే తమ కర్తవ్యమని తెలిపారు. కంది, సోయా బీన్, పెసర, మినుము, జొన్న, సజ్జల సాగుకు రైతులు సిద్ధపడాలని సూచించారు. వర్షాల మీద ప్రతిపక్షాలు రాజకీయాలు చేయడం సరికాదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (సర్ ) కార్యక్రమాన్ని పారదర్శకంగా, గడువు లోగా పూర్తి చేయాలి..జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

అర్హులైన ప్రతి ఓటరుకు ఎస్ఐఆర్ తుది ఓటరు జాబితాలో స్థానం కల్పించడమే లక్ష్యం

వంద శాతం డిజిటలైజేషన్ కోసం ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు చురుకైన పాత్ర పోషించాలి

మ్యాపింగ్ పూర్తికాని ఓటర్లు నోటీసులు అందిన వెంటనే అవసరమైన పత్రాలు సమర్పించాలి

అవసరమైన ధృవీకరణ పత్రాల కోసం మీ సేవ ద్వారా దరఖాస్తు చేస్తే వెంటనే జారీ చేస్తాం

రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ కార్యక్రమంపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, జూలై- 15:లోకల్ గైడ్ :ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్షవ్ రెవిషన్ --సర్ ) కార్యక్రమాన్ని భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ఎస్ఐఆర్ కార్యక్రమ పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్. కార్యక్రమంలో భాగంగా బీఎల్‌వోలు జూలై 24 వరకు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూలై 24 నాటికి పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ పూర్తి చేసి, జూలై 31న ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురిస్తామని తెలిపారు. జూలై 31 నుండి ఆగస్టు 30 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరించి, సెప్టెంబర్ 28 నాటికి వాటిని పరిష్కరించి అక్టోబర్ 1న తుది ఓటరు జాబితాను ప్రచురిస్తామని తెలిపారు.జిల్లాలో మొత్తం 1,460 పోలింగ్ స్టేషన్లు, 12,43,781 మంది ఓటర్లు ఉండగా, ఇప్పటి వరకు 8,48,491 మంది ఓటర్ల వివరాలను డిజిటలైజ్ చేశామని తెలిపారు. ఇది 68.22 శాతం పురోగతికి సమానమని, ఇంకా 3,95,290 మంది ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ పూర్తి చేయాల్సి ఉందన్నారు.ఇప్పటికే డిజిటలైజ్ చేసిన వివరాల్లో సుమారు 72 వేల ఓట్లకు సంబంధించిన అనామలీలుగా గుర్తించామని, వాటిని రానున్న రెండు నెలల్లో విచారణ ద్వారా పరిష్కరిస్తామని తెలిపారు.సుమారు 25 వేల మంది ఓటర్లు కేవలం ఎన్యూమరేషన్ ఫారాలను మాత్రమే సమర్పించి, అవసరమైన వివరాలు నమోదు చేయకపోవడంతో మ్యాపింగ్ జరగలేదని తెలిపారు. అటువంటి వారికి నోటీసులు జారీ చేస్తామని, నోటీసులు అందిన వెంటనే అవసరమైన ధృవీకరణ పత్రాలు సమర్పిస్తే పరిశీలించి, అర్హులైన వారి పేర్లను తుది ఓటరు జాబితాలో చేర్చుతామని స్పష్టం చేశారు.డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదలైన తర్వాత మ్యాపింగ్ సక్రమంగా జరగని వారి వివరాలపై ఎన్నికల అధికారులు సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీచేస్తారని తెలిపారు. నోటీసులకు నిర్దేశిత సమయంలో స్పందించి అవసరమైన పత్రాలు సమర్పిస్తే వాటిని పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరి పేరును తుది ఎస్ఐఆర్ ఓటరు జాబితాలో చేర్చుతామని అన్నారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో 12 రకాల ధ్రువీకరణ పత్రాలను ఆధారాలుగా పరిగణిస్తామని కలెక్టర్ తెలిపారు. అవసరమైన పత్రాల కోసం ప్రజలు మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకుంటే సంబంధిత శాఖల ద్వారా వెంటనే జారీ చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఓటరుకు ఎస్ఐఆర్ తుది ఓటరు జాబితాలో స్థానం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.ప్రస్తుతం అధికారులు 85 శాతం వరకు డిజిటలైజేషన్ పూర్తి చేయగలరని, అయితే 100 శాతం పూర్తి కావాలంటే ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కోరారు. బీఎల్‌వోలు పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను ప్రజల నుంచి తిరిగి సేకరించేందుకు సహకరించాలని, ఓటర్లు పూర్తి వివరాలతో ఫారాలను అందజేసేలా విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.వీలైనంత ఎక్కువ మంది ఓటర్ల మ్యాపింగ్ పూర్తయ్యేలా అందరూ కృషి చేయాలని, తక్కువ సంఖ్యలో మాత్రమే మ్యాపింగ్ కాని ఓటర్లు మిగిలితే వారికి అవసరమైన పత్రాలు సేకరించి తుది జాబితాలో చేర్చడం సులభమవుతుందని కలెక్టర్ అన్నారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఎన్యూమరేషన్ ఫారం అందని ఓటర్లు ఆన్‌లైన్ ద్వారా కూడా ఫారాన్ని పొందవచ్చని తెలిపారు. ఎవరికైనా ఫారం అందకపోతే వెంటనే సంబంధిత బీఎల్‌వోను సంప్రదించి ఫారం తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎస్డీసి సదానందం, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, ఎన్నికల విభాగ డిటి అన్సారీ, అధికారులు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి అన్నెం గోపాల్ రావు, బిజెపి పార్టీ ప్రతినిధులు వి. రాజేష్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు బెల్లం వేణుగోపాల్, మంకెన రమేష్, కె. వెంకట్ రావు, బిఆర్ఎస్వి ప్రతినిధి లింగనబోయిన సతీష్ బాబు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు టిఆర్ కృష్ణ ప్రసాద్, సిపిఎం పార్టీ ప్రతినిధి సిహెచ్. వెంకటేశ్వర్లు, సిపిఐ ఎం పార్టీ ప్రతినిధులు నెల్లూరి వీరబాబు, బీఎస్పీ పార్టీ ప్రతినిధి వేల్పుల రామయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలి జిల్లా విద్యాశాఖ సమీక్షలో ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి

ఎస్సెస్సీ టాపర్లకు సన్మానం, నగదు ప్రోత్సాహకాలు అందజేత



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 15 : ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారని, అంకితభావంతో విధులు నిర్వర్తిస్తూ నాణ్యమైన విద్యను బోధించడం ద్వారా విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి సూచించారు. జిల్లాలో ఉత్తీర్ణత మెరుగుపడిందని, ఇదే స్ఫూర్తితో కృషి చేస్తూ నూటికి నూరు శాతం ఉత్తీర్ణత నమోదయ్యేలా చొరవ చూపాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో బుధవారం జిల్లా విద్యాశాఖ పనితీరుపై కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్ళు, గురుకులాల నిర్వహణ తీరుతెన్నులు, సాధించిన ఫలితాలు, మౌలిక సదుపాయాల స్థితిగతులు తదితర అంశాలపై సమీక్ష జరిపి, అధికారులకు దిశా నిర్దేశం చేశారు. విద్యా రంగానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కోట్లాది రూపాయలను వెచ్చిస్తున్నారని అన్నారు. విద్యా ప్రమాణాలను మెరుగుపర్చే విషయంలో ప్రభుత్వం ఎంతమాత్రం రాజీ పడబోదని సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. ఒక్కో విద్యా సంస్థకు 200 కోట్ల రూపాయల చొప్పున ఖర్చు చేస్తూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను ఏర్పాటు చేస్తోందని, ఇవి కాకుండా అన్ని రకాల అధునాతన సదుపాయాలతో ప్రతి నియోజకవర్గంలో ఒకటి చొప్పున తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ నిర్మిస్తోందని గుర్తు చేశారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపర్చేలా సాంకేతిక విద్యకు తోడ్పాటును అందిస్తోందని అన్నారు. ప్రభుత్వ అభిమతానికి అనుగుణంగా ఉపాధ్యాయులు కూడా తమ బాధ్యతను గుర్తెరిగి నాణ్యమైన విద్యను బోధిస్తూ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో ప్రవేశాలు గణనీయంగా పెరిగేలా చూడాలన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులను ఆదర్శంగా తీర్చిదిద్దాలని అన్నారు. ఆయా సబ్జెక్టులలో వెనుకంజలో ఉన్న విద్యార్థులను గుర్తించి, ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, నాణ్యమైన పౌష్టిక ఆహారం అందేలా చూడాలన్నారు. పాఠశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తాము కృషి చేస్తామని, విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన, క్రమశిక్షణ, నైతిక విలువలు పెంపొందించాల్సిన బాధ్యత మాత్రం ఉపాధ్యయులదేనని స్పష్టం చేశారు. పీఎంశ్రీ పాఠశాలల్లో పెండింగ్ లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నిధులు వెనక్కి మళ్ళిపోకుండా, ప్రతి పైసా వినియోగంలోకి వచ్చేలా నిర్దిష్ట గడువులోగా అదనపు తరగతి గదులు, ఇతర సౌకర్యాల మెరుగుదలకు సంబంధించిన పనులను పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, విద్యా రంగంలో నిజామాబాద్ జిల్లా పనితీరు సంతృప్తికరంగా ఉందని అన్నారు. ప్రభుత్వ బడులలో విద్యార్థుల ప్రవేశాల విషయంలో రాష్ట్రంలో నిజామాబాద్ జిల్లా ఐదవ స్థానంలో ఉందని, ఈ నెలాఖరు వరకు లక్ష్యానికి అనుగుణంగా ప్రవేశాలు పూర్తి చేసి జిల్లాను ముందంజలో నిలుపుతామని తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ప్రస్తుత విద్యా సంవత్సరంలో 21శాతం మేర ఎక్కువ ప్రవేశాలు జరిగాయని, నెలాఖరు నాటికి మరో 7శాతం ప్రవేశాలు పెంపొందించేలా కార్యాచరణతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలను మండల స్పెషల్ ఆఫీసర్లు, ఆర్.సీ.ఓలు, జిల్లా అధికారులు సందర్శిస్తూ నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలిస్తున్నారని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టిక ఆహారం అందేలా ప్రతి పాఠశాలలో ఆహార భద్రతా కమిటీలను ఏర్పాటు చేయించామని తెలిపారు. బాలికల విద్యాలయాల్లో విద్యార్థినుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. మెరుగైన విద్యా బోధన అందించడం వల్ల ఈసారి పదవ తరగతిలో కేజీబీవీ, జ్యోతిబాపూలే, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్ తో పాటు ప్రభుత్వ పాఠశాలల్లోనూ మంచి ఫలితాలు వచ్చాయని వివరించారు. ఈ సందర్భంగా ఎస్సెస్సీలో టాపర్లుగా నిలిచిన లహరిక, సౌజన్య, సంజన, లాస్య, అభిజ్ఞ తదితరులకు జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించగా, ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి తన తరపున ఒక్కొక్కరికి రూ. 5వేల చొప్పున నగదు పారితోషికం అందించి ప్రోత్సహించారు. ప్రభుత్వ బడులలో విద్యార్థుల ప్రవేశాలను పెంపొందించేందుకు కృషి చేసిన ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులను సైతం సన్మానించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, అదనపు కలెక్టర్ భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, నుడా చైర్మన్ కేశ వేణు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, రాష్ట్ర గౌడ సంక్షేమ సంఘం చైర్మన్ శేఖర్ గౌడ్, డీ.ఈ.ఓ అశోక్, డీ.ఆర్.డీ.ఓ సాయాగౌడ్, విద్యా శాఖ అధికారులు, ఆర్.సీ.ఓలు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి - గణేష్ ముదిరాజ్



లోకల్ గైడ్ మియాపూర్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ స్వచ్ఛందశీగా పాల్గొని తమ ఓటు నమోదు చేసుకోవాలని మియాపూర్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ అన్నారు.మియాపూర్ డివిజన్ --మక్త మహబూబ్‌పేట్‌లో "సర్ హెల్ప్ సెంటర్ ను ప్రారంభించిప్రజలకు మరింత చేరువగా ఉండే లక్ష్యంతో ఈ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఇక్కడ బూత్ లెవెల్ ఆఫీసర్ల ద్వారా ఓటర్ ఐడీకి సంబంధించిన సేవలు, పేరు నమోదు, సవరణలు, చిరునామా మార్పు, ఇతర ఎన్నికల సేవలకు అవసరమైన మార్గదర్శకత్వం అందించబడుతుందనీ, అధికారులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తామనిప్రజలందరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజేష్ గౌడ్, జె.శ్రీను, ,, దయానంద్, ముదిరాజ్,, రాము, శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లిపై ప్రత్యేక దృష్టి

-- తెలంగాణ రక్షణ సేన ఇన్చార్జిగా వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్



లోకల్ గైడ్ సైబరాబాద్ --తెలంగాణ రక్షణ సేన పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే క్రమంలో పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత రాష్ట్రంలోని 15 నియోజకవర్గాలకు ఇన్చార్జిలను నియమించారు. ఇందులో శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జిగా వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్‌కు బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ మాట్లాడుతూ తనపై పార్టీ అధినేత్రి ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తానన్నారు. శేరిలింగంపల్లిలో పార్టీని గ్రామస్థాయి నుంచి బూత్ స్థాయి వరకు బలోపేతం చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి కార్యకర్తతో సమన్వయం చేసుకుంటూ ప్రజల మధ్యే ఉంటూ పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా తీసుకెళ్తామని చెప్పారు. నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలు, తాగునీటి ఇబ్బందులు, యువతకు ఉపాధి అవకాశాలు, ఐటీ ఉద్యోగుల సమస్యలు, కాలనీల్లో మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను కేవలం వినడానికే పరిమితం కాకుండా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు.పార్టీ బలోపేతంలో కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్న ఆయన, ప్రతి కార్యకర్తను కుటుంబ సభ్యుడిగా భావించి కలిసి ముందుకు సాగుతానన్నారు. ప్రతి వార్డులో, ప్రతి బూత్‌లో పార్టీ కమిటీలను చురుకుగా పనిచేసేలా చేసి, యువజన, మహిళా విభాగాలను మరింత బలోపేతం చేస్తామని చెప్పారు. ఇంటింటి ప్రచారం, ప్రజా సమావేశాలు, సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా పార్టీని ప్రజలకు మరింత చేరువ చేస్తామని వివరించారు.ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వమే తన లక్ష్యమని, నెలకోసారి ప్రజా దర్బార్ నిర్వహించి స్థానిక సమస్యలను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ తెలిపారు. పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత ఆశయాలకు అనుగుణంగా ప్రజాసేవను ప్రధాన ధ్యేయంగా తీసుకుని శేరిలింగంపల్లిలో తెలంగాణ రక్షణ సేనను బలోపేతం చేసేందుకు కార్యకర్తలతో కలిసి సమిష్టిగా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.

## మంత్రి సీతక్క పర్యటనను విజయవంతం చేయండి.

చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు మండల పార్టీ అధ్యక్షులు మంగపేట



ములుగు జిల్లా (లోకల్ గైడ్ )తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ,స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ,గ్రామీణ మంచినీటి సరఫరాల శాఖల మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క రేపు అనగా జులై 16, 2026 గురువారం ఉదయం 10 గంటలకు శ్రీ శ్రీ శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాన్ని సందర్శించనున్నారు.అనంతరం మల్లూరు, రాజుపేటలో మదర్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళా కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించనున్నారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు,మండల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు,మహిళా కమిటీల అధ్యక్షులు,వివిధ గ్రామాల అధ్యక్షులు,పార్టీ కార్యకర్తలు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మంత్రిపర్యటనను విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము.

## పోలీసులు వాహనాలను ఆకస్మిక తనిఖీ

మైనర్ డ్రైవింగ్, పత్రాలు లేని వాహనాలపై ప్రత్యేక డ్రైవ్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జులై 15 (లోకల్ గైడ్ తెలంగాణ) రాబోయే రోజుల్లో రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగాఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం ఓదెల మండలం కనగర్తి గ్రామంలో సుల్తానాబాద్ సీఐ (సర్కిల్ ఇన్స్పెక్టర్) పోత్కపల్లి ఎస్ఐ (సబ్ ఇన్స్పెక్టర్) ఆధ్వర్యంలో పోలీసులు ఆకస్మిక వాహనాల తనిఖీలు (సుర్ప్రిసె వెహికల్ చెకింగ్ ) నిర్వహించారు.ఈ ప్రత్యేక తనిఖీల్లో (స్పెషల్ డ్రైవ్ ) భాగంగా గ్రామంలోని ప్రధాన కూడళ్ల వద్ద వెళ్తున్న ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలను ఆపి విస్తృతంగా సోదాలు చేపట్టారు. ముఖ్యంగా మైనర్ డ్రైవింగ్ (మైనర్లు వాహనాలు నడపడం), డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్ పొల్యూషన్ వంటి సరైన వాహన పత్రాలు (వెహికల్ డాకుమెంట్స్ ) లేని వారిపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రాణాంతకమైన రోడ్డు ప్రమాదాలు చాలా వరకు నిబంధనలుపాటించకపోవడం వల్లేజరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మైనర్లకు వాహనాలు ఇచ్చి వారి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారి తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని సూచించారు.సరైన పత్రాలు లేని వాహనాలకు, నిబంధనలు ఉల్లంఘించిన వారికి ఈ తనిఖీల్లో భారీగా జరిమానాలు విధించినట్లు పోలీసులు తెలిపారు. నిబంధనలు పాటించని వాహనదారులపై చట్టప్రకారం కఠిన చర్యలు ఉంటాయని, ఇలాంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరంకొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో పోత్కపల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాటానికి మరో అడుగు

### వైఎం తండాలో ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో వ్యతిరేక కమిటీ ఏర్పాటు

-- జీవో 641 రద్దు వరకు ఉద్యమం కొనసాగిస్తామని స్పష్టం

కమిటీ అధ్యక్షుడిగా మిట్టు నాయక్ ఉపాధ్యక్షులుగా రాంచందర్ నాయక్, రుప్ల నాయక్

ప్రధాన కార్యదర్శిగా బిచ్య నాయక్



కొత్తూర్ జులై 15 (లోకల్ గైడ్)సిద్ధాపూర్‌లో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ కొనసాగుతున్న ఉద్యమానికి మరో బలమైన ఊతం లభించింది. వైఎం తండాలో లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు రాంబాల్ నాయక్ ఆధ్వర్యంలో డంపింగ్ యార్డ్ వ్యతిరేక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులను ప్రకటించారు.సలహాదారులుగా ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాల్ నాయక్, మేకగూడ సర్పంచ్ రామావత్ రాజు నాయక్‌ను నియమించారు. కమిటీ అధ్యక్షుడిగా మీట్టు నాయక్, ఉపాధ్యక్షులుగా రాంచందర్ నాయక్, రుప్ల నాయక్, ప్రధాన కార్యదర్శిగా బిచ్య నాయక్, కార్యదర్శులుగా ఎల్. గోపాల్ నాయక్, సిద్ధాపూర్ సర్పంచ్ బసు నాయక్, రెడ్యా నాయక్, బాబురాజ్ నాయక్, వైఎం తండా సర్పంచ్ గోవింద్ నాయక్, పి. రమేష్ నాయక్, ఉపసర్పంచ్ వి. రాందాస్ నాయక్, లక్ష్మణ్ నాయక్‌లను నియమించారు. ఈ సందర్భంగా రాంబాల్ నాయక్ మాట్లాడుతూ.. సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, భవిష్యత్ తరాల జీవన ప్రమాణాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం సమంజసం కాదని అన్నారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటును పూర్తిగా రద్దు చేయడమే తమ లక్ష్యమని, అందుకోసం పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రజల మనోభావాలను గౌరవించి ప్రతిపాదిత డంపింగ్ యార్డ్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డ్ రద్దయ్యే వరకు ఉద్యమం ఆగదని, అవసరమైతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని కమిటీ నాయకులు స్పష్టం చేశారు.

## పల్లెల అభివృద్ధినే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



లోకల్ గైడ్ : మధిర ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మధిర, ఎర్రుపాలెం మండలాల్లో రూ.60 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్ల ప్రారంభోత్సవాలు మధిర/ఎర్రుపాలెం గ్రామాల అభివృద్ధినే లక్ష్యంగా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజల రాకపోకల ఇబ్బందులను శాశ్వతంగా తొలగించే లక్ష్యంతో, మధిర మరియు ఎర్రుపాలెం మండలాల్లో ఎంపీ లాడ్స్ నిధులు రూ.60 లక్షలతో నూతనంగా నిర్మించిన మొత్తం 14 సీసీ రోడ్లను ప్రారంభించారు. లిమధిర మండలం మాటూరు నుంచి ఆరంభమై ఎర్రుపాలెం రేమిడిచర్లలో ముగిసేమధిర మండలం మాటూరు గ్రామం నుండి ప్రారంభమైన ఈ పర్యటన, ఎర్రుపాలెం మండలంలోని రామన్నపాలెం, ఇనగాలి, తక్కెళ్లపాడు, బనిగండ్లపాడు, మీనవోలు, ఎర్రుపాలెం మండల కేంద్రం మరియు రేమిడిచర్ల గ్రామాల్లో కొనసాగింది. వివిధ గ్రామాల్లో సీసీ రోడ్ల ప్రారంభోత్సవాలకు ఎంపీ శ్రీకారం చుట్టారు. తక్కెళ్ళపాడు గ్రామంలో ఉమ్మడి రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి వైస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ..ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం, ప్రతి గ్రామంలో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నానన్నారు. నేడు ప్రారంభించిన ఈ రోడ్లు గ్రామాల్లోని ప్రజల రాకపోకలకు ఇబ్బందులను తొలగిస్తాయని చెప్పారు. ఎంపీగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి తన పార్లమెంట్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ కోటా రాంబాబు, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, మాజీ మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మండల అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ చైర్మన్ మదన్మోహన్ రెడ్డి,అంకిరెడ్డి, సర్పంచులు ముక్కరి రామకృష్ణారెడ్డి, కూరపాటి రమేష్, అప్పారావు, నంద్రు అశ్విని, బలుసుపాటి జయరావు, కొత్తపల్లి ప్రశాంత్, పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## న్యాయవాది పై దాడికి నిరసనగా కోర్టు వీధుల బహిష్కరణ

ఎస్పీ నీ కలిసిన న్యాయవాదులు



నారాయణపేట జూలై 15లోకల్ గైడ్.:న్యాయవాది ఉండేకొడ్ నీరజ్ పై దాడికి నిరసనగా బుధవారం నారాయణపేట జిల్లా కోర్టులో న్యాయవాదు లు కోర్టు విధులను బహిష్క రించారు. నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు, ఈ విషయంలో బాధితునికి సహకరించక నిర్లక్ష్యం వహించిన పోలీస్ అధికారులుసంబంధిత ఎస్సై సీఐలను సస్పెండ్ చేయాలని జిల్లా ఎస్పీని కలిసిన నారాయణపేట న్యాయవాదులు కోరారు.తన పట్టా భూమి పై సాగు చేసుకుంటున్న న్యాయవా ది నీరజ్ పై పక్క పట్టాదా రులు విచక్షణ రైతంగా లాఠీలతో కర్రలతో దాడి చేసి గాయపరిచిన వ్యక్తు లపై నామమాత్రపు కేసు వేసి వారి వైపే మద్దతు ఇస్తున్న సంబంధిత ఎస్ఐ సీఐలను సస్పెండ్ చేయాల ని న్యాయవాదిని తీవ్రంగా గాయపరిచి వారిపై హత్యాయత్నం చేసిన నిందితులపై బి ఎన్ ఎస్ హత్యాయత్నం కేసును చేయాలని నారాయణపేట న్యాయవాద సంఘం ఆధ్వర్యంలో దామోదర్ గౌడ్ అధ్యక్షతన తమ విధులను బహిష్కరించి కోర్టు నుండి ఎస్పీ ఆఫీసు వరకు పాదయాత్రగా బయ లుదేరి వారికి చట్టపరమైన చర్యల గురించి ఎస్పి కి వినతి పత్రాన్ని నారాయ ణపేట న్యాయవాదులు సమర్పించారు. ఈ విష యంలో బాధితునికి బాధిత న్యాయవాదికి పూర్తి న్యాయం జరిగే విధంగా ఎలాంటి పక్షపాతం లేకుండా నిర్ణయాలు ఉంటా యని నారాయణపేట న్యాయవాదులకు జిల్లా ఎస్పీ డాక్టర్ జి వినీత్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం న్యాయవాది రఘువీర్ యాదవ్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం చెన్నారెడ్డి కార్యదర్శి అమీరుద్దీన్, న్యాయవాదులు కురుమన్న గౌడ్ నరసింహులు యాదవ్ టి రామచంద్రయ్య, ప్రవీణ్ కుమార్ నామాజీ, వినోద్ ఆడెం శ్రీనివాస్, దత్తాత్రేయ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ విషయంలో న్యాయవాదికి పూర్తి న్యాయం చేసే వరకు నారాయణపేట తో సహా ఉమ్మడి పాలమూరు జిల్లా న్యాయవాద సంఘాలన్నీ మద్దతు తెలిపాలని నారాయణపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్ కోరినారు. ఈరోజు జిల్లా ఎస్పీ ఇచ్చిన హామీ మేరకు వారు తీసు కొనే తదుపరి చర్యలు అనంతరము న్యాయవాద సంఘాలు తదుపరి కార్యాచరణను ప్రకటిస్తామని తెలిపారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివచరణ్ రెడ్డిని వెంటనే బర్తరఫ్ చేయాలీ

బీసీ ఐక్యవేదిక రాష్ట్ర కోశాధికారి రంగప్ప



నారాయణపేట జూలై 15:అగ్రవర్ణ దురహంకారం తో దుర్భాషలాడిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి నీ బర్తరఫ్ చేసి వెంటనే అరెస్ట్ చేయాలని బీసీ ఐక్యవేదిక రాష్ట్ర కోశాధికారి రంగప్ప యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన నారాయణ పేట జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలు, 82 ఏళ్ల బీసీ యాదవ మహిళ పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ పై రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి చేసిన అనుచిత, కుల అహంకా రపూరిత వ్యాఖ్యలను బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర శాఖ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఫ్లెక్సీలో తన తండ్రి ఫోటో లేదనే కారణంతో ఈశ్వరమ్మ యాదవ్ ని శివచరణ్ రెడ్డి దూషించడంపై మాట్లాడు తూ కుల అహంకారంతో మాట్లాడిన శివచరణ్ రెడ్డిని యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి నుంచి తక్షణమే బర్తరఫ్ చేయాలని, ప్రాథమిక సభ్యత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధిష్టానం స్పందించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరిం చారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా గౌరవించి బోర్డు సభ్యురా లిగా నియమిస్తే,దాన్ని ఓర్చుకోలేక ఒక వర్గం ఆధిపత్య ధోరణి ప్రదర్శి స్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ లకు పదవు లు వస్తే రెడ్డి నాయకులు ఎందుకు ఓర్చుకోలేక పోతున్నారు? కాంగ్రెస్ పార్టీ కేవలం రెడ్డిల పార్టీయా? బీసీలకు విలువ లేదా? బీసీ ఐక్యవేదిక రాష్ట్ర నాయకు లు ప్రశ్నించారు. శివచరణ్ రెడ్డి వెంటనే బహిరంగంగా ఈశ్వరమ్మ యాదవ్ కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# మాదకద్రవ్య రహిత భారతదేశ నిర్మాణానికి సమష్టి కృషే కీలకం..

చదువు, క్రీడల్లో రాణించడం ద్వారా మంచి భవిష్యత్ సీబీసీ నిర్వహించిన 'నషా ముక్త్ భారత్ అభియాన్' అవగాహన కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ జి.రమేష్ పిలుపు..

యువత, విద్యార్థుల భాగస్వామ్యంతో డ్రగ్ ఫ్రీ తెలంగాణ : తెలంగాణ ఈగల్ ఫోర్స్ డీఎస్పీ శంకర్ యాదవ్




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్.మాదకద్రవ్య రహిత సమాజ స్థాపనకు ప్రభుత్వం, విద్యాసంస్థలు, సమాజం, పౌరులు సమన్వయంతో ముందుకు సాగాలని నల్గొండ జిల్లా అదనపు ఎస్పీ జి.రమేష్ పిలుపునిచ్చారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ పరిధిలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) బుధవారం నిర్వహించిన 'నషా ముక్త్ భారత్ అభియాన్' సమగ్ర అవగాహన కార్యక్రమంలో అదనపు ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు, యువత చదువుతోపాటు క్రీడలు, ఇతర ఆసక్తి ఉన్న అంశాలలో రాణించడానికి కృషి చేయాలని సూచించారు.చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రుల ఆశలు, ఆశయాలను దృష్టిలో పెట్టుకొని కష్టపడి చదవాలని కోరారు. వివిధ రంగాలలో ఉన్నతస్థానాలకు ఎదిగిన వారిని స్ఫూర్తిగా తీసుకొని ఆ దిశగా అడుగులు వేయాలని చెప్పారు. నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ఆరోగ్యకరమైన, సురక్షితమైన, మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించాలనే ప్రభుత్వ సంకల్పాన్ని ప్రతిబింబిస్తోందని అన్నారు. అవగాహన, నివారణ, సరైన నిర్ణయాలు తీసుకోవడమే డ్రగ్స్ మహమ్మారిని ఎదుర్కొనేందుకు అత్యంత ప్రభావవంతమైన మార్గాలని ఆయన పేర్కొన్నారు. వ్యసనంతో పోరాడుతున్న వారికి అండగా నిలిచి, వారు గౌరవప్రదంగా తిరిగి సమాజంలో కలిసిపోయేలా సహాయం చేయాల్సిన ప్రాధాన్యతను ఆయన గుర్తుచేశారు.మాదకద్రవ్యాల మహమ్మారిని అంతమొందించడానికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, సమష్టి కృషితోనే ఈ పోరాటంలో విజయం సాధించగలమని ఆయన స్పష్టం చేశారు. సీబీసీ సహాయ సంచాలకులు జి.కోటేశ్వర్‌రావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ ఈగల్ పోర్స్ డీఎస్పీ శంకర్ యాదవ్ ప్రత్యేక అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ పోలీసులు డ్రగ్స్ కట్టడికి తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ.. నిరంతర నిఘాతో పాటు టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ 1908 ద్వారా ప్రజలు అందిస్తున్న సమాచారం రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్ నెట్‌వర్క్‌లను గుర్తించడానికి, వాటిని నిర్మూలించడానికి ఎంతగానో దోహదపడుతోందని తెలిపారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా దేశ యువతకు పెద్ద ముప్పుగా మారిందని, నిందితులు ముఖ్యంగా విద్యార్థులను, విద్యాసంస్థలను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ బారిన పడకుండా ఉండేందుకు విద్యార్థులలో, ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. నషా ముక్త్ భారత్ అభియాన్ మూడు ముఖ్యమైన స్తంభాలపై ఆధారపడి పనిచేస్తుందని డీఎస్పీ వివరించారు. డ్రగ్స్ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవడం, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం, వ్యసనపరులకు విముక్తి కలిగించి పునరావాసం కల్పించడం ఇందులో ప్రధానమైనవని పేర్కొన్నారు.మాదకద్రవ్య రహిత భారత స్వప్నాన్ని సాకారం చేసేందుకు పౌరులంతా అప్రమత్తంగా ఉంటూ, డ్రగ్స్ వ్యతిరేక చర్యలకు చురుగ్గా మద్దతు ఇవ్వాలని కోరారు. విద్యార్థులు తెలంగాణ ఈగల్ ఫోర్స్ లో వాలంటీర్లుగా చేరాలని కోరారు. మైభారత్ (నెహ్రూ యువ కేంద్రం) జిల్లా యువజన అధికారి ఎం.గౌతం రెడ్డి మాట్లాడుతూ.. ఆన్‌లైన్, సైబర్ నేరాలతో పాటు డ్రగ్స్ వ్యసనం నేడు యువతకు, కుటుంబాలకు, దేశ భవిష్యత్తుకు పెద్ద సవాలుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, బలమైన వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలని, తోటివారిలో కూడా అవగాహన పెంచాలని ఆయన కోరారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశా ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డ్రగ్స్ వ్యతిరేక ప్రచారంలో అందరూ చురుగ్గా పాల్గొని, ఇక్కడ తెలుసుకున్న విషయాలను తమ కుటుంబాలకు, సమాజానికి చేరవేయాలని కోరారు. తద్వారా నషా ముక్త్ భారత్ నిర్మాణ సమష్టి కృషిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాలిటెక్నిక్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు అదనపు ఎస్పీ చేతుల మీదుగా సర్టిఫికెట్‌తోపాటు ప్రైజ్‌లు అందించారు. ఈ కార్యక్రమంలో పోలీసు కళాజాత బృందంతోపాటు యక్షగానం బృందం ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశా బోధన సిబ్బంది విద్యాసాగర్, అజయ్, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## చెత్తకుప్పల్లో కాదు.. 'ఊయల'లో ఉంచండి

కలెక్టర్ ప్రియాంక



నారాయణపేట జూలై 15:అనివార్య పరిస్థితుల్లో నవజాత శిశువులను రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, చెత్తకుప్పలు వంటి ప్రాంతా ల్లో వదిలివేయకుండా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన లిలి'ఊయల' లిలిలో సురక్షితంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక ప్రజలకు విజ్ఞప్తి చేశారు.నారాయణపేట ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన ఊయల శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూవదిలివేయబడిన శిశువుల ప్రాణాలను కాపాడి వారికి భద్రమైన సంరక్షణ కల్పించడమే ఈ కేంద్రం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ఒకవైపు కొంత మంది నవజాత శిశువు లను అనాథలుగా వదిలి వేస్తుండగా, మరోవైపు సంతానం లేని దంపతులు సి ఏ ఆర్.డి.నిబంధనల ప్రకారం చట్టబద్ధ దత్తత కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న పరిస్థితి ఉందన్నారు. ఈ రెండు అంశాలను దృష్టిలో ఉంచుకుని శిశువును పెంచుకునే అవకాశం లేని తల్లిదండ్రులు ఎలాంటి భయం, సంకోచం లేకుండా 'ఊయల'లో వదిలి వెళ్లాలని సూచించారు.ఊయలలో ఉంచిన శిశువులను మహిళా, శిశు సంక్షేమ శాఖ పూర్తి బాధ్య తతో సంరక్షించి, అమల్లో ఉన్న చట్టాలు, నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకుని అర్హులైన దత్తత తల్లిదండ్రులకు చట్టబద్ధంగా దత్తత ఇచ్చే ప్రక్రియను నిర్వహిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్య క్రమం ద్వారా నవజాత శిశువుల ప్రాణాలను కాపాడడంతో పాటు వారికి మంచి భవిష్యత్తు కల్పించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో మెడికల్ కాలేజీ సూపర్ఇంటెండెంట్ సంపత్ కుమార్ సింగ్, డిప్యూటీ సూపరింటెం డెంట్ డాక్టర్ ఆదిత్య, డిఎంహెచ్వో జయచంద్ర మోహన్, డిసిపిఓ కరిష్మా, ప్రొఫెసర్లు సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

## డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమానికి విశేష స్పందన

ప్రజల సమస్యలను నేరుగా విని త్వరి తగతిన పరిష్కరిస్తా మని ఎస్పీ హామీ




నారాయణపేట జూలై 15:నారాయణపేట జిల్లా ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆధ్వర్యంలో నిర్వహించిన "డయల్ యువర్ ఎస్పీ" కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి మొత్తం 25 ఫోన్ కాల్స్ అందినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. బుధవారం ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా లోని వివిధ ప్రాంతాలకు చెందిన బాధితులు, ఫిర్యాదుదారులు నేరుగా జిల్లా ఎస్పీకి ఫోన్ చేసి తమ సమస్యలను వివరించారు.ప్రజలు ప్రధానంగా గ్రామాల్లో గుడుంబా తయారీ, విక్రయాలను అరికట్టడం, బెల్ట్ షాపులను మూసి వేయడం, భూ తగాదాలు, ట్రాఫిక్ సమస్యలు, అక్రమ మద్యం విక్రయాలు, పాన్ షాపుల్లో గుట్కాల విక్రయాలు, రాత్రి వేళల్లో మద్యం సేవించి గొడవలు చేయడం, ఎస్ఐ ఫిర్యాదు స్వీకరించలేదనే ఆరోపణ లు, కానిస్టేబుల్ భూ వివాదాల్లో జోక్యం చేసుకో వడం, పెండింగ్ దొంగత నాల కేసుల దర్యాప్తు, ఓపెన్ డ్రింకింగ్, రాత్రి పెట్రోలింగ్ పెంచడం, చీటింగ్ కేసులు వంటి అంశాలపై ఫిర్యాదులు చేశారు.అలాగే మరికల్ మండలం తిలేరు గేట్ వద్ద ప్రజల భద్రత కోసం బ్యారి కేడ్లు ఏర్పాటు చేయాలని, రేడియం స్టిక్కర్లు అమర్చా లని విజ్ఞప్తి చేశారు. నారా యణపేట పట్టణంలోని ఓల్డ్ బస్టాండ్, యాద్గిరి రోడ్, సరాఫ్ బజార్ ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు.ఉట్కూర్ లో కొంతమంది రౌడీ షీటర్లు, కమ్యూనల్ షీటర్ల జాబితాలో ప్రమే యం లేని అమాయకుల పేర్లు ఉన్నాయనే ఫిర్యా దుపై స్పందించిన జిల్లా ఎస్పీ, సమగ్ర విచారణ నిర్వహించి అర్హులైన వారి పేర్లను జాబితా నుంచి తొలగించే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.మక్తల్‌లో కారు మిస్సింగ్ కేసు, వెండి ఆభరణాల చోరీ కేసు, మద్దూరులో బెల్ట్ షాపులు, ఓపెన్ డ్రింకింగ్, గొర్రెల చోరీ కేసులు, భూ వివాదాలకు సంబంధించిన పలు ఫిర్యాదులు కూడా అందా యి. ఈ సందర్భంగా ఒక వ్యక్తి ఫోన్ ద్వారా స్పంది స్తూ, "డయల్ యువర్ ఎస్పీ" కార్యక్రమం ఎంతో ఉపయోగకరమైందని, ఇలాంటి ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమాలను నిర్వహిస్తున్న జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ కు జిల్లా ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడు తూప్రజల నుండి వచ్చిన ప్రతి ఫిర్యాదును స్వయం గా నమోదు చేసి సంబం ధిత పోలీస్ అధికారులకు వెంటనే పంపించామని తెలిపారు. ప్రతి సమస్యను నిష్పక్షపాతంగా విచారించి త్వరితగతిన పరిష్కరించే లా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించి నట్లు చెప్పారు.ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేదని, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలిచి న్యాయం చేసేందుకు కట్టుబడి ఉందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఎలాంటి సమస్య ఉన్నా ప్రజలు నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని సూచించా రు.ఇలాంటి "డయల్ యువర్ఎస్పీ" కార్యక్ర మాలను తరచుగా నిర్వ హించి ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడమే లక్ష్యమని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్య లను నేరుగా పోలీస్ ఉన్న తాధికారుల దృష్టికి తీసుకు రావాలని ఆయన ఆకాంక్షిం చారు.

## దుబ్బాకలో సంచలన చోరీ కేసు ఛేదన..ం

### 63 కేసుల నిందితుడు అరెస్ట్

### 80 తులాల బంగారం, 5.5 కేజీల వెండి స్వాధీనం

400--500 సీసీటీవీ కెమెరాల పరిశీలనతో నిందితుడి జాడ

ఆరు ప్రత్యేక బృందాల కృషితో కేసు ఛేదించిన దుబ్బాక పోలీసులు



లోకల్ గైడ్ దుబ్బాక, జూలై 15: దుబ్బాక పట్టణంలో ఇటీవల సంచలనం సృష్టించిన భారీ చోరీ కేసును పోలీసులు విజయవంతంగా ఛేదించారు. సీపీ రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన ఆరు ప్రత్యేక బృందాలు సుమారు 400--500 సీసీటీవీ కెమెరాల ఫుటేజీని పరిశీలించి నిందితుడిని అదుపులోకి తీసుకున్నాయి.చింత రాజ్‌కుమార్ కుటుంబం తీర్థయాత్రకు వెళ్లిన సమయంలో జూన్ 28 అర్ధరాత్రి ఇంట్లోకి చొరబడి 80 తులాల బంగారం, 5.5 కిలోల వెండి, నగదు, రోల్డ్ గోల్డ్ ఆభరణాలు దొంగిలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై నమోదైన కేసును దర్యాప్తు చేసిన పోలీసులు నిందితుడు చిక్కుడు కృష్ణ అలియాస్ వెంగాలి బిక్షపతి (37) ను దుబ్బాకలో అదుపులోకి తీసుకుని, దొంగిలించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం నిందితుడిపై ఇప్పటికే సిద్ధిపేట, మెదక్, సంగారెడ్డి, కామారెడ్డి, సిరిసిల్ల, కరీంనగర్, మేడ్చల్ జిల్లాల్లో మొత్తం 63 చోరీ కేసులు నమోదయ్యాయి. గతంలో బాన్సువాడ చోరీ కేసులో జైలుకు వెళ్లిన సమయంలో పరిచయమైన జైలు వార్డర్ గోపాల్ పాత్రపై కూడా విచారణ కొనసాగుతున్నట్లు వెల్లడించారు.ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన ఏసీపీలు, సీఐలు, ఎస్ఐలు, సీసీఎస్ బృందం, సిద్ధిపేట డివిజన్ క్రైమ్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ అభినందించారు.ప్రజలు ఇళ్ల వద్ద తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఎక్కువ రోజులు ఇంటికి తాళం వేసి వెళ్లే సందర్భంలో సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్-100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## మెట్ట పంటలు సాగు చేసే రైతులకు ఎకరాకు రూ.8 వేల ప్రోత్సాహకం ఇవ్వాలి.

జిల్లా కలెక్టర్‌కు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం వినతి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్. రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో తక్కువ వర్షపాతం నమోదవుతున్న నేపథ్యంలో వరికి బదులుగా ప్రత్యామ్నాయ మెట్ట పంటలు సాగు చేసే రైతులకు ఎకరాకు రూ.8 వేల ప్రోత్సాహకాన్ని అందించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గురిజ రామచంద్రయ్య డిమాండ్ చేశారు.ఈ మేరకు రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్ కు బుధవారం వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఆశించిన మేర వర్షాలు కురవకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని అన్నారు. పడిన కొద్దిపాటి వర్షాలకు రైతులు పత్తి విత్తనాలు విత్తగా, దాదాపు 30 శాతం విత్తనాలు మొలకెత్తలేదని పేర్కొన్నారు.నకిలీ విత్తనాల సమస్యతో పలుచోట్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.రాష్ట్రంలోని 17 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైందని, వరికి ప్రత్యామ్నాయంగా మెట్ట పంటలు సాగు చేయాలంటే అవసరమైన విత్తనాలు రైతులకు సకాలంలో అందుబాటులో ఉంచాలని కోరారు.భూసారాన్ని పెంపొందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు రైతులకు సాంకేతిక సలహాలు అందించాలని సూచించారు.మెట్ట పంటలన్నింటికీ కనీస మద్దతు ధరను గ్యారెంటీగా అమలు చేయాలని, అవసరమైతే మార్కెట్ జోక్యం నిధులను కేటాయించి రైతులకు గిట్టుబాటు ధరలు అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.భవిష్యత్తులో పంటల మార్పిడి విధానాన్ని రైతులు ధైర్యంగా అమలు చేయాలంటే వరికి బదులుగా మెట్ట పంటలు సాగు చేసే రైతులకు ఎకరాకు రూ.8 వేల ప్రోత్సాహకం ప్రకటించాలని, రైతు అనుకూల నిర్ణయాలు వెంటనే తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మోహినోద్దిన్ ,గౌరవ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు,గీతాపనివారల సంఘం జిల్లా అధ్యక్షులు పబ్బు వీరస్వామి,రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శులు బండమీది వెంకన్న బిళ్ళ కనకయ్య, బొడ్డు వెంకన్న, మందుల పాండు,యూసుఫ్, లెనిన్ తదితరులు ఉన్నారు.

# అత్యాధునిక వ్యాస్కులర్ సర్జరీ తో యువతీకి కొత్త జీవితాన్ని ప్రసాదించిన మలక్ పేట యశోద ఆసుపత్రి వైద్యులు

- మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో మీడియా సమావేశం




మహబూబ్ నగర్ జూలై 15 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్)మలక్‌పేట్‌లోని యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అధునాతన వాస్కులర్ సర్జరీ ద్వారా ఆర్టెరియోవీనస్ మాల్‌ఫార్మేషన్‌ను విజయవంతంగా తొలగించారు. ఈ విషయమై యశోద మలక్ పేట ఆసుపత్రి వేస్కులర్ సర్జన్ డాక్టర్ రంజిత్ కుమార్ మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలులో ఆర్టెరియోవీనస్ నొప్పి లేదా వాపును తరచుగా కండరాల బెణుకుగా లేదా సాధారణ ఆర్థోపెడిక్ సమస్యగా పొరపాటు పడతారు. అయితే, కొంతమంది రోగులలో, ఈ లక్షణాలు మాల్‌ఫార్మేషన్ (ఏూఎవీ) అని పిలువబడే ఒక అరుదైన పుట్టుకతో వచ్చే రక్తనాళాల అసాధారణతను సూచించవచ్చు. ఈ పరిస్థితిలో, సాధారణ కేశనాళికలు లేకుండా ధమనులు మరియు సిరలు అసాధారణంగా అనుసంధానించబడతాయి. దీనివల్ల అధిక రక్త ప్రవాహం, క్రమంగా పెరిగే వాపు, నిరంతర నొప్పి, కణజాల నష్టం కలుగుతాయి. చికిత్స చేయకుండా వదిలేస్తే, రక్తస్రావం, పుండ్లు పడటం మరియు క్రియాత్మక వైకల్యం వంటి తీవ్రమైన సమస్యలకు దారితీస్తుంది. దీర్ఘకాలిక సమస్యలను నివారించడంలో మరియు అవయవ పనితీరును కాపాడటంలో ముందస్తు నిర్ధారణ మరియు సకాలంలో చేసే వాస్కులర్ సర్జరీ కీలక పాత్ర పోషిస్తాయన్నారు.ఒక విశేషమైన కేసులో, ముఖ్యంగా నడిచేటప్పుడు ఎడమ తొడలో తీవ్రమవుతున్న నొప్పి మరియు వాపుతో బాధపడుతున్న మహబూబ్‌నగర్‌కు చెందిన 20 ఏళ్ల జె. శ్రీలతకు మలక్‌పేట్‌లోని యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిపుణులు విజయవంతంగా చికిత్స అందించారు. క్షుణ్ణమైన రక్తనాళాల మూల్యాంకనం, ప్రత్యేక శస్త్రచికిత్స నిర్వహణ అవసరమయ్యే అరుదైన రక్తనాళాల రుగ్మత అయిన 'లెఫ్ట్ థై ఆర్టెరియోవీనస్ మాల్‌ఫార్మేషన్' (ఏూఎవీ)ను నిర్ధారించిందన్నారు.ఈ పరిస్థితి యొక్క సంక్లిష్టతను గుర్తించి, వాస్కులర్ మరియు ప్లాస్టిక్ సర్జరీ బృందాలు సంయుక్తంగా, చుట్టుపక్కల ఉన్న ఆరోగ్యకరమైన కణజాలాలను కాపాడుతూ, అసాధారణ రక్తనాళాల నెట్‌వర్క్‌ను పూర్తిగా తొలగించడానికి అధునాతన అవయవ-సంరక్షణ శస్త్రచికిత్సను ప్రణాళిక చేశాయన్నారు. అనంతరం డా. ఎం. వి. చంద్రమౌళి, కన్సల్టెంట్ ప్లాస్టిక్ సర్జన్, యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలక్‌పేట్ మాట్లాడుతూ"సంక్లిష్టమైన రక్తనాళ లోపాలను తొలగించిన తర్వాత, ఆరోగ్యకరమైన కణజాలాలను కాపాడటంలోనూ, మెరుగైన సౌందర్య మరియు క్రియాత్మక ఫలితాలను సాధించడంలోనూ ప్లాస్టిక్ సర్జికల్ పునర్నిర్మాణం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. కార్యక్రమంలో పిఆర్వోలు వాసు కిరణ్ రెడ్డి, రామాంజనేయులు గౌడ్ పాల్గొన్నారు.

# రైతులు నూతన సాంకేతిక పద్ధతులు పాటించాలి కలెక్టర్



నారాయణపేట జూలై 15:రైతులు నూతన సాంకేతిక పద్ధతులతో వ్యవసాయం చేసి అధిక దిగుబడులు సాధించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక తెలిపారు.కొస్గి మండలం మల్లారెడ్డిపల్లి రైతు వేదిక ముషీఫా లో జిల్లా కలెక్టర్ బుధవారం క్షేత్ర పర్యటన -- పంటల వైవిధ్యీకరణపై రైతులకు అవగాహన, "ప్రాజెక్ట్ కె-100"కు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ సంద ర్భంగా రైతులు ఆధునిక పద్ధతుల్లో సాగు చేస్తున్న మల్చింగ్ విధానంలో వంకాయ, పచ్చిమిర్చి సాగు, స్టేకింగ్ విధానంలో టమాట సాగు, అలాగే పూల సాగు (ఫ్లోరికల్చర్) పొలాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.రైతులు అవలంబిస్తున్న ఆధునిక సాగు విధానాలు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, పంటల నిర్వహణ తీరు పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. వినూత్న వ్యవసాయ పద్ధతులను అనుసరిస్తూ అధిక దిగుబడులు సాధించే దిశగా ముందుకు సాగుతున్న రైతులను అభినందించి, ఇతర రైతులు కూడా ఇలాంటి ఆధునిక సాంకేతికతలను స్వీకరించాలని సూచించారు. అనంతరం ఎల్నినో పరిస్థితులలో ప్రత్యామ్నాయ పంటలు, కరువును తట్టుకునే రకాలు, స్వల్పకాలిక రకాలు సాగు చెయ్యాలని సూచించారు మరియు వర్షపు నీటిని ఆదా చేసుకోవడానికి ఫారం పాండ్స్ తవ్వుకోవాలని సూచించారు.అనంతరం నిర్వహించిన "ప్రాజెక్ట్ కె-100" ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నారాయణపేట సక్రియా నాయక్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, సంప్రదాయ పంటలతో పాటు ఉద్యాన పంటలు, కూరగాయలు, పూల సాగు వంటి పంటల వైవిధ్యీకరణ ద్వారా రైతులు అధిక ఆదాయం పొందవచ్చని వివరించారు.రైతుల ఆదాయాన్ని పెంచేందుకు, స్థిరమైన వ్యవసాయాభివృద్ధికి "ప్రాజెక్ట్ కె-100" ఎంతో దోహదపడుతుందని పేర్కొంటూ, ఈ ప్రాజెక్టు విజయవంతమైన అమలుకు జిల్లా యంత్రాంగం తరఫున పూర్తి సహకారం అందిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఎల్ నినో దృష్టిలో పెట్టుకుని వేయాల్సిన పంటలపై అవగాహన కల్పించాలన్నారు. పంటల సాగు పై రైతులకు అవసరమైన డాక్యుమెంటేషన్ చేయాలన్నారు. తాను కూడా రైతు కుటుంబం నుండే వచ్చానని గతంలో వండే పంటలు నేడు పండించలేకపోతున్నారని అన్నారు.అలాగే ఈ కార్యక్రమంలో కూరగాయల విత్తనాలు, పత్తి విత్తనాలు రైతులకు అందచేశారు.ఈ కార్యక్రమంలో వార్త విజయ్ కుమార్ గ్రంథాలయ చైర్మన్ రఘువర్ధన్ రెడ్డి ఏ డీ ఏ రామ కృష్ణ , తహసీల్దార్ శ్రీనివాసులు , ఎంపిడిఓ శ్రీధర్ , హార్టికల్చర్ అధికారి హర్ష వర్ధన్ రెడ్డి , కొస్గి డివిజన్ పరిధిలోని మండల వ్యవసాయ అధికారులు (ఎం ఏ ఓ లు) రేష్మ రెడ్డి , రమేష్ , ప్రవీణ్ కుమార్ , వ్యవసాయ విస్తరణ అధికారులు , ఉద్యాన శాఖ అధికారులు మరియు సిబ్బంది, వివిధ గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్స్, రైతు సోదరులు పాల్గొన్నారు.అలాగే కోస్గి, మద్దూర్, కొత్తపల్లి, గుండుమల్ మండలాలకు చెందిన సుమారు 120 మంది రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని పంటల వైవిధ్యీకరణ, ఆధునిక సాగు పద్ధతులు మరియు ప్రాజెక్ట్ కే 100 ద్వారా లభించే ప్రయోజనాలపై అవగాహన పొందారు.

# తిప్రాస్ పల్లి గ్రామంలో చట్టాలపై అవగాహన



నారాయణపేట జూలై 15:నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఉట్కూర్ మండలం తిప్రాస్ పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో వ్యవసాయ అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. లక్ష్మీపతి గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించాలని భూసార పరీక్షల వల్ల నేలలో ఏ పోషకాలు ఉన్నాయో తెలుసుకుని ఆదే ఎరువు వాడితే దిగుబడి పెరుగుతుంది అని, భర్తు కూడా తగ్గుతుంది అని, ఎరువులు, విత్తనాలు కొనేటప్పుడు బిల్లు తీసుకోవాలి ఏమైనా సమస్య వస్తే బిల్లు ఆధారంగా ఫిర్యాదు చేయడానికి ఉపయోగపడుతుంది అని సూచించారు. ఈ సందర్భంగా నల్సా ఆధ్వర్యంలో అమలవుతున్న అన్ని పథకాల మీద అవగాహన కలిపించారు. బాలల న్యాయ సేవల పథకం, మానసిక వైకల్యుల న్యాయ పథకం, వృద్ధుల న్యాయ సహాయ పథకం, పేద పిల్లల విద్యా పథకం, మహిళల రక్షణ పథకం, జైలు పునరావాస పథకం, వ్యసనాల నుండి విముక్తి పథకం, మహిళల అవగాహన పథకం, హక్కులు-విధుల అవగాహన, బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థ, పోక్సో చట్టం గురించి, 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ ,డ్రగ్స్ తీసుకోవడం వల్ల జరిగే అనర్థాల మరియు పలు చట్టాల మీద అవగాహన కలిపించారు. ఉచిత న్యాయ సహాయం కోసం 15100 గురించి వివరించారు. ఈ శిబిరంలో ఏ.ఈ.ఓ ప్రశాంతి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మహాధర్నాకు తరలిన సిపిఎం నాయకులు



నారాయణపేట జూలై 15:మాగనూరు మండలం నుండి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ దగ్గర జరిగే నిరుద్యోగ మహా ధర్నాకు తరలి వెళ్లారు . కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ మక్తల్ ఏరియా కార్యదర్శి పుంజనూర్ ఆంజనేయులు మాట్లాడుతూ నిరుద్యోగ లకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జాబ్ క్యాలెండర్ ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని, నిరుద్యోగ భృతి నెలకు 5000 రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి 12 సంవత్సరాలు అవుతున్నా దాదాపుగా 12 కోట్ల ఉద్యోగాలు దేశవ్యాప్తంగా ఇవ్వాల్సిన అవసరం ఉన్న లక్ష ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు ,రాష్ట్రంలో ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మేము అధికారంలోకి వస్తే నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తాం జాబు క్యాలెండర్, నిరుద్యోగ భృతి ప్రతి సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నేటికీ మూడుసంవత్సరాలుగడిచిన ఉద్యోగాలు ఇవ్వని పరిస్థితి ఉందని తక్షణమే వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు భరత్ కుమార్,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కే.నరసింహ,సాకేత్ రాజేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు నయీమ్,అఫ్రోజ్,మారెప్ప, తదితరులు పాల్గొన్నారు.

# పేట జిల్లాను కరవు ప్రాంతంగా ప్రకటించాలి టి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్



నారాయణపేట జూలై 15:ఎల్నినో కారణంగా వర్షాలు కురియక నారాయణపేట జిల్లాలో పంటలు ఎండిపోయాయని రైతులను ఆదుకోవడం కోసం జిల్లాను కరవు ప్రాంతంగా ప్రకటించాలని టి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు గాలిపొల్ శ్రీనివాస్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం బాపన్‌పల్లి గ్రామంలో ఎండిపోయిన పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో తగినంత వర్షపాతం లేకపోవడంతో పంటలు పూర్తిగా ఎండిపోయి రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రైతులు పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలు చేతికిరాక తీవ్ర నిరాశలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే నారాయణపేట జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి, జిల్లా వ్యాప్తంగా పంట నష్టాన్ని శాస్త్రీయంగా అంచనా వ...

# వీరన్నపల్లిలో గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన

రూ.20 లక్షలతో నూతన భవనం నిర్మాణం -- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లు, లోకల్ గైడ్ జూలై 15 రంగారెడ్డి జిల్లాతలకొండపల్లి మండలం వీరన్నపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ భవన నిర్మాణం కోసం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల నుండి రూ.5 లక్షలు, హెచ్ఎండీఏ నిధుల నుంచి రూ.15 లక్షలు, మొత్తం రూ.20 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గ్రామపంచాయతీ భవనం నిర్మాణంతో ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామ్ లక్ష్మణ్, ఉపసర్పంచ్ రాఘవేందర్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి రఘురాములు, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, కర్నాల్ సర్పంచ్ లిక్షపతి, మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, శ్రీశైలం, రాజు, మాజీ ఎంపీటీసీ రమేష్, ఉపసర్పంచ్ యాదిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, కాంగ్రెస్ నాయకులు రేణు రెడ్డి, దేవేద్, తిరుపతయ్య, నరసింహారెడ్డి, రాజేందర్ నాయక్తో పాటు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సర్ దరఖాస్తు ఫారం అందజేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం/మంచాల జూలై 15( లోకల్ గైడ్ )ఆరుట్ల గ్రామంలో కేంద్ర రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన ఓటర్ సవరణ, ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి తెలియజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.దరఖాస్తు ఫారం ఇవ్వని ఓటర్లు గ్రామపంచాయతీ ఆవరణలో ఇవ్వవలసిందిగా కోరారు, రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన మార్గదర్శకాలు పాటిస్తూ అధికారులు ప్రజలకు వివరించి వారి వద్ద నుంచి ఎస్ ఐ ఆర్ అప్లికేషన్ ఫారం ను తీసుకోవాలని, దివ్యాంగులకు చెందిన ఎస్ ఐ ఆర్ ఫారంలను బిఎల్వోలు నేరుగా ఇంటి వద్దకు వెళ్లి స్వీకరించండి అని సలహా ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ రాజు ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ ఏ యాదయ్య,మాజీ ఎంపిటిసి ఎల్ శ్రీకాంత్, నాయకులు గుర్రిమల్ల చంద్రయ్య, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు బి కృష్ణ కె బాబు, కె బుగ్గ రాములు, సిహెచ్ శ్రీశైలం, సిహెచ్ శేఖర్, చీమర్ల క్రాంతి కుమార్, ఎం.డి అష్రఫ్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రమణమూర్తిపై దాడిని ఖండించిన జై భారత్ ఎస్సీ పోరాట వేదిక.

- నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్.
- జిల్లా ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్.



లోకల్ గైడ్/బంట్వారం: విజయ విహారం రమణమూర్తిపై జరిగిన దాడిని జై భారత్ ఎస్సీ పోరాట వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్ తీవ్రంగా ఖండించారు. వాస్తవాలను నిర్భయంగా మాట్లాడే వ్యక్తులపై మతోన్మాద దాడులు జరగడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని ఆయన పేర్కొన్నారు. భిన్నాభిప్రాయాలను హింసతో అణిచివేయాలని ప్రయత్నించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని, ప్రతి పౌరుడికి తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తీకరించే హక్కు ఉందని అన్నారు. ఆ హక్కును కాలరాసే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. దాడికి పాల్పడిన నిందితులను వెంటనే గుర్తించి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను డిమాండ్ చేశారు. అలాగే భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని కోరారు. వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చే వ్యక్తులకు ప్రభుత్వం తగిన భద్రత కల్పించాలని, దాడికి గురైన విజయ విహారం రమణమూర్తికి పూర్తి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సంపత్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి: బీఆర్ఎస్ నాయకుల డిమాండ్

రూ.33 కోట్ల బిల్లులు విడుదల చేయకపోతే లబ్ధిదారులతో కలిసి నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరిక



లోకల్ గైడ్ సిద్దిపేట, జూలై 15:ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను నమ్మి ఇళ్ల నిర్మాణం చేపట్టిన లబ్ధిదారులకు ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని బీఆర్ఎస్ నాయకులు పాల సాయిరాం, ఎడ్ల సోమిరెడ్డి, కోల రమేష్, సారయ్య, పాపయ్య, మోహిజ్ డిమాండ్ చేశారు. సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల అవసరాలను, ఆశలను రాజకీయాలకు ఉపయోగించుకుంటోందని ఆరోపించారు. జిల్లాలో 11,834 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, 2,076 మంది ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్నప్పటికీ బిల్లులు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్లకు ఎన్నో హామీలు ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లబ్ధిదారుల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఫైనల్ బిల్లులు విడుదల కాకముందే స్థానిక కాంగ్రెస్ నాయకులు గృహప్రవేశాలు నిర్వహించడం సరికాదని, ముందుగా పెండింగ్ బిల్లులు విడుదల చేసి "బిల్లుల మంజూరు పండుగ" జరుపుకోవాలని సూచించారు.ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న రూ.33 కోట్ల బిల్లులను వెంటనే విడుదల చేయాలని, చిన్నచిన్న సాంకేతిక కారణాలు చూపి బిల్లులు నిలిపివేయడం పేదల పట్ల అన్యాయమని అన్నారు. అలాగే గత ప్రభుత్వ హయాంలో గృహలక్ష్మి పథకం కింద ఇళ్లు మంజూరైన లబ్ధిదారులకూ బకాయి బిల్లులు చెల్లించాలని కోరారు.స్థానిక కాంగ్రెస్ నాయకుల ప్రచార ప్రకటనలు మానుకుని గ్రామాల్లో పర్యటిస్తే లబ్ధిదారుల ఇబ్బందులు అర్థమవుతాయని పేర్కొన్నారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, హౌసింగ్ మంత్రి వెంటనే జోక్యం చేసుకుని అందరికీ బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయకపోతే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి త్వరలోనే నిరాహార దీక్ష చేపడతామని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు.

# బజాజ్ ఎలక్ట్రానిక్స్‌లో సోనీ నూతన టీవీ బ్రావియా ట్రూ ఆర్‌జీబీ టీవీ శ్రేణి ఆవిష్కరణ




కుత్బుల్లాపూర్ జూలై 15 (లోకల్ గైడ్ ప్రతినిధి)సోనీ ఇండియా, బజాజ్ ఎలక్ట్రానిక్స్ భాగస్వామ్యంతో తన అత్యాధునిక బ్రావియా ట్రూ ఆర్‌జీబీ టీవీ శ్రేణిని హైదరాబాద్‌లోని బజాజ్ ఎలక్ట్రానిక్స్, పంజాగుట్ట షోరూమ్‌లో ఘనంగాఆవిష్కరించింది.ఈకార్యక్రమంలో ప్రముఖ తెలుగు సినీ నటి ఈషా రెబ్బా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ ఆవిష్కరణ ద్వారా అత్యాధునిక టెలివిజన్‌సాంకేతికతనువినియోగదారులకు అందించాలనే సోనీ ఇండియా నిబద్ధత మరోసారి ప్రతిఫలించింది.ఈ కార్యక్రమంలో సోనీ ఇండియా హైదరాబాద్ జనరల్ మేనేజర్ ఓ బ్రాంచ్ హెడ్ శ్రీ సంతోష్, సోనీ ఇండియా రిటైల్ బిజినెస్ ట్రైనింగ్ ఓ బ్రెడ్ మార్కెటింగ్ హెడ్ శ్రీ సువదూర్ ముఖర్జీ, సోనీ ఇండియా నేషనల్ హెడ్ -- ట్రైనింగ్ శ్రీమతి వినీతా చౌదరి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా సోనీ యొక్క విప్లవాత్మక ట్రూ ఆర్‌జీబీ టెక్నాలజీ ప్రత్యక్ష ప్రదర్శన నిలిచింది. ఈ సాంకేతికత ద్వారా రంగులను అత్యంత సహజంగా, కచ్చితత్వంతో పునరుత్పత్తి చేయడంతో పాటు, కంటెంట్ సృష్టికర్త ఉద్దేశించిన అసలు దృశ్య అనుభూతిని ప్రేక్షకులకు అందించేలా రూపొందించారు. ఈ సందర్భంగా హాజరైన వారు అద్భుతమైన రంగుల స్పష్టత, మెరుగైన కాంట్రాస్ట్, అత్యున్నత చిత్ర నాణ్యతను ప్రత్యక్షంగా వీక్షించి ప్రశంసించారు.

# హుస్నాబాద్ లో శాతవాహన ఇంజనీరింగ్ విద్యార్థులకు తాత్కాలిక వసతి:కలెక్టర్

శాశ్వత భవనం పూర్తయ్యే వరకు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు



లోకల్ గైడ్ సిద్దిపేట, జూలై 15: హుస్నాబాద్ శాతవాహన ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు శాశ్వత భవనం పూర్తయ్యే వరకు తాత్కాలిక వసతి గృహాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు.బుధవారం హుస్నాబాద్ పట్టణంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాల, టీటీసీ భవనం, పెద్దమ్మ కులాల బాలికల వసతి గృహాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత విద్యా సంవత్సరంలో కౌన్సెలింగ్ ద్వారా కొత్తగా చేరే విద్యార్థులతో పాటు రెండో సంవత్సరం విద్యార్థులకు కూడా తాత్కాలిక వసతి కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల ప్రాంగణంలోని రెండు గదులను విద్యార్థినుల వసతికి సిద్ధం చేస్తున్నామని, టీటీసీ భవనంలో ఇప్పటికే బాలుర వసతి ఏర్పాటు చేశామని చెప్పారు. కొత్తగా చేరే విద్యార్థులు అవసరమైన పడకలు, ఇతర సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు.పెద్దమ్మ కులాల బాలికల వసతి గృహంలో ఉంటున్న ఇంజనీరింగ్ విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నామని తెలిపారు. శాశ్వత ఇంజనీరింగ్ కళాశాల భవనం నిర్మాణం పూర్తయ్యే వరకు వసతి, మరుగుదొడ్లు, భోజనం తదితర అన్ని సౌకర్యాలు కల్పించాలని శాతవాహన ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యంతో సమన్వయం చేసుకుని అందిస్తామని స్పష్టం చేశారు.ఈ పరిశీలనలో ఆర్డీఓ రామ్మూర్తి, తహసీల్దార్, శాతవాహన ఇంజనీరింగ్ కళాశాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బండారి మారుతిపై జారీ చేసిన పీడీ ఉత్తర్వులకు రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూలై 15 (లోకల్ గైడ్ తెలంగాణ)ప్రివెన్షన్ ఆఫ్ బ్లాక్ మార్కెటింగ్ అండ్ మెయింటెనెన్స్ ఆఫ్ సప్లై ఆఫ్ ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్--1980 ప్రకారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బండారి మారుతి (తండ్రి: మల్లయ్య) పై జారీ చేసిన నిరోధాత్మక నిర్బంధ (పీడీ) ఉత్తర్వులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది.ఈ మేరకు సాధారణ పరిపాలన (ప్రత్యేక శాంతిభద్రతలు) శాఖ జి.ఓ.ఆర్‌టి. నెం.1013, తేదీ: 13-07-2026 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది.రామగుండం పోలీస్ కమిషనర్ 06-07-2026న జారీ చేసిన పీడీ ఉత్తర్వులను చట్టబద్ధంగా పరిశీలించిన అనంతరం ప్రభుత్వం వాటికి అధికారికంగా ఆమోదం తెలిపింది. దీంతో బండారి మారుతిపై అమలులో ఉన్న నిరోధాత్మక నిర్బంధ ఉత్తర్వులు కొనసాగనున్నాయని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిజమైన లబ్ధిదారులకు,పేద ప్రజలకు చేరేలా చూడడం,ప్రజల ప్రయోజనాలను పరిరక్షించడం, ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడడం పోలీస్ శాఖ బాధ్యత అని అన్నారు.ప్రభుత్వ విధానాలను విరుద్ధంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ వనరులను అక్రమంగా మళ్లించడం, నిత్యావసర వస్తువులను బ్లాక్ మార్కెటింగ్ చేయడం, ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించడం, ప్రజలను ఇబ్బందులకు గురిచేసే ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలనైనా ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా అక్రమ కార్యకలాపాల్లో ప్రమేయం ఉన్న వారందరినీ గుర్తించి, చట్ట పరిధిలో అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే పీడీ చట్టాన్ని కూడా అమలు చేస్తామని తెలిపారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నకిలీ విత్తనాల అక్రమాలపై కఠిన చర్యల్లో భాగంగా ఇప్పటికే పీడీ చట్టాన్ని అమలు చేశామనిపేర్కొన్నారు.ప్రభుత్వ విధానాలకు విరుద్ధంగా వ్యవహరించి పేద ప్రజల హక్కులకు భంగం కలిగించే, ప్రజల సంక్షేమాన్ని దెబ్బతీసే,ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే,అక్రమ లాభాల కోసం చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, ముఠాలు, వ్యాపారులు ఎంతటి వారైనా ఉపేక్షించబోమని, వారిపై చట్టపరమైన కఠిన చర్యలు నిరంతరం కొనసాగుతాయని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## రంగనాయక సాగర్‌లోకి వెంటనే నీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలి: దర్గపల్లి గ్రామస్థుల విజ్ఞప్తి

కాళేశ్వరం పంపులు ప్రారంభించి చెక్‌డ్యామ్‌లు నింపాలని డిమాండ్ -- సాగునీరు లేక రైతులు ఆందోళన



లోకల్ గైడ్ సిద్దిపేట, జూలై 15:కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రంగనాయక సాగర్‌లోకి వెంటనే నీటిని విడుదల చేసి, దర్గపల్లి వాగు పరిధిలోని చెక్‌డ్యామ్‌లను నింపి రైతులకు సాగునీరు అందించాలని దర్గపల్లి గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని కోరారు. రెండు నెలలుగా సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పంటలు సాగు చేసే పరిస్థితి లేక ఆందోళన చెందుతున్నట్లు తెలిపారు.కాళేశ్వరం పంపులను వెంటనే ప్రారంభించి రంగనాయక సాగర్‌కు నీటిని విడుదల చేస్తే చెక్‌డ్యామ్‌లు నిండడంతో పాటు భూగర్భ జలాలు పెరిగి రైతులకు సాగునీటి సమస్యకు పరిష్కారం లభిస్తుందని గ్రామస్థులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా దర్గపల్లి సర్పంచ్ పెంబర్ల శైలజ రమేష్ మాట్లాడుతూ, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో రైతులకు అవసరమైన సమయంలో సాగునీరు విడుదల చేయడం, సరిపడా యూరియా అందించడం, రైతు బంధు వంటి పథకాల ద్వారా పెట్టుబడి సహాయం అందించి రైతులకు అండగా నిలిచిన విషయాన్ని గుర్తు చేశారు.ప్రస్తుత ప్రభుత్వం కూడా రైతుల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని కాళేశ్వరం పంపులను వెంటనే ప్రారంభించి, రంగనాయక సాగర్‌లోకి నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎక్మో (ఈసీమో ) విధానంతో ఊపిరితిత్తుల చికిత్సలో సరికొత్త విప్లవం!

**చివరిదశ ఊపిరితిత్తుల వైఫల్యానికి అత్యంత అధునాతన వైద్యం అందుబాటులోకి**

**యశోద హాస్పిటల్స్ పల్మనాలజిస్ట్ డాక్టర్ తపస్వి కృష్ణ వెల్లడి**




ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం : యశోద మెడికల్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ కన్సల్టెంట్ ట్రాన్స్‌ప్లాంట్ పల్మనాలజిస్ట్ డాక్టర్ తపస్వి కృష్ణ కాత్రగడ్డ మాట్లాడుతూ తీవ్రమైన శ్వాసకోశ సమస్యలతో , ఊపిరితిత్తులు పూర్తిగా దెబ్బతిని ప్రాణాపాయ స్థితికి చేరుకునే రోగులను కాపాడటంలో 'ఎక్మో' ( కృత్రిమ గుండె – ఊపిరితిత్తుల పరికరం ) విధానం ఒక సంజీవనిలా మారుతోందని తెలిపారు . ఈ అత్యంత సంక్లిష్టమైన వైద్య విధానం (ఈసీమో సపోర్ట్ విత్ లంగ్ ట్రాన్స్‌ప్లాంటేషన్ ) యొక్క విశిష్టతను మరియు మౌలిక సదుపాయాల వివరాలను వెల్లడించారు . ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాల్లోని రోగులకు అంతర్జాతీయ స్థాయి క్రిటికల్ కేర్ వైద్య సదుపాయాలు ఏ విధంగా అందుబాటులోకి వచ్చాయో వివరించడానికి , చివరి దశ ఊపిరితిత్తుల వ్యాధిగ్రస్తుల్లో భరోసా నింపడానికి ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు . ప్రాణం నిలిపే 'ఎక్మో' (కృత్రిమ శ్వాస వ్యవస్థ) విధానం చివరి దశ 'ఇంటర్‌స్టీషియల్ లంగ్ డిసీజ్' (ఇలడ్ ) లేదా శ్వాసకోశ వైఫల్యం వల్ల ఊపిరితిత్తులు రక్తానికి ఆక్సిజన్‌ను అందించే సామర్థ్యాన్ని పూర్తిగా కోల్పోయినప్పుడు ఈ 'వెనో – వీనస్ ఎక్మో' (ఎకమో ) లైఫ్ సపోర్ట్ విధానాన్ని ఉపయోగిస్తామని అన్నారు . ఈ విధానంలో అత్యాధునిక యంత్రం శరీరం వెలుపల ఉంటూ కృత్రిమ ఊపిరితిత్తుల వ్యవస్థలా పనిచేస్తుంది . ఇది శరీరం నుండి ఆక్సిజన్ లేని చెడు రక్తాన్ని గ్రహించి దానికి పూర్తి ఆక్సిజన్‌ను అందించి కార్బన్ డయాక్సైడ్‌ను తొలగించి మళ్లీ శరీరంలోకి పంపుతుంది . ఊపిరితిత్తుల మార్పిడి అవసరమైన రోగులకు , దాత దొరికేవరకు (బ్రిడ్జి ట్రాన్స్‌ప్లంట్ ) ప్రాణాలను నిలిపి ఉంచడానికి ఈ సాంకేతిక విధానం అత్యంత కీలకమైనదని డాక్టర్ తపస్వి వివరించారు . సెకన్ల సమన్వయంతో సాగే అవయవ మార్పిడి ఈ ఎక్మో విధానంలో ఉన్న రోగులకు ఊపిరితిత్తుల మార్పిడి (డబల్ లంగ్ ట్రాన్స్‌ప్లంట్ ) చేయడం వైద్యశాస్త్రంలోనే అత్యంత సంక్లిష్టమైన ప్రక్రియ . రక్తం గడ్డకట్టడం , అధిక రక్తస్రావం వంటి తీవ్రమైన సాంకేతిక ప్రమాదాలను అధిగమిస్తూ.. గుండె – ఊపిరితిత్తుల నిపుణులు , అనస్థీషియా వైద్యులు , ఐసీయూ నర్సింగ్ బృందం సెకన్ల సమన్వయంతో వ్యవహరించి ఈ సుదీర్ఘ శస్త్రచికిత్స ప్రక్రియను విజయవంతం చేయాల్సి ఉంటుందని , ఊపిరితిత్తుల వ్యాధి చివరి దశకు చేరినంత మాత్రాన ఆశలు వదులుకోవాల్సిన అవసరం లేదని , ఎక్మో వంటి అధునాతన మౌలిక సదుపాయాలతో కూడిన వైద్య విధానం ద్వారా ప్రాణాలు నిలపడం సాధ్యమేనని స్పష్టం చేశారు . విజయవంతమైన రికవరీ విధానం శస్త్రచికిత్స అనంతరం అందించే ప్రత్యేక అంతర్జాతీయ క్రిటికల్ కేర్ ప్రోటోకాల్స్ ద్వారా రోగులను ఎక్మో యంత్రం మరియు వెంటిలేటర్ల నుండి సురక్షితంగా తొలగించి , కొత్త ఊపిరితిత్తులతో స్వయంగా శ్వాస తీసుకునేలా చేస్తామని. ఆ తర్వాత క్రియాశీల శారీరక వ్యాయామాల ప్రక్రియ (రిహాబిలిటేషన్) ద్వారా రోగులు సాధారణ జీవితాన్ని గడిపేలా ఈ చికిత్సా విధానం తోడ్పడుతుందని డాక్టర్ తపస్వి వివరించారు . ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్ సీనియర్ మేనేజర్ పరమేష్ , అసిస్టెంట్ మేనేజర్ బాలకృష్ణ పాల్గొన్నారు .

## ఎస్ఐఆర్ కేంద్రాల పరిశీలనతో పాటు రైతు సమస్యలపై బీఆర్ఎస్ ఆందోళన

ఓటరు నమోదు నిర్లక్ష్యం చేయొద్దని సూచన -- సాగునీరు, సీఎం వ్యాఖ్యలపై ప్రభుత్వాన్ని నిలదీసిన బీఆర్ఎస్ నేతలు



లోకల్ గైడ్ సిద్దిపేట, జూలై 15:మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కేంద్రాలను బీఆర్ఎస్ నాయకులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్ఓలు, బీఎల్ఏలు ఓటరు నమోదు ప్రక్రియను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయకుండా, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు సహకారంతో హోటల్ నిర్వహణ ద్వారా జీవనోపాధి పొందుతున్న ఓ కుటుంబానికి ఏర్పాటు చేసిన టీ స్టాల్‌ను బీఆర్ఎస్ నాయకులు ప్రారంభించారు.మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సకాలంలో సాగునీరు అందించడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడుతున్న కరువు పరిస్థితులను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవడం లేదని విమర్శించారు. కన్నెపల్లి నుంచి ప్రాజెక్టులకు వెంటనే నీటిని విడుదల చేసి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు."ఎద్దేడ్చిన ఎవసం -- రైతేడ్చిన రాజ్యం బాగుపడిన చరిత్ర లేదు" అనే సామెతను ప్రస్తావిస్తూ, రైతు సంక్షేమాన్ని విస్మరించిన ఏ ప్రభుత్వానికీ ప్రజల మద్దతు లభించదని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏలేటి రాధాకృష్ణ శర్మ, మాజీ ఎంపీపీ కూర మాణిక్యరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాముని శ్రీనివాస్ పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసినట్లు ప్రచారంలో ఉన్న హింసాత్మక వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. హింసను ప్రేరేపించే వ్యాఖ్యలపై పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం మండలంలోని అల్లీపూర్, రామునిపట్ల గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏలేటి రాధాకృష్ణ శర్మ, మాజీ ఎంపీపీ కూర మాణిక్యరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాముని శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ ములకల కనకరాజు, కాముని ఉమేష్ చంద్ర, జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, కొండం రవీందర్ రెడ్డి, మేడికాయల వెంకటేశం, కీసరి పాపయ్య, మోసర్ల మధుసూదన్ రెడ్డి, కాల్వ ఎల్లం, కిస్టాపూర్ సర్పంచ్ రాజిరెడ్డి, రేగుల దేవయ్య, నముండ్ల హరీష్, గడ్డం రాజేశం, బండిపల్లి రాజవ్వ, కామ శ్రీనివాస్, వనాకర్ రెడ్డి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రూ. 2 కోట్ల 80 లక్షల తో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే నాయిని..

**బాలసముద్రం, అడ్వొకేట్స్ కాలనీ, ప్రశాంత్‌నగర్‌లో రోడ్లు, డ్రైనేజీల అభివృద్ధికి శంకుస్థాపన..**

**రెండున్నరేళ్లలో వరంగల్‌కు పదేళ్ల కంటే ఎక్కువ అభివృద్ధి..**



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై15(లోకల్ గైడ్ న్యూస్):మామునూరు విమానాశ్రయం కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం.ప్రతిపక్షాలు అభివృద్ధిని అడ్డుకోవడం మానేసి సహకరించాలి: ఎమ్మెల్యే నాయిని వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతున్నాయని, ప్రజలకు ఇచ్చిన హామీలను నిర్ణీత గడువులో పూర్తి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం 30వ డివిజన్ పరిధిలోని బాలసముద్రం, అడ్వొకేట్స్ కాలనీతో పాటు 61వ డివిజన్ పరిధిలోని ప్రశాంత్‌నగర్ రోడ్ నంబర్--4లో సుమారు రూ.2 కోట్ల 80 లక్షల వ్యయంతో అంతర్గత సీసీ రోడ్లు, మురికి కాలువలు, డ్రైనేజీలు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ప్రతి అభివృద్ధి పనికి నిర్దిష్ట గడువు నిర్ణయించి వాటిని పూర్తి చేసే విధంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. వర్షాకాలానికి ముందే అత్యధిక పనులను పూర్తి చేయడానికి అధికారులు, కాంట్రాక్టర్లతో సమన్వయం చేస్తున్నామని, మిగిలిన పనులను కూడా త్వరలో పూర్తి చేస్తామని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్లలో వరంగల్ జిల్లాకు గత పదేళ్లలో ఎన్నడూ రాని స్థాయిలో నిధులు, అభివృద్ధి కార్యక్రమాలు వచ్చాయని ఆయన పేర్కొన్నారు. మామునూరు విమానాశ్రయం, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, మాడవీధుల అభివృద్ధి, కాళోజీ కళాక్షేత్రం, ఖాజీపేట బస్‌స్టాండ్ అభివృద్ధి, ఆసుపత్రుల విస్తరణ వంటి అనేక కీలక ప్రాజెక్టులు కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.మామునూరు విమానాశ్రయం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చొరవ చారిత్రాత్మకమని ఎమ్మెల్యే అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో రూ.300 కోట్లు కేటాయించి భూసేకరణ పూర్తి చేయడం వల్లే కేంద్ర ప్రభుత్వం నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేసిందన్నారు. దేశంలోనే కేంద్రం కోరిన వెంటనే భూసేకరణ పూర్తి చేసి విమానాశ్రయ నిర్మాణానికి సిద్ధం చేసిన అరుదైన ప్రాజెక్టుల్లో వరంగల్ ఒకటిగా నిలిచిందని తెలిపారు. గత ప్రభుత్వం భూసేకరణ విషయంలో పూర్తిగా నిర్లక్ష్యం వహించిందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్వయంగా పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు.పదేళ్లపాటు కేంద్రంలో అధికారంలో ఉండి, రాష్ట్రంలో బీఆర్ఎస్‌తో కలిసి పనిచేసిన బీజేపీ నాయకులు అప్పట్లో వరంగల్‌కు విమానాశ్రయం ఎందుకు తీసుకురాలేకపోయారని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ పూర్తి చేసి ప్రాజెక్టును ముందుకు తీసుకువస్తే దానిని తమ ఘనతగా చెప్పుకోవడం హాస్యాస్పదమని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలనే చిత్తశుద్ధి, జవాబుదారీతనం ఉంటే ఇలాంటి పరిస్థితి వచ్చేదే కాదన్నారు.నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రతి గల్లీలో అభివృద్ధి కనిపించేలా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు.ప్రభుత్వం చేపడుతున్న ప్రతి అభివృద్ధి పనిపై ప్రతిపక్షాలు ఆధారాలు లేని ఆరోపణలు చేయడం దురదృష్టకరమని ఎమ్మెల్యే అన్నారు. ఇటీవల నిర్వహించిన భూ వేలం విషయంలో భారీ అవినీతి జరిగిందంటూ ప్రచారం చేసిన నాయకులు, వేలం పూర్తయ్యాక ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నిరాధార ఆరోపణలతో అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నాలు మానుకుని, వరంగల్ అభివృద్ధికి సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## నేర నియంత్రణకు మిర్యాలగూడ పట్టణంలో తెల్లవారుజామున విస్తృత తనిఖీలు.

నంబర్ ప్లేట్ లేని 11 ద్విచక్ర వాహనాలు, సరైన పత్రాలు లేని 27 వాహనాలు సహా మొత్తం 38 వాహనాలు సీజ్.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ డైడ్.జిల్లాలో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, అనుమానాస్పద వ్యక్తులు , వాహనాలపై నిఘా పెంచేందుకు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు మిర్యాలగూడ పట్టణంలో బుధవారం తెల్లవారుజామున విస్తృత వాహన తనిఖీలు నిర్వహించారు.మిర్యాలగూడ ఇంచార్జ్ డీఎస్పీ రవి పర్యవేక్షణలో 1 టౌన్ సీఐ నాగభూషణ్,2 టౌన్ సీఐ సోమ నర్సయ్య,రూరల్ సీఐ పి.ఎన్.డి ప్రసాద్,ముగ్గురు సీఐల ఆధ్వర్యంలో 8 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పట్టణంలోని ప్రధాన కూడళ్లు, జాతీయ రహదారి మార్గాలు, ప్రవేశ-నిష్క్రమణ ప్రాంతాలు, రద్దీ కూడళ్లు ,అనుమానాస్పద ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో వాహనాల రిజిస్ట్రేషన్, నంబర్ ప్లేట్లు, డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (ఆర్‌సీ), ఇతర సంబంధిత పత్రాలను పరిశీలించారు.నిబంధనలకు విరుద్ధంగా సంచరిస్తున్న నంబర్ ప్లేట్ లేని 11 ద్విచక్ర వాహనాలు,సరైన పత్రాలు లేని 27 వాహనాలు సహా మొత్తం 38 వాహనాలను సీజ్ చేశారు. సంబంధిత వాహన యజమానులపై మోటారు వాహనాల చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టారు.అదేవిధంగా అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను ప్రశ్నించి వారి వివరాలను సేకరించారు. రాత్రి వేళల్లో నేరాలకు పాల్పడే అవకాశం ఉన్న వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచడంతో పాటు పాత నేరస్థుల కార్యకలాపాలపై కూడా పోలీసులు ఆరా తీశారు.ఈ సందర్భంగా డీఎస్పీ రవి మాట్లాడుతూ, నేర నియంత్రణ, ప్రజల భద్రత మరియు శాంతిభద్రతల పరిరక్షణే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. చట్టాలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనదారులు తప్పనిసరిగా సరైన నంబర్ ప్లేట్, రిజిస్ట్రేషన్, బీమా, డ్రైవింగ్ లైసెన్స్ తదితర పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు.మిర్యాలగూడ పట్టణంలో నేర నియంత్రణ లక్ష్యంగా ఇలాంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరంగా కొనసాగుతాయని డీఎస్పీ స్పష్టం చేశారు. ప్రజలు పోలీసులకు సహకరించి అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలపై వెంటనే సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## ఓటు చోరి నిరోధించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి..

బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఓటు చోరి నిరోధించడానికి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతంగా కొనసాగించాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు.బెల్లంపల్లి పట్టణంలోని 3,4,17వ వార్డులకు చెందిన రవీంద్ర నగర్,అంబేద్కర్ నగర్ చౌరస్తాలో ఎస్ఐఆర్ ప్రక్రియ అవగాహన సదస్సుకు ఎమ్మెల్యే హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై ప్రజలకు అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు.ఓటు అనేది కేవలం ఒక హక్కు మాత్రమే కాదని,ప్రజాస్వామ్యాన్ని బలపరిచే అత్యంత విలువైన బాధ్యత అని అన్నారు.మీ పేరు ఓటరు జాబితాలో సరిగా ఉండటం చాలా ముఖ్యం అని,అందుకే ఎన్నికల సంఘం చేపట్టే ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.మీ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా తనిఖీ చేసుకోవాలని,అవసరమైతే నిర్ణీత గడువులోపు అవసరమైన పత్రాలతో దరఖాస్తు చేయాలని,మీ వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే బిఎల్ఓ,బిఎల్ఏ ల ద్వారా సరిచేయించుకోవాలని సూచించారు.ఓటు అనేది అమ్ముకునే వస్తువు కాదని,వదులుకునే హక్కు కాదని,అది మన కుటుంబ భవిష్యత్తు,మన గ్రామం,మన పట్టణం,మన రాష్ట్రం,మన దేశం కోసం మంచి దిశగా మనం చేసే నిర్ణయం అని పేర్కొన్నారు.ప్రతి అర్హుడైన పౌరుడు తన ఓటు హక్కును కాపాడుకోవాలని,మీ ఓటును మీరు రక్షించుకుంటే,ప్రజాస్వామ్యాన్ని మీరు రక్షించినట్లే అని అన్నారు.సందేహాలు ఉంటే సంబంధిత ఎన్నికల అధికారులను సంప్రదించాలని, బాధ్యతాయుతమైన ఓటరుగా ప్రజాస్వామ్యాన్ని మరింత బలపరుద్దాం అని,ఓటు మన రాజ్యాంగంకల్పించిన



విలువైన హక్కు అని,ఓటరు జాబితాలో పేరు ఉందో లేదో ప్రతి ఒక్కరు తనిఖీ చేసుకోవాలని కోరారు.మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి,కౌన్సిలర్లు నిజాముద్దీన్,నిచ్చకోల వంశీకృష్ణ,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు బండి ప్రభాకర్ యాదవ్,నియోజకవర్గ ఎస్ఐఆర్ కో ఆర్డినేటర్ ఖాజా పాషా,నాయకులు చిలుముల శంకర్,దావ రమేష్,కన్నూరి వెంకటేష్,దేవసాని ఆనంద్,పోరండ్ల విజయ్,చుంచు వెంకటమ్మ,పోరండ్ల సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న బీజేపీ ప్రభుత్వం

ఏఏవై 35 కిలోల బియ్యం రద్దు సరికాదు

వృకసా నేత కొండబోయిన నాగేశ్వరరావు



ఖమ్మం జిల్లా, కారేపల్లి(సింగరేణి ) :లోకల్ గైడ్, జులై 15 : నిత్యావసర ధరలు విపరీతంగా పెరుగుతున్న తరుణంలో పేద ప్రజలకు ఉపశమనం కలగడానికి ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం దానిని నిర్వీర్యం చేస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం కారేపల్లి లో చౌక ధర దుకాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడారు వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ చౌక దుకాణాల ద్వారా 14 రకాల నిత్యవసర వస్తువులు పంపిణీ చేయాల్సిన ప్రభుత్వం బియ్యం పంపిణీ తోనే సరిపోతుంది అని అన్నారు. అత్యంత పేదలు నిర్భాగ్యులకు అంత్యోదయ అన్నపూర్ణ (ఏఏవై) కార్డు ల ద్వారా అందించే 35 కిలోల బియ్యం రద్దు చేయడం పేదల కడుపు కొట్టడమే అని అన్నారు. కార్డు కు 35 కిలోలు బియ్యం ఇచ్చేదాన్ని తగ్గించి మనిషికి ఏడు కిలోల ఇవ్వడం అవివేకం అన్నారు. అంత్యోదయ అన్నపూర్ణ రేషన్ కార్డు కొనసాగించాలని, చౌక దుకాణాల ద్వారా 14 నిత్యవసర వస్తువులు సరఫరా చేయాలని డిమాండ్ తో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం చేపట్టే నిరసన కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యకాస నాయకులు పాసిని నాగేశ్వరావు , అన్నవరపు కృష్ణ , ముండ్ల ఏకాంబరం , కర్కపల్లి రాయమల్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది.

ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ...




వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి జులై 15 :ఆర్యవైశ్య ల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు . బుధవారం వనపర్తి పట్టణంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో బుధవారం నిర్వహించిన ఆర్యవైశ్య మహాసభ ప్రమాణ స్వీకార మహాసభ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్యవైశ్యులు సమాజ అభివృద్ధిలో, వ్యాపార రంగంలో, సేవా కార్యక్రమాల్లో విశిష్ట పాత్ర పోషిస్తున్నారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్యవైశ్య సమాజాన్ని గుండెల్లో పెట్టుకుని ఆదరిస్తోందని, వారి అభ్యున్నతికి అవసరమైన అన్ని విధాలుగా అండగా నిలుస్తోందని తెలిపారు. ఆర్యవైశ్య మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం సముచిత గౌరవం కల్పిస్తోందని పేర్కొంటూ, వనపర్తి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఆర్యవైశ్య ఆడబిడ్డ శ్రీమతి మాధవి రమేష్ గారికి అవకాశం కల్పించడం ఒక నిదర్శనమని అన్నారు. ఆర్యవైశ్యులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆర్యవైశ్యుల వ్యాపారాభివృద్ధి, స్వయం ఉపాధి, మహిళల సాధికారత, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, విద్యార్థులకు మెరుగైన అవకాశాలు వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. వనపర్తిలో వ్యాపారం చేసుకుంటున్నా ఆర్యవైశ్య లందరూ ప్రశాంతంగా వారి వారి పనులు చేసుకుం టున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం పంపిణీ, వడ్డీ లేని రుణాలు, రైతు సంక్షేమ పథకాలు, అర్హులకు కొత్త రేషన్ కార్డులు వంటి సంక్షేమ కార్యక్రమాలు ప్రతి కుటుంబానికి చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. ఆర్యవైశ్యుల ఐక్యత సమాజానికి ఆదర్శమని, వారి సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రమాణ రాష్ట్ర ఆర్యవైశ్య నేతలు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ ఉపాధ్యక్షులు కలకొండ రమేష్ చంద్ర కొండ్ల మల్లికార్జున్ మల్లిపెద్ది శంకర్ ఆర్ గణేష్ గుప్తా మహిళ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సామ్రాజ్యలక్ష్మి జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు ప్రసన్న లక్ష్మి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వనపర్తి మున్సిపల్ చైర్మన్ ఎస్ ఎల్ ఎన్ రమేష్ మాధవి వర్తక సంగం అధ్యక్షులు పాలాది సుమన్ పాలాది శ్రీనివాసులు నాగ బంద్ యాదగిరి ఇటికూరి వీరయ్య జర్నలిస్ట్ నాగబంది వెంకటరమణ పూరి సురేష్ పెబ్బేరు రమేష్ గుప్తా ఇటుకూరి బుచ్చయ్య పట్టణ అధ్యక్షులు బచ్చురాం జిల్లా ఆర్యవైశ్య సంఘం మహిళ అధ్యక్షురాలు భీమ ప్రసన్నలక్ష్మి ఉపాధ్యక్షురాలు పిన్న వసంత నరేందర్ వై వెంకటేష్ చిదిరి రాజు ఆలుగడ్డ శ్రీనివాసులు కలకొండ శ్రీనివాసులు మారం గోవిందు గుప్తా ఆకుతోట రాఘవేందర్ వనపర్తి జిల్లాలోని చిన్నంబాయి పెబ్బేరు కొత్తకోట ఆత్మకూర్ పెద్దమందడి మండలాలకు చెందిన ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వరుస వాహన చోరీలకు చేదించిన చిన్నకోడూరు పోలీసులు

**మద్యానికి బానిసై చోరీలకు పాల్పడిన ఆటో డ్రైవర్ అరెస్ట్ నాలుగు వాహనాలు స్వాధీనం**



లోకల్ గైడ్ సిద్దిపేట, జూలై 15: చిన్నకోడూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన వాహన చోరీ కేసును పోలీసులు ఛేదించి, వరుస వాహన దొంగతనాలకు పాల్పడిన నిందితుడిని అరెస్ట్ చేశారు. అతడి వద్ద నుంచి రెండు ఆటోలు, ఒక పల్సర్ బైక్, ఒక హోండా యాక్టివా స్కూటీతో పాటు మూడు మాస్టర్ కీలు స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం, విశ్వసనీయ సమాచారం మేరకు రామునిపట్ల గ్రామ సమీపంలో జొన్నల సాయికుమార్ (26), వెల్దుర్తి గ్రామం, మెదక్ జిల్లాకు చెందిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా, చిన్నకోడూరు పోలీస్ స్టేషన్‌లో నమోదైన పియాజియో ఆటో చోరీ కేసుతో పాటు సిద్దిపేట వన్‌టౌన్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన మరికొన్ని వాహన చోరీలకు పాల్పడినట్లు ఒప్పుకున్నాడు.మద్యానికి బానిస కావడంతో వచ్చే ఆదాయం సరిపోక, రాత్రి వేళల్లో నిర్లక్ష్యంగా పార్క్ చేసిన వాహనాలను దొంగిలించి విక్రయించి డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్నట్లు నిందితుడు వెల్లడించాడు. అతడి సూచన మేరకు మెదక్ జిల్లా వెల్దుర్తిలోని అతని ఇంటి వెనుక భాగంలో దాచిపెట్టిన నాలుగు వాహనాలు, వాటి లాకులు తెరవడానికి ఉపయోగించిన మూడు మాస్టర్ కీలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.నిందితుడిపై గతంలో కామారెడ్డి, మేడ్చల్ పోలీస్ స్టేషన్లలో పలు క్రిమినల్ కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. నిందితుడిని కోర్టులో హాజరుపరిచి, తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు.ఈ కేసును ఛేదించి దొంగిలించిన వాహనాలను స్వాధీనం చేసుకున్న చిన్నకోడూరు పోలీసు సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

## మంచినీళ్ల పైప్ లైన్ వేరే సైడు వేయాలని మున్సిపల్ కమిషనర్ కి వినతి



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జులై 15 (లోకల్ గైడ్ తెలంగాణ) సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలో 15వ వార్డులోని బస్టాండ్ వెనకాల మున్సిపల్ వాటర్ (మంచినీరు) డ్రైనేజ్ నీళ్ల తో కలుషితమై వస్తునందున ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అవార్డు కౌన్సిలర్ గాదాసు మంజుల రవీందర్ తో కలిసి పైప్లైన్ వేరే సైడు వేయాలని మున్సిపల్ కమిషనర్ రమేష్ కి సిబ్బందికి సూచిస్తున్న మున్సిపల్ చైర్పర్సన్ బిరుదు కృష్ణ సెవెంత్ వార్డ్ కౌన్సిలర్ వర ప్రదీప్ అలాగే 15వ వార్డ్ లోని అపార్ట్మెంట్ దగ్గర జెసిబి తో కచ్చా కాలువలు తీయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నకిరేకల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్,

స్టేషన్ రికార్డుల పరిశీలన -- నేర నియంత్రణ, ప్రజలకు మెరుగైన సేవలపై అధికారులకు పలు సూచనలు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. నల్గొండ జిల్లా నకిరేకల్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న వివిధ రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసుల స్థితి, స్టేషన్ నిర్వహణ, సీసీ కెమెరాల పనితీరు, సిబ్బంది హాజరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్‌లో నమోదైన కేసుల దర్యాప్తు పురోగతిని సమీక్షించిన ఎస్పీ, పెండింగ్ కేసులను వేగంగా పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నేర నియంత్రణలో భాగంగా రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లు, బెయిల్‌పై ఉన్న నేరస్థులపై నిరంతర నిఘా కొనసాగించాలని, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై తరచూ వాహన తనిఖీలు, నాకాబందీలు నిర్వహించాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత పటిష్టం చేసి ప్రజల్లో భద్రతా భావన పెంపొందేలా పనిచేయాలని తెలిపారు. సైబర్ నేరాల పట్ల ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని, ఆన్‌లైన్ మోసాలపై ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించి బాధితులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని అధికారులకు సూచించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును సున్నితంగా స్వీకరించి, చట్టపరమైన చర్యలు వేగంగా చేపట్టాలని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది క్రమశిక్షణ, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించే విధానంపై ఎస్పీ ప్రత్యేకంగా దృష్టి సారించారు. పోలీసు సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలంటే ప్రతి అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. అనంతరం స్టేషన్ సిబ్బందితో సమావేశమైన జిల్లా ఎస్పీ, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, బాధితులకు సత్వర న్యాయం అందించడం పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచేలా ప్రతి పోలీసు అధికారి నిబద్ధతతో పనిచేయాలని సూచించారు.

## సర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి-.

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి, పెండింగ్‌లో ఉన్న మ్యాపింగ్‌ను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ బీఎల్‌ఓలను ఆదేశించారు. బుధవారం నాగార్జునసాగర్‌లోని 7, 10, 12 వార్డుల్లో బీఎల్‌ఓలు చేపడుతున్న సర్ ప్రక్రియ, ఓటర్ల మ్యాపింగ్ విధానాన్ని కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి బీఎల్‌ఓలు నిర్వహిస్తున్న నమోదును పరిశీలిస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఒక బి ఎల్ ఓ తో మాట్లాడుతూ "మీ వార్డులో మొత్తం ఎన్ని ఓటర్లు ఉన్నారు? ఎన్ని ఫారాలు జనరేట్ అయ్యాయి? ఎన్ని మ్యాపింగ్ చేశారు? ఇంకా ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి?" అని ప్రశ్నించారు. దీనికి బీఎల్‌ఓ సమాధానంగా మొత్తం 961 ఓటర్లు ఉండగా, 593 మంది మ్యాపింగ్ పూర్తి చేశామని, మిగిలిన వాటిని త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్, పెండింగ్‌లో ఉన్న ప్రతి ఓటరును గుర్తించి ఎలాంటి ఆలస్యం లేకుండా సర్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. డోర్ లాక్ కారణంగా ఇంట్లో లేని ఓటర్లను ఫోన్ ద్వారా సంప్రదించి నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. ప్రతి ఇంటికి సంబంధించిన డోర్ నంబర్ నమోదు చేస్తూ ఓటర్ల మ్యాపింగ్ చేయాలని చెప్పారు. అన్‌మ్యాపింగ్ అయిన ఓటర్ల వివరాలను జాగ్రత్తగా పరిశీలించి, వారి ఈపీఐసీ(ఓటరు గుర్తింపు కార్డు) నంబర్ ఉంటే నమోదు చేసి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఒక వ్యక్తికి ఒక్క ఓటు మాత్రమే ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, మ్యాపింగ్ పూర్తయిన తర్వాత నమోదు వివరాలను సక్రమంగా రికార్డు చేయాలని తెలిపారు. ఎవరైనా ఓటరు తమ ఈ పి ఐ సి నంబర్ చెబితే వెంటనే ఆన్‌లైన్‌లో పరిశీలించి ఓటరు వివరాలు నిర్ధారించవచ్చని కలెక్టర్ వివరించారు. 10వార్డులో ఒక ఓటరు తన ఎపిక్ కార్డు తీసుకొచ్చి కలెక్టర్ కు ఇవ్వగా కలెక్టర్ వెంటనే ఎపిక్ ద్వారా ఆన్లైన్లో చెక్ చేసి తన ఓటు ఉందని చెప్పారు. మరణించిన వారి ఓట్లను తొలగించేందుకు మరణ ధృవీకరణ పత్రం ఆధారంగా ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. 109 పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి, అక్కడి బీఎల్‌ఓను వార్డులో మొత్తం ఓటర్లు, మ్యాపింగ్ పూర్తయిన వారి సంఖ్య, పెండింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. వివాహం అనంతరం కొత్త ప్రాంతంలో స్థిరపడిన మహిళలు, ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు, ఇంకా గుర్తింపు కాని ఓటర్ల వివరాలను ప్రత్యేకంగా గుర్తించాలని సూచించారు. అన్‌మ్యాపింగ్ జాబితాలో ఉన్న వారి వివరాలను కార్యాలయం నుంచి ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులకు తెలియజేసి అవసరమైన సమాచారం సేకరించి సర్ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ బీఎల్‌ఓలకు ఆదేశించారు. అర్హులైన వారు ఓటరు జాబితాలో ఉండేలా, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు మున్సిపల్ కమిషనర్ సిహెచ్ సైదులు ,తహసిల్దార్ ఖాసీం, మున్సిపల్ చైర్ పర్సన్ మానస స్వర్ణ సుమన్ ,కౌన్సిలర్ వినిష, డిప్యూటీ తహసిల్దార్ శ్రీదేవి, ఆర్ ఐ సందీప్, అధికారులు, బి ఎల్ వో లు , సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు .

## 15వ వార్డులో విద్యుత్ దీపాలకు మరమ్మత్తులు...



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని15వ వార్డు టేకుల బస్తీలో విద్యుత్ దీపాలు పనిచేయకపోవడంతో కౌన్సిలర్ చింతల వసంత మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి విద్యుత్ దీపాలు మరమ్మతులు చేయించారు. అదేవిదంగా బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ ఆదేశాల మేరకు స్పెషల్ ఇంటెన్స్ రివిజన్ ఇన్ఫర్మేషన్ ఓటురు జాబిత నమోదు కార్యక్రమంలో కౌన్సిలర్15వ వార్డు బూత్ నెంబర్ 99లో ఉన్న ఎస్ఐఆర్ ఓటర్ దరఖాస్తు ఫారాలు పూర్తి చేసారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ ముత్యాలు,బిఎల్ఎ చింతల లోకేశ్వర్,వార్డు ఆఫీసర్ రాజేంద్రప్రసాద్,ఆర్ పి శ్రీలత,బొల్లి వంశీ,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## పేషెంట్లను ప్రేమ పూర్వకంగా వైద్యం అందించాలి-. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. పేషెంట్లతో మర్యాద పూర్వకంగా, గౌరవంగా వ్యవహరిస్తూ నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. బుధవారం నాగార్జునసాగర్‌లోని కమలా నెహ్రూ ప్రభుత్వాసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారుముందుగా ఆరోగ్య మిత్ర కౌంటర్‌ను పరిశీలించిన ఆయన, అక్కడ సిబ్బంది లేకపోవడంతో ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను వివరణ కోరారు. ఆసుపత్రిలో చికిత్స కోసం వచ్చిన పేషెంట్లతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. గురుకుల పాఠశాలలో సీటు వచ్చిన తమ కుమార్తెకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ కోసం వచ్చామని ఓ కుటుంబం తెలిపింది. మరో మహిళ తాను 350 షుగర్ స్థాయితో చికిత్స కోసం వచ్చానని చెప్పగా, ఆమెకు ధైర్యం చెప్పిన కలెక్టర్, డ్యూటీ వైద్యుడిని పిలిచి సరైన డైట్ ప్లాన్ వివరించి చికిత్స అందించాలని సూచించారు. అనంతరం ఫార్మసీని పరిశీలించిన కలెక్టర్, మందుల నిల్వలు, పంపిణీ వివరాలను రిజిస్టర్‌లో కచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. ఓపీ విభాగాన్ని తనిఖీ చేసి రోజుకు సుమారు 200 మంది పేషెంట్లు వస్తున్నట్లు తెలుసుకున్నారు. నర్సింగ్ సిబ్బందికి సూచనలు చేస్తూ, ముఖ్యంగా డెలివరీ కోసం వచ్చే గర్భిణులతో మర్యాదగా గౌరవంగా మాట్లాడాలని, వారికి సకాలంలో మెరుగైన వైద్యం అందించాలని స్పష్టం చేశారు. పేషెంట్ల పట్ల నిర్లక్ష్యం లేదా అమర్యాద ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కుక్కలు, కోతులు కరిచిన బాధితులకు అవసరమైన వ్యాక్సిన్లు, మందుల నిల్వలపై కలెక్టర్ ఆరా తీశారు. ప్రతి రోజు వైద్య సేవలకు సంబంధించిన రికార్డులను రిజిస్టర్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడుఓ బాలికపై కోతి దాడి చేసిందని ఆసుపత్రికి వచ్చాడు. ఘటన గురించి తెలుసుకున్న కలెక్టర్, అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయని సూపరింటెండెంట్ వివరించారు. కోతుల సమస్య నివారణకు త్వరలోనే ఏబీసీ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. డయాలసిస్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడ చికిత్స పొందుతున్న రోగి కొల్లి రామలింగంను పలకరించి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. డయాలసిస్ సేవలు సంతృప్తికరంగా అందుతున్నాయని రోగి కలెక్టర్‌కు తెలిపారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించిన కలెక్టర్, పేషెంట్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన వైద్య సేవలు అందేలా అధికారులువైద్య సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఆస్పత్రి సూపరింటిండెంట్ హరికృష్ణ, మున్సిపల్ చైర్మన్ మానస స్వర్ణ సుమన్ ,తహసిల్దార్ ఖాసీం, మున్సిపల్ కమిషనర్ సిహెచ్ సైదులు, డాక్టర్ అనిత రాణి, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు .

## సమస్యలు పరిష్కరించాలని హాస్టల్ నుండి వెళ్లిన విద్యార్థులు..

## విద్యార్థుల సమస్యలు పరిష్కరించిన మాజీ డిసిసి అధ్యక్షురాలు సురేఖ.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా చెన్నూరులోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల విద్యాలయంలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న 17మంది విద్యార్థులు ఉన్నట్టుండి రాత్రి హాస్టల్ నుండి బయటకు వెళ్లిపోయారు. గత ఏడాది ఈ 17మంది విద్యార్థులు మంచిర్యాల నియోజక వర్గంలోని లక్షెట్టిపేట మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో మొదటి సంవత్సరం విద్యనభ్యసించారు. ఈ ఏడాది ఈ 17మంది విద్యార్థులను అధికారులు ద్వితీయ సంవత్సరం కోసం చెన్నూరుకు బదిలీ చేశారు. అయితే చెన్నూరు హాస్టల్‌లో కనీస వసతులు కల్పించకపోవడంతో 17మంది విద్యార్థులు హాస్టల్ నుండి బయటకు వెళ్లిపోయారు. తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావుకు చెప్పుకునేందుకు రాత్రి 9గంటలకు చెన్నూరు నుండి ఆర్టీసీ బస్ లో మంచిర్యాల చేరుకున్నారు. బస్టాండ్ నుండి నేరుగా మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు ఇంటికి వెళ్లిన విద్యార్థులు ఎమ్మెల్యే సతీమణి కొక్కిరాల సురేఖను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఆమె విద్యార్థుల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులు కళాశాల అధ్యాపకులను పిలిపించి మాట్లాడారు. విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. భోజనం పెట్టించి విద్యార్థులను డీసీఓ శ్రీధర్‌కు అప్పగించి టాటా ఏస్ వాహనంలో తిరిగి చెన్నూరుకు పంపించారు. అయితే విద్యార్థులు హాస్టల్ వదిలి వెళ్లినప్పటికీ ఇప్పటివరకు వారి తల్లిదండ్రులకు అక్కడి సిబ్బంది ఎలాంటి సమాచారం అందించకపోవడంపై తల్లి తండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు సతీమణి కొక్కిరాల సురేఖ అమ్మలా ఆదరించి తమ పిల్లలకు కడుపు నిండా భోజనం పెట్టి సమస్యలను పరిష్కరించి తిరిగి హాస్టల్ కు పంపండంపై తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## సీఎం రేవంత్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలి.

## - బంట్వారం పోలీస్ స్టేషన్‌లో లిఖితపూర్వక ఫిర్యాదు.

- బీఎన్‌ఎస్ కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్.

- మాజీ మండల అధ్యక్షులు దుర్గం చెరువు మల్లేశం.




లోకల్ గైడ్/బంట్వారం:ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు దుర్గం చెరువు మల్లేశం ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం బంట్వారం పోలీస్ స్టేషన్‌లో లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ...మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబాన్ని, రాజకీయ ప్రత్యర్థులు, రైతులను ఉద్దేశించి ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు హింసను ప్రేరేపించేలా, విద్వేషాన్ని రెచ్చగొట్టేలా ఉన్నాయని ఆరోపించారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తి సంయమనం పాటించి ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. సమాజంలో శాంతిభద్రతలకు భంగం కలిగించేలా, రైతాంగాన్ని అవమానించేలా వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. చట్టం ముందు అందరూ సమానమేనని, ముఖ్యమంత్రి అయినా చట్టపరమైన విచారణకు అతీతులు కాదని మల్లేశం అన్నారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)-2023లోని సంబంధిత సెక్షన్ల కింద వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి, నిష్పక్షపాతంగా దర్యాప్తు నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా గోపగాని సారయ్య గౌడ్ జన్మదిన వేడుకలు

## -పెద్దపల్లి జిల్లా వ్యాన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ




పెద్దపల్లి , జులై 15: (లోకల్ గైడ్ )మాజీ జడ్పీటీసీ, మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోపగాని సారయ్య గౌడ్ జన్మదిన వేడుకలను పెద్దపల్లి జిల్లా వ్యాన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాన్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు బూత్కూరి తిరుపతి, మాజీ కార్యదర్శి ఎండి జహీర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సారయ్య గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సారయ్య గౌడ్‌ను శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గోపగాని సారయ్య గౌడ్ మాట్లాడుతూ, తన జన్మదినాన్ని పురస్కరించుకుని వ్యాన్ అసోసియేషన్ సభ్యులు ప్రేమాభిమానాలతో వేడుకలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు నాయకత్వంలో వ్యాన్ అసోసియేషన్‌కు ఎల్లప్పుడూ అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. సంఘం సంక్షేమం, అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సారయ్య గౌడ్ ప్రజాసేవకు ఎప్పుడూ కట్టుబడి ఉంటూ అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటారని కొనియాడారు. ఆయన మరెన్నో సంవత్సరాలు ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాన్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు సురేష్, లారీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పూదరి శ్రీనివాస్, రాజబాబు, స్వామి, రమేష్, ఇర్ఫాన్, బండి రఘు, సిరాజ్, అరుణ్, ప్రభాకర్, చందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 19న దీన విజ్ఞాన మందిర్ స్వర్ణోత్సవాలు



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. పట్టణంలోని దీన విజ్ఞాన మందిర్ పాఠశాల స్వర్ణోత్సవాలను ఈనెల 19న ఎంఏ బేగ్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ సంహితరాణి తెలిపారు బుధవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన విలేకరు ల సమావేశంలో మాట్లాడారు 1976లో తన తల్లి దీనారాణి పాఠశాలను స్థాపించినట్లు తెలిపారు చీకటిలో ఉన్న విద్యార్థులను వారి జీవితాల్లో వెలుగులు నింపాలని దీనారాణి ఆశయం అని తెలిపారు ఈ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు డాక్టర్లుగా ఇంజనీర్లుగా సాఫ్ట్వేర్లుగా ఉన్నత స్థాయిలో ఉన్నారని వివరించారు పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ఈనాడు వ్యాపార రంగంగా కాకుండా అందరికీ విద్యాని అందించాలని ఉద్దేశంతో 50 సంవత్సరాలుగా పాఠశాలను నడిపిస్తున్నట్లు స్పష్టం చేశారు పాఠశాల పూర్వ విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రతి ఒక్కరు ఈ స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ విలేకరుల సమావేశంలో అబిస్టా పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అమరరాజా సంస్థకు పూర్తి మద్దతు -- తెలంగాణ అభివృద్ధిలో కీలక పాత్ర: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- దివిటిపల్లి అమరరాజా సంస్థ ఏర్పాటు చేసిన ప్లాంట్ ప్రారంభోత్సవం రాష్ట్రానికి గర్వకారణం

- ఐటి శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు

- మహబూబ్‌నగర్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా ఎదుగుతోంది: ఎమ్మెల్యే యెన్నం






మహబూబ్నగర్ జూలై 15 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్)అమరరాజా వంటి గ్లోబల్ స్థాయి సంస్థలు రాష్ట్ర అభివృద్ధికి కీలకమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్ నగరం లోని దివిటి పల్లి ఐటి పార్క్ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన "కస్టమర్ క్వాలిఫికేషన్ ప్లాంట్" ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా అమరరాజా కారిడార్ ను సందర్శించి, ప్రాంగణంలో మొక్కలను నాటారు. అనంతరం సిఎం గారు మాట్లాడుతూ స్థానిక యువత ప్రతిభను ప్రోత్సహిస్తూ ప్రపంచ స్థాయి పోటీకి సిద్ధం చేయడంలో అమరరాజా ముందంజలో ఉందన్నారు. చైనా, జపాన్,



జర్మనీ వంటి దేశాలతో పోటీ పడే స్థాయికి భారత పరిశ్రమలు ఎదగాల్సిన అవసరం ఉందని, అలాంటి ప్రయత్నాలు చేస్తున్న అమరరాజా సంస్థకు ప్రభుత్వం సంపూర్ణ మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం వాతావరణ మార్పులు, కాలుష్యం వంటి సవాళ్లను దృష్టిలో ఉంచుకొని గ్రీన్ ఎనర్జీపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దిశగా తెలంగాణ ప్రభుత్వం స్పష్టమైన ఎనర్జీ పాలసీలతో ముందుకు సాగుతోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం దేశ జీడీపీలో ప్రస్తుతం 5 శాతం వంతు కలిగి ఉన్నప్పటికీ, భవిష్యత్తులో దాన్ని 10 శాతానికి పెంచడమే లక్ష్యమని మంత్రి వెల్లడించారు. 2034 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మరింత బలపరచడం, 2047 నాటికి అభివృద్ధి చెందిన రాష్ట్రంగా నిలపడం లక్ష్యమని పేర్కొన్నారు. అమరరాజా వంటి సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, తెలంగాణ అభివృద్ధికి ఇవి మైలురాళ్లుగా నిలుస్తాయని అన్నారు. దివిటిపల్లి అమరరాజా సంస్థ ఏర్పాటు చేసిన ప్లాంట్ ప్రారంభోత్సవం రాష్ట్రానికి గర్వకారణమని ఐటి శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఎనర్జీ ట్రాన్సిషన్‌లో ముఖ్య పాత్ర పోషిస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అమరరాజా గిగా కారిడార్ ఏర్పాటు కోసం కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని అభినందించారు. పాలమూరు ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పడటం ద్వారా స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని, ఇది ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుందని, ఈ ప్లాంట్ రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధిలో ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా ఎదుగుతోంది: ఎమ్మెల్యే యెన్నం మహబూబ్‌నగర్ జిల్లాలో అమరరాజా గిగా మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాజెక్ట్ ప్రారంభం సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గిగా మాన్యుఫ్యాక్చరింగ్ ప్రారంభం జిల్లాకు గర్వకారణమని పేర్కొంటూ, మహబూబ్‌నగర్ జిల్లా రాష్ట్రంలోనే కాదు, దేశంలోనే ఒక ప్రముఖ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌ను ఆలోచన దశ నుంచి ఆచరణలోకి తీసుకువచ్చిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి జిల్లా ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపుతూ, ముఖ్యమంత్రి గారు స్వయంగా ఈ కార్యక్రమానికి హాజరై ప్రారంభోత్సవం చేయడం జిల్లా అభివృద్ధికి నిదర్శనమని అన్నారు. అమర రాజా సంస్థ చైర్మన్ గల్లా జయదేవ్ తెలంగాణను పారిశ్రామిక రంగంలో ముందుకు తీసుకెళ్లేందుకు చేస్తున్న కృషి అభినందనీయమని ఆయన కొనియాడారు. అమర రాజా సంస్థ కోసం తమ భూములను అందించిన ఎదిర, దివిటిపల్లి గ్రామాల ప్రజలకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. వారి సహకారం వల్లే ఈ భారీ ప్రాజెక్ట్ సాధ్యమైందని అన్నారు. ఈ ప్రాజెక్ట్ కేవలం ఒక ఫ్యాక్టరీ ప్రారంభమే కాకుండా, భవిష్యత్తులో గిగా మాన్యుఫ్యాక్చరింగ్ కారిడార్ రూపుదిద్దుకునే దిశగా మొదటి అడుగని పేర్కొన్నారు. రూ.10 వేల కోట్ల పెట్టుబడితో వేలాది ఉద్యోగాలు సృష్టించబడనున్నాయని తెలిపారు. ఇది మహబూబ్‌నగర్ జిల్లాకే కాకుండా తెలంగాణ రాష్ట్రానికి, దేశానికే ఒక ప్రముఖ ప్రాజెక్ట్‌గా నిలుస్తుందని అన్నారు. ఇప్పటికే సుమారు 700 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించబడినట్లు, రాబోయే రోజుల్లో వేలాది మందికి ఉపాధి లభించనున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జిల్లాలో అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి యువతకు అవసరమైన నైపుణ్యాలు అందిస్తూ, ఉద్యోగ అవకాశాలను పెంచేందుకు కృషి చేస్తున్నదని వివరించారు. భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టులో భాగంగా ఇండస్ట్రియల్ అభివృద్ధి కోసం ప్రభుత్వం దూరదృష్టితో ముందుకు సాగుతోందని, ముప్పై వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసి వందలాది పరిశ్రమలను అక్కడ తీసుకురావాలనే లక్ష్యంతో పని చేస్తున్నదని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే లక్షలాది ఉద్యోగ అవకాశాలు సృష్టించబడతాయని అన్నారు. ఇలాంటి దూరదృష్టి కలిగిన నాయకత్వం రాష్ట్రానికి లభించడం గర్వకారణమని, ప్రజలు గర్వంగా చెప్పుకునేలా రాష్ట్ర అభివృద్ధి జరుగుతోందని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన క్రీడలు పశుసంవర్ధక శాఖ మంత్రివర్యులు శ్రీ వాకిటి శ్రీహరి గారు , రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రివర్యులు శ్రీ జూపల్లి కృష్ణారావు గారు , మహబూబ్ నగర్ ఎంపి శ్రీమతి డికె అరుణ గారు,నాగర్ కర్నూల్ ఎంపి డాక్టర్ మల్లు రవి గారు,దేవరకద్ర, షాద్ నగర్, నాగర్ కర్నూల్ , అచ్చంపేట నియోజకవర్గాల ఎమ్మెల్యేలు శ్రీ జి. మధుసూదన్ రెడ్డి గారు, శ్రీ వీర్లపల్లి శంకర్ గారు, శ్రీ రాజేష్ రెడ్డి గారు, డాక్టర్ వంశీకృష్ణ గారు మాజీ ఎమ్మెల్యే శ్రీ సంపత్ కుమార్ గారు రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ఒబేదుల్లా కొత్వాల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ , నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి , జిల్లా ఒలింపిక్ సంఘం చైర్మన్ ఎన్ పి వెంకటేష్, డిప్యూటీ మేయర్ మారే పల్లి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నెన్నెల పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిసిపి.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్‌లోని నెన్నెల పోలీస్ స్టేషన్‌ను మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి,రిసెప్షన్ సెంటర్‌లోని సిబ్బందితో మాట్లాడి రికార్డులను తనిఖీ చేశారు.అనంతరం స్టేషన్ రైటర్,సీసీటీఎన్ఎస్ రైటర్లతో మాట్లాడి ఆన్‌లైన్‌లో వివరాల నమోదు,రికార్డుల అప్‌లోడ్ ప్రక్రియపై ఆరా తీశారు.రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తు ఉండాలని ఆదేశించారు.దర్యాప్తులో భాగంగా ప్రతి నేరస్థలాన్ని తప్పనిసరిగా సందర్శించాలని,ఫోటోగ్రఫీ,వీడియోగ్రఫీ నిర్వహించి ఆధారాలను నమోదు చేయాలని,ఈ సాక్ష్య అప్లికేషన్‌లో సంబంధిత సమాచారాన్ని వెంటనే అప్‌డేట్ చేయాలని దర్యాప్తు అధికారులకు సూచించారు.పెండింగ్ కేసుల ఫైళ్లు,నేరాల రికార్డులు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.నమోదైన కేసులు,వాటి దర్యాప్తు పురోగతి,పెండింగ్ వ్యవహారాలపై సిఐ హనోక్,ఎస్ఐ రామకృష్ణరావును అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతు పోలీసు సిబ్బంది ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని,సీసీ కెమెరాల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తు శాంతిభద్రతల పరిరక్షణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు.ప్రతి పోలీసు కానిస్టేబుల్ గ్రామ పోలీసు అధికారిగా గ్రామాలను నిరంతరం సందర్శిస్తు ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకోవడంతో పాటు సమాచార వ్యవస్థను మరింత పటిష్ఠం చేసుకోవాలని సూచించారు.ప్రజల్లో సీసీ కెమెరాల ప్రాముఖ్యత,సైబర్ నేరాల పట్ల అప్రమత్తతపై అవగాహన కల్పించాలని,మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలని తెలిపారు.రహదారి భద్రత,ట్రాఫిక్ నియమాల పాటింపు,హెల్మెట్,సీటు బెల్టు ధరించడం యొక్క ఆవశ్యకతపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.ప్రజల భద్రత దృష్ట్యా గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని,వాటి ఉపయోగంపై ప్రజలు,వ్యాపారుల్లో మరింత అవగాహన పెంపొందించాలని సూచించారు.అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ కోసం రాత్రి పెట్రోలింగ్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.అలాగే పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా,స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు.

## ఆమనగల్లు కళాకారుల ప్రతిభకు జాతీయ వేదిక

హైదరాబాద్‌లో 'పర్‌స్పెక్టివ్స్' గ్రూప్ ఆర్ట్ ఎగ్జిబిషన్‌లో ఆమనగల్లు కళాకారుల సందడి



లోకల్ గైడ్ ఆమనగల్లు జూలై 15:ఆమనగల్లు ప్రాంతానికి చెందిన పలువురు ప్రతిభావంతులైన చిత్రకారులు జాతీయ స్థాయి కళా ప్రదర్శనలో తమ కళాఖండాలను ప్రదర్శిస్తూ మరోసారి తమ ప్రతిభను చాటుకోనున్నారు. ఆమనగల్లు ఆర్టిస్ట్ అసోసియేషన్ (ఏ ఏ ఏ) ఆధ్వర్యంలో ప్రముఖ చిత్రకారుడు సత్య గన్నోజు క్యూరేట్ చేస్తున్న “పర్‌స్పెక్టివ్స్” గ్రూప్ ఆర్ట్ ఎగ్జిబిషన్ ఈ నెల 17 నుంచి 20వ తేదీ వరకు హైదరాబాద్‌లోని చిత్రమయి స్టేట్ గ్యాలరీ ఆఫ్ ఆర్ట్, మాధాపూర్లో జరగనుంది.ఈ ప్రదర్శనలో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి ఎంపికైన 50 మంది కళాకారులు పాల్గొంటుండగా, వారిలో ఆమనగల్లు ప్రాంతానికి చెందిన పలువురు కళాకారులు తమ ప్రత్యేక కళాఖండాలతో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు.ఆమనగల్లు ప్రాంతానికి చెందిన అప్పం రాఘవ, సత్య గన్నోజు, ఎల్. సరస్వతి, ఎం.డి. ఫక్రుద్దీన్, గడిగె శివకుమార్, అంజయ్య నాయక్, ఎంగలి రాఘవేందర్, చంద్రశేఖర్ కొప్పు, పాతకోట శ్రీనివాస్ తదితరులు తమ సృజనాత్మక చిత్రాలను ప్రదర్శిస్తున్నారు. మిగిలిన కళాకారులు దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందినవారు.ప్రదర్శనలో అక్రిలిక్, ఆయిల్ పెయింటింగ్, టెక్స్‌టైల్ ఆర్ట్, ప్రింట్‌మేకింగ్, శిల్పకళ వంటి విభిన్న మాధ్యమాల్లో రూపొందిన కళాఖండాలు సందర్శకులను ఆకట్టుకోనున్నాయి. ప్రతి కళాఖండం కళాకారుడి భావజాలం, అనుభవం, ఊహాశక్తి, సామాజిక స్పృహ మరియు సృజనాత్మక దృక్కోణాన్ని ప్రతిబింబించేలా రూపొందించడం విశేషం.ఆమనగల్లు కళాకారుడు చంద్రశేఖర్ కొప్పు రూపొందించిన “వింటేజ్ సిరీస్” (అక్రిలిక్ ఆన్ కాన్వాస్, 18ఐ18 అంగుళాలు) కూడా ఈ ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.ఈ ప్రదర్శనకు జూలై 17న ఉదయం 11.30 గంటలకు ప్రారంభోత్సవం నిర్వహించనున్నారు. ముఖ్య అతిథులుగా ఐఏఎస్ అధికారి లక్ష్మి, ఎంఎల్సీ వాణి దేవి, అలేఖ్య హోమ్స్ అధినేత శ్రీనాథ్ కుర్రా, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, తల్లోజు ఆచారి తదితర ప్రముఖులు హాజరుకానున్నారు.నాలుగు రోజుల పాటు కొనసాగే ఈ జాతీయ స్థాయి కళా ప్రదర్శనలో కళాకారులు స్వయంగా సందర్శకులతో మమేకమై తమ కళా ప్రయాణం, సృజనాత్మక ఆలోచనలు, చిత్రాల విశేషాలను పంచుకోనున్నారు.ఆమనగల్లు ప్రాంతం నుంచి ఇంతమంది కళాకారులు ఒకే వేదికపై జాతీయ స్థాయి ప్రదర్శనలో పాల్గొనడం స్థానికులకు గర్వకారణమని, యువతలో కళల పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని నిర్వాహకుడు సత్య గన్నోజు తెలిపారు. ఈ ప్రదర్శనను కళాభిమానులు పెద్ద సంఖ్యలో సందర్శించి కళాకారులను ప్రోత్సహించాలని ఆయన కోరారు.



## ఉచిత చేప పిల్లల పథకాన్ని పునరుద్ధరించాలి.

## -జూలై 20న జిల్లా కలెక్టరేట్ల ముందు మహాధర్నాలు

-మత్స్యకారుల జీవిత భద్రతకు రూ.20 లక్షల బీమా కల్పించాలి

-టీఎంకేఎంకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ



పెద్దపల్లి , జూలై 14:(లోకల్ గైడ్ )రాష్ట్ర ప్రభుత్వం 2026-27 బడ్జెట్‌లో మత్స్యకారుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని తెలంగాణ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం (టీఎంకేఎంకేఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ విమర్శించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత 12 సంవత్సరాలుగా అమలవుతున్న ఉచిత చేప, రొయ్య పిల్లల పంపిణీ పథకానికి ఈ ఏడాది బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం వల్ల వేలాది మంది మత్స్యకారులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు.ఉచిత చేప పిల్లల పంపిణీ పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలని, లేదంటే చేప పిల్లల కొనుగోలుకు అవసరమైన నిధులను నేరుగా మత్స్య సహకార సంఘాల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. నగదు బదిలీ ద్వారా అవినీతికి పూర్తిగా అడ్డుకట్ట పడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా జూలై 20న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల ముందు మహాధర్నాలు, ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు. మత్స్యకారులు, సహకార సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మత్స్య వృత్తి అత్యంత ప్రమాదకరమైనదని, ప్రతి నెల పలువురు మత్స్యకారులు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని బాలకృష్ణ తెలిపారు. అందువల్ల మత్స్యకారుల కుటుంబాలకు రూ.20 లక్షల జీవిత బీమా, ఎక్స్‌గ్రేషియా అమలు చేయాలని, గత పదేళ్లుగా పెండింగ్‌లో 986 కుటుంబాలకు ఉన్న బీమా, ఎక్స్‌గ్రేషియా నిధులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలోని సుమారు 10 లక్షల మంది మత్స్యకారుల సంక్షేమం కోసం కనీసం రూ.3,000 కోట్ల బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రతి జిల్లా, మండల కేంద్రంలో ఆధునిక చేపల హోల్‌సేల్, రిటైల్ మార్కెట్లను నిర్మించి దళారీ వ్యవస్థను అరికట్టాలని అన్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్, టీఎంకేఎంకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిరి శ్రీకాంత్ మాట్లాడుతూ, గతంలో ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలు, రొయ్య పిల్లలు పంపిణీ చేసేదని, ఈ సంవత్సరం ఆ పథకాన్ని నిలిపివేయడం మత్స్యకారులకు తీవ్ర అన్యాయమని అన్నారు. ప్రతి మత్స్య సహకార సంఘానికి చేప పిల్లల కొనుగోలుకు నేరుగా నగదు బదిలీ చేయాలని, కేరళ రాష్ట్రంలో అమలులో ఉన్న విధంగా తెలంగాణలో కూడా మత్స్యకారులకు రూ.20 లక్షల బీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మత్స్యకారులకు 90 శాతం సబ్సిడీతో టూ వీలర్లు, ఫోర్ వీలర్లు అందించాలని, మహిళా మత్స్య సహకార సంఘాలకు ప్రస్తుతం ఉన్న రూ.3 లక్షల రివాల్వింగ్ ఫండ్‌ను రూ.10 లక్షలకు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. జూలై 20న జిల్లా కలెక్టరేట్ ముందు నిర్వహించే ధర్నాలో మత్స్యకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు బోయిరి భాస్కర్, సేలూరి మదనయ్య, బోయిరి సారయ్య, కారి రాములు, బోయిరి రాజనర్సులు, బోయిరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తొగుట మండల అధికారులకు శాలువాలతో సన్మానించిన నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు

ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ అమర్ రెడ్డితో మర్యాదపూర్వకంగా కలిసి అధికారులను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



లోకల్ గైడ్ తొగుట జులై 15: తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన పంది రాజు మర్యాదపూర్వకంగా తొగుట సీఐ లతీఫ్, ఎంపీడీఓ పి.వి. నర్సింహారెడ్డి, ఎస్ఐ నవీన్‌లను కలిశారు. ఈ సందర్భంగా ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ అమర్ రెడ్డితో కలిసి అధికారులను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పిట్ల సత్తయ్య, సర్పంచ్ రాంపురం రమేష్, ఉపసర్పంచ్ గౌస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చందా సత్తయ్య, బెజ్జనబోయిన రాములు, సీనియర్ నాయకులు బాల్ రెడ్డి, వెంకటేశం తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడు పంది రాజుకు పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు.

## ఎక్మో (ఈసీమో ) విధానంతో ఊపిరితిత్తుల చికిత్సలో సరికొత్త విప్లవం!

చివరిదశ ఊపిరితిత్తుల వైఫల్యానికి అత్యంత అధునాతన వైద్యం అందుబాటులోకి

యశోద హాస్పిటల్స్ పల్మనాలజిస్ట్ డాక్టర్ తపస్వి కృష్ణ వెల్లడి

ఖమ్మం :జులై 15:లోకల్ గైడ్ :ఖమ్మం : యశోద మెడికల్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ కన్సల్టెంట్ ట్రాన్స్‌ప్లాంట్ పల్మనాలజిస్ట్ డాక్టర్ తపస్వి కృష్ణ కాత్రగడ్డ మాట్లాడుతూ తీవ్రమైన శ్వాసకోశ సమస్యలతో , ఊపిరితిత్తులు పూర్తిగా దెబ్బతిని ప్రాణాపాయ స్థితికి చేరుకునే రోగులను కాపాడటంలో 'ఎక్మో' ( కృత్రిమ గుండె - ఊపిరితిత్తుల పరికరం ) విధానం ఒక సంజీవనిలా మారుతోందని తెలిపారు . ఈ అత్యంత సంక్లిష్టమైన వైద్య విధానం (ఈసీమో సపోర్ట్ విత్ లుంగీ ట్రాన్స్‌ప్లాంటేషన్ ) యొక్క విశిష్టతను మరియు మౌలిక సదుపాయాల వివరాలను వెల్లడించారు . ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాల్లోని రోగులకు అంతర్జాతీయ స్థాయి క్రిటికల్ కేర్ వైద్య సదుపాయాలు ఏ విధంగా అందుబాటులోకి వచ్చాయో వివరించడానికి , చివరి దశ ఊపిరితిత్తుల వ్యాధిగ్రస్తుల్లో భరోసా నింపడానికి ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు . ప్రాణం నిలిపే 'ఎక్మో' (కృత్రిమ శ్వాస వ్యవస్థ) విధానం చివరి దశ 'ఇంటర్‌స్టీషియల్ లంగ్ డిసీజ్' (ఇలడ్ ) లేదా శ్వాసకోశ వైఫల్యం వల్ల ఊపిరితిత్తులు రక్తానికి ఆక్సిజన్‌ను అందించే సామర్థ్యాన్ని పూర్తిగా కోల్పోయినప్పుడు ఈ 'వెనో - వీనస్ ఎక్మో' (ఎకమో ) లైఫ్ సపోర్ట్ విధానాన్ని ఉపయోగిస్తామని అన్నారు . ఈ విధానంలో అత్యాధునిక యంత్రం శరీరం వెలుపల ఉంటూ కృత్రిమ ఊపిరితిత్తుల వ్యవస్థలా పనిచేస్తుంది . ఇది శరీరం నుండి ఆక్సిజన్ లేని చెడు రక్తాన్ని గ్రహించి దానికి పూర్తి ఆక్సిజన్‌ను అందించి కార్బన్ డయాక్సైడ్‌ను తొలగించి మళ్లీ శరీరంలోకి పంపుతుంది . ఊపిరితిత్తుల మార్పిడి అవసరమైన రోగులకు , దాత దొరికేవరకు (బ్రిడ్జి ట్రాన్స్‌ప్లంట్ ) ప్రాణాలను నిలిపి ఉంచడానికి ఈ సాంకేతిక విధానం అత్యంత కీలకమైనదని డాక్టర్ తపస్వి వివరించారు . సెకన్ల సమన్వయంతో సాగే అవయవ మార్పిడి ఈ ఎక్మో విధానంలో ఉన్న రోగులకు ఊపిరితిత్తుల మార్పిడి (డబల్ లంగ్ ట్రాన్స్‌ప్లంట్ ) చేయడం వైద్యశాస్త్రంలోనే అత్యంత సంక్లిష్టమైన ప్రక్రియ . రక్తం గడ్డకట్టడం , అధిక రక్తస్రావం వంటి తీవ్రమైన సాంకేతిక ప్రమాదాలను అధిగమిస్తూ.. గుండె - ఊపిరితిత్తుల నిపుణులు , అనస్థీషియా వైద్యులు , ఐసీయూ నర్సింగ్ బృందం సెకన్ల సమన్వయంతో వ్యవహరించి ఈ సుదీర్ఘ శస్త్రచికిత్స ప్రక్రియను విజయవంతం చేయాల్సి ఉంటుందని , ఊపిరితిత్తుల వ్యాధి చివరి దశకు చేరినంత మాత్రాన ఆశలు వదులుకోవాల్సిన అవసరం లేదని , ఎక్మో వంటి అధునాతన మౌలిక సదుపాయాలతో కూడిన వైద్య విధానం ద్వారా ప్రాణాలు నిలపడం సాధ్యమేనని స్పష్టం చేశారు . విజయవంతమైన రికవరీ విధానం శస్త్రచికిత్స అనంతరం అందించే ప్రత్యేక అంతర్జాతీయ క్రిటికల్ కేర్ ప్రోటోకాల్స్ ద్వారా రోగులను ఎక్మో యంత్రం మరియు వెంటిలేటర్ల నుండి సురక్షితంగా తొలగించి , కొత్త ఊపిరితిత్తులతో స్వయంగా శ్వాస తీసుకునేలా చేస్తామని. ఆ తర్వాత క్రియాశీల శారీరక వ్యాయామాల ప్రక్రియ (రిహాబిలిటేషన్) ద్వారా రోగులు సాధారణ జీవితాన్ని గడిపేలా ఈ చికిత్సా విధానం తోడ్పడుతుందని డాక్టర్ తపస్వి వివరించారు . ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్ సీనియర్ మేనేజర్ పరమేష్ , అసిస్టెంట్ మేనేజర్ బాలకృష్ణ పాల్గొన్నారు .

## నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు

పార్టీ కోసం కష్టపడే నాయకులకు,కార్యకర్తలకు అండగా ఉంటాం

రైతుల సంక్షేమం కోసం కృషి చేయాలి

ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు



పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి జులై 15 (లోకల్ గైడ్ తెలంగాణ)మేడ్చల్ జిల్లా అధ్యక్షులు నియోజకవర్గ ఇంచార్జి (వజ్రేశ్) జంగయ్య యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై నాయకులు,కార్యకర్తలకు పలు సూచనలు చేసిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ముందుగా పలువురు నాయకులు గజమాలలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావుమాట్లాడుతూముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరు కావడం జరిగిందని అలాగే మేడ్చల్ నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. రాష్ట్రలో సింగిల్ విండో చైర్మన్ల నియామకం జరుగుతున్న నేపథ్యంలో భాగంగా మేడ్చల్ నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసుకొని వారి ఏకాభిప్రాయం ప్రకారమే 6 సింగిల్ విండో చైర్మన్ల, డైరెక్టర్ల నియామకంపై పేర్లను స్వీకరించి పార్టీ అధిష్టానానికి ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని అలాగే నాయకులు,కార్యకర్తల అభిప్రాయం ప్రకారమే నియామకం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఎక్కడ కూడా ఇబ్బంది లేకుండా నియామక ప్రక్రియ చేపట్టాలని సూచించడం జరిగిందని తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గంలో పార్టీ పటిష్టంగా ఉండటంతో కాంగ్రెస్ అధిష్టానం ప్రత్యేక దృష్టి మేడ్చల్ కార్పొరేషన్ పై పెట్టి రానున్న రోజుల్లో జరగబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో 90% గెలిపించే విధంగా కృషి చేయాలని నాయకులను కోరారు అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్లడం జరుగుతుంది అలాగే మేడ్చల్ నియోజకవర్గం లో రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అలాగే ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ మాజీ జడ్పీ చైర్మన్ శరత్ చంద్ర రెడ్డి,మున్సిపల్ చైర్పర్సన్ శిరీషకృష్ణ రెడ్డి కార్పొరేటర్లు, కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సిర్పూర్(టి)పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)సిర్పూర్(టి)పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ నితికా పంత్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలను,రికార్డులను,కేసుల దర్యాప్తు పురోగతిని పరిశీలించి ఎస్ఐ సాగర్ కు పలు సూచనలు చేసారు.అంతర్రాష్ట్ర సరిహద్దు మార్గాలపై నిరంతరం నిఘా ఉంచడంతో పాటు,అనుమానాస్పద వాహనాలు,వ్యక్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.అదేవిధంగా సరిహద్దు ప్రాంతాల్లో అక్రమ కార్యకలాపాల నియంత్రణకు వాహన తనిఖీలు,రాత్రి గస్తీ మరియు సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు.పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల వివరాలు,పెండింగ్ కేసులు,దర్యాప్తులో ఉన్న కేసుల పురోగతి,నేర పరిశోధనకు సంబంధించిన రికార్డులను ఎస్పీ పరిశీలించారు.కేసుల దర్యాప్తును వేగవంతం చేసి,నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని అధికారులకు సూచించారు.పోలీస్ స్టేషన్ లో గల సీసీ కెమెరాలను పరిశీలించి,నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని,ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులపై పోలీసు సిబ్బంది తక్షణమే స్పందించి,చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని,అక్రమ మద్యం,గంజాయి,బెట్టింగ్,జూదం,మట్కా వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి,వాటికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు,విధుల్లో క్రమశిక్షణ,ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించడం ప్రతి పోలీస్ సిబ్బంది బాధ్యత అని ఎస్పీ సూచించారు.

## దుర్గాబాయి దేశ్‌ముఖ్ జయంతి -- యువ నైపుణ్య దినోత్సవం నిర్వహించిన త్రివేణి



లోకల్ గైడ్ : ఖమ్మం: ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో బుధవారం దుర్గాబాయి దేశ్‌ముఖ్ జయంతితో పాటు అంతర్జాతీయ యువ నైపుణ్య దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గాబాయి దేశ్‌ముఖ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె దేశసేవ, మహిళా సాధికారత, విద్యా వికాసానికి చేసిన విశిష్ట సేవలను విద్యార్థులకు వివరించారు.అలాగే అంతర్జాతీయ యువ నైపుణ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థుల్లో నైపుణ్యాల అభివృద్ధి, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ, విద్యతో పాటు నైపుణ్యాలే విద్యార్థులను భవిష్యత్‌లో విజయవంతులను చేస్తాయని అన్నారు. దుర్గాబాయి దేశ్‌ముఖ్ సేవా భావాన్ని ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని సూచించారు.ప్రిన్సిపల్ పి. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో ప్రజాసేవా దృక్పథం, నాయకత్వ లక్షణాలు, జీవన నైపుణ్యాలను పెంపొందించే కార్యక్రమాలను త్రివేణి పాఠశాల నిరంతరం నిర్వహిస్తోందని తెలిపారు. ప్రతి విద్యార్థి విద్యతో పాటు కనీసం ఒక నైపుణ్యాన్ని అలవర్చుకొని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్‌పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టి ఆర్ ఎస్ నారాయణపేట నియోజకవర్గ ఇంచార్జిగా గవినోళ్ల



నారాయణపేట జూలై 15:తెలంగాణ రక్షణ సేన పార్టీ రాష్ట్రవ్యాప్తంగా సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేసే క్రమంలో నియోజకవర్గ ఇంచార్జిల నియామకాలను చేపట్టింది. ఈ సందర్భంగా పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత రాష్ట్రంలోని 23 మంది నియోజకవర్గ ఇంచార్జిలను నియమించా రు.ఈ నియామకాలలో భాగంగా నారాయణపేట నియోజకవర్గ ఇంచార్జిగా గవినోళ్ల శ్రీనివాస్‌ను నియమించారు.ఈ సంద ర్భంగా గవినోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవితకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు, తెలంగాణ ఆత్మగౌరవం మరియు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నారాయణపేట నియోజ కవర్గంలో పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడానికి కృషి చేస్తానని చెప్పారు.పార్టీ బలోపేతానికి కార్యకర్తలు, నాయకులు, అభిమానులందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని, తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని గవినోళ్ల శ్రీనివాస్ తెలిపారు.

## అమర రాజా బ్యాటరీ సెల్ తయారీ ప్లాంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి -- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్






(లోకల్ గైడ్ షాద్నగర్ )మహబూబ్‌నగర్ జిల్లా దివిటిపల్లిలో ఏర్పాటు చేసిన ప్రతిష్ఠాత్మక అమర రాజా బ్యాటరీ సెల్ తయారీ ప్లాంట్ ను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు నేడు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ శ్రీ వీర్లపల్లి శంకర్ గారు పాల్గొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో భారీ పెట్టుబడులతో నిర్మితమైన అమర రాజా గిగా కారిడార్ సెల్ తయారీ యూనిట్ ను ముఖ్యమంత్రి రిబ్బన్ కట్ చేసి అధికారికంగా ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, బ్యాటరీ తయారీ రంగంలో చైనా గుత్తాధిపత్యానికి తెలంగాణ నుంచే గట్టి పోటీ ఇవ్వనున్నామని, భవిష్యత్ సాంకేతికతకు అవసరమైన ఎనర్జీ స్టోరేజ్ రంగంలో తెలంగాణ కీలక కేంద్రంగా ఎదుగుతుందని తెలిపారు. ఈ ప్లాంట్ ద్వారా ముఖ్యంగా పాలమూరు యువతకు వేలాది ఉపాధి అవకాశాలు లభించనున్నాయని, రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి ఇది ఒక మైలురాయిగా నిలుస్తుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీ జూపల్లి కృష్ణారావు , వాకిటి శ్రీహరి , ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, అమర రాజా బ్యాటరీస్ మేనేజింగ్ డైరెక్టర్ గల్లా జయదేవ్,స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి , దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి పాఠశాలలో ఎన్‌సీసీ క్యాడెట్స్ ఎంపిక



లోకల్ గైడ్ : ఖమ్మంఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఎన్‌సీసీ క్యాడెట్స్ ఎంపిక ప్రక్రియను 11వ బెటాలియన్ ఎన్‌సీసీ ఖమ్మం కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సంజయ్ కుమార్, చీదీ/హాబఎ లక్ష్మణ్ వాబుల్, నాూం ప్రశాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఎంపికలో భాగంగా 25 సీట్ల భర్తీకి 85 మంది విద్యార్థులు పాల్గొనగా వారికి ఫిజికల్ టెస్ట్, జీకే (50 మార్కులు) రాత పరీక్ష, ఇండివిడ్యువల్ ఇంటర్వ్యూ నిర్వహించి, ప్రతిభ ఆధారంగా 25 మంది విద్యార్థులను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ మాట్లాడుతూ, ఎన్‌సీసీ విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, దేశభక్తిని పెంపొందిస్తుందని తెలిపారు. ప్రిన్సిపాల్ పి. రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, ఎన్‌సీసీ విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఎన్‌సీసీ సెకండ్ ఆఫీసర్ వి. శ్యామ్ సింగ్ సమన్వయం చేయగా, ఉపాధ్యాయ బృందం సహకరించగా,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## అసంపల్లి పద్మకు మహానంది అవార్డు




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)జై తెలంగాణ ఆల్ మ్యారేజ్ బ్యూరో అసోసియేషన్ ఆధ్వర్యంలో పద్మశ్రీ మ్యారేజ్ బ్యూరో నిర్వాహకురాలు జై తెలంగాణ ఆల్ మ్యారేజ్ బ్యూరో అసోసియేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆసం పెల్లి పద్మ హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య కళాభవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహానంది అవార్డు అందుకున్నారు.ఈ అవార్డును మాజీ తొలి ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య,అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ పాముల రమణ లు అందజేసారు.మ్యారేజ్ బ్యూరో రంగంలో విశిష్ట సేవలు,గత15ఏళ్ల నుండి ఆమె చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు దక్కించుకున్నారు.ఈ సందర్భంగా పలువురు మ్యారేజ్ బ్యూరోలు ఆమెను ప్రత్యేకంగా అభినందించారు.తనపై నమ్మకంతో గౌరవించిన జై తెలంగాణ ఆల్ మ్యారేజ్ బ్యూరో అసోసియేషన్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కరువు బత్యంతో 50 శాతం పెన్షన్ పెంచాలని వినతి..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)కరువు భత్యంతో కూడిన 50శాతం కోల్ మైన్స్ పెన్షన్ పెంచేవిధంగా కృషి చేయాలని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు మంగళవారం రాత్రి మంచిర్యాల జిల్లా కేంద్రంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.సింగరేణి పర్యటనలో భాగంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు గార్డెన్ లో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు సింగరేణిలో మృత్యు గృహాలాంటి బొగ్గు గనుల్లో ప్రాణాలను సైతం పనంగా పెట్టి సింగరేణి వేల కోట్ల లాభాల బాటలో పయనింప చేయడానికి పాటు పడిన సుమారు 80వేల సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు అదే విధంగా కోల్ ఇండియా వ్యాప్తంగా పదవి విరమణ చేసిన బొగ్గు పెన్షన్ దారులకు గత 25సంవత్సరాల కాలం నుండి పెంపుదలకు నోచుకోని కోల్ మైన్స్ పెన్షన్ ను కరువు భత్యంతో కూడిన 50శాతం వరకు పెన్షన్ పెంచే విధంగా కృషి చేయాలని ఆయనను కోరారు.అదేవిధంగా అతి తక్కువ పెన్షన్ 300నుండి 1000లోపల బొగ్గు గనుల పెన్షన్ దారులకు కనీస పెన్షన్ నెలకు15వేలుగా నిర్ణయించాలని,సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డు ద్వారా 8లక్షలకు బదులు 25లక్షల వరకు పెంచాలని,2016 నుండే పెరిగిన 20లక్షల గ్రాట్యుటీ చెల్లించే విధంగా కృషి చేయాలని,ముఖ్యంగా సింగరేణిలో మారు పేర్లను సరి చేసే ప్రక్రియను వెంటనే చేపట్టాలని,సింగరేణి స్థలాలలో నిర్మించుకున్న ఇళ్ల పట్టాలు ఇవ్వాలని,12వ వేతన ఒప్పంద కమిటీని ఏర్పాటు చేయాలని,తాడిచెర్ల 2బొగ్గు బ్లాక్ ను కేటాయించిన మాదిరిగానే సింగరేణి పరిధిలో సర్వే పూర్తి అయిన శ్రావణ్ పల్లి,ఆర్ కె 6 బొగ్గు బ్లాక్ లను కూడా సింగరేణికే కేటాయించాలని కోరారు.సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి విశ్రాంత కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య,గౌరవ అధ్యక్షుడు రాళ్లబండి రాజం,ప్రధాన కార్యదర్శి పుదారి నర్సయ్య ఉపాధ్యక్షులు ఎ గంగయ్య,నాయకులు ఎం అంజయ్య,పోతురాజుల చంద్రయ్య,ఎన్నం శంకర్,ఇరుకుల్ల జనార్దన్,డి పోచయ్య,ఎల్ లక్ష్మయ్య,టి జనార్దన్ స్వామి,చుంచు గురువయ్య తదితరులు పాల్గొన్నారు.

## రమణమూర్తిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం: ఆర్ఎస్‌డీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పల్లెటూరు ప్రసాద్

**దాడికి పాల్పడిన వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్**



లోకల్ గైడ్ సిద్దిపేట, జూలై 15:బుధవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో నిన్న మంగళవారం బీఆర్‌కే న్యూస్ టీవీ లైవ్ డిబేట్‌లో జై భారత్ మూవ్‌మెంట్ నాయకుడు, విద్యావేత్త, విజయ విహారం పత్రిక సంపాదకులు రమణమూర్తిపై సహ-ప్యానలిస్ట్ ధర్మవీర్ కశ్యప్ రెడ్డి చేసిన భౌతిక దాడిని ఆర్ఎస్‌డీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, న్యాయవాది పల్లెటూరు ప్రసాద్ తీవ్రంగా ఖండించారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భావప్రకటన స్వేచ్ఛను హింసతో, మతోన్మాదంతో అణచివేయాలని చూడడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. చర్చల్లో వాదనను వాదనతోనే ఎదుర్కోవాలని, భౌతిక దాడులకు పాల్పడటం సహించరానిదని పేర్కొన్నారు.రమణమూర్తిపై దాడికి పాల్పడిన వ్యక్తిపై చట్టప్రకారం తక్షణమే కఠిన క్రిమినల్ చర్యలు తీసుకుని వెంటనే అరెస్ట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడేందుకు ప్రజాస్వామ్యవాదులు, మానవతావాదులు ఏకమవ్వాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ హక్కులను హరించే అరాచక శక్తులను ప్రజలంతా ఐక్యంగా ఎదుర్కోవాలని ఆయన అన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ.



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి తిలక్ గ్రౌండ్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూలు బ్యాగులు పంపిణీ చేశారు. టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ సహకారంతో పట్టణంలోని సుభాష్ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు సుమారు 50మందికి బ్యాగులు,ఇతర వస్తువులు అందజేసినట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి హాజరై పరికరాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సంతోషి రాణి,అసోసియేషన్ సభ్యులు రంగ రామన్న,రత్నం రాజం,గెల్లి జయరాం యాదవ్,సుదగొని నాగేందర్ గౌడ్,ఏనుగు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణను ప్రపంచంలోనే అత్యుత్తమ పెట్టుబడుల గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం-ముఖ్య మంత్రి ఏ. రేవంత్ రెడ్డి.

భారత్ ఫ్యూచర్ సిటీలో అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏ డబ్ల్యూఎస్ ) డేటా సెంటర్ కు శంకుస్థాపన సీఎం రేవంత్ రెడ్డి.









రంగారెడ్డి జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ ): తెలంగాణను ప్రపంచంలోనే అత్యంత అభివృద్ధి చెందిన పెట్టుబడుల గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం భారత్ ఫ్యూచర్ సిటీలో అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏ డబ్ల్యూ ఎస్ ) డేటా సెంటర్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ ద్వారా ప్రపంచ స్థాయి కాలుష్యరహిత, అత్యాధునిక నగరాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. గతంలో నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్‌కు 100కు పైగా దేశాల ప్రతినిధులు, వేలాది కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. ఫార్చ్యూన్--500 సంస్థల పెట్టుబడులను తెలంగాణకు ఆకర్షించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. ప్రస్తుతం దేశ జనాభాలో తెలంగాణ వాటా సుమారు 2.5 శాతం మాత్రమే ఉన్నప్పటికీ, దేశ జీడీపీలో రాష్ట్రం వాటా 5 శాతం ఉందని, దానిని 2047 నాటికి 10 శాతానికి పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ లక్ష్య సాధనకు భారీ పెట్టుబడులు, అత్యాధునిక మౌలిక వసతులు, విస్తృత ఉపాధి అవకాశాలు అవసరమని పేర్కొంటూ, తెలంగాణ--2047 అభివృద్ధి విధానాన్ని అంతర్జాతీయ నిపుణుల సూచనలతో రూపొందించినట్లు తెలిపారు. సింగిల్ విండో విధానం, పారదర్శక అనుమతుల వ్యవస్థ, వేగవంతమైన భూ కేటాయింపులతో పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణాన్ని ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. పెట్టుబడిదారుల సమస్యలను ప్రతి నెల స్వయంగా సమీక్షించి తక్షణ పరిష్కారం అందిస్తామని హామీ ఇచ్చారు. పారిశ్రామిక, పర్యాటక, ఇంధన, క్రీడలు, ఆరోగ్యం, సంక్షేమ రంగాలకు సమగ్ర విధానాలను రూపొందించామని, నాణ్యమైన విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ద్వారా యువతకు ప్రపంచ స్థాయి అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. అమెజాన్ డేటా సెంటర్ ఏర్పాటుతో తెలంగాణలో డేటా సెంటర్ ఎకోసిస్టమ్ మరింత బలోపేతం అవుతుందని, దీనివల్ల ఐటీ, సాఫ్ట్‌వేర్, అనుబంధ పరిశ్రమలు పెద్ద ఎత్తున రాష్ట్రానికి వచ్చే అవకాశముందని తెలిపారు.హైదరాబాద్‌ను కాలుష్యరహిత, సుస్థిర మహానగరంగా తీర్చిదిద్దేందుకు ఎలక్ట్రిక్ బస్సులు, ఈవీ వాహనాలకు ప్రోత్సాహకాలు, పన్ను మినహాయింపులు వంటి చర్యలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఢిల్లీ కాలుష్యం, ముంబై వరదలు, బెంగళూరు ట్రాఫిక్ సమస్యలు వంటి పరిస్థితులు హైదరాబాద్‌లో తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో నగరాభివృద్ధి చేపడుతున్నామని తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్ వెలుపల, రీజినల్ రింగ్ రోడ్ లోపల ఉన్న విస్తార ప్రాంతాన్ని తయారీ పరిశ్రమల కేంద్రంగా అభివృద్ధి చేసి, విద్యుత్, నీరు, భూమి, అనుమతులు, నైపుణ్యంతో కూడిన మానవ వనరులను అందుబాటులో ఉంచడం ద్వారా భారీ పెట్టుబడులను ఆకర్షించి లక్షలాది ఉద్యోగాలను సృష్టిస్తామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా రైతులు ఫ్యూచర్ సిటీ, రీజినల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్ల అభివృద్ధి కోసం భూములు అందించి రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న సహకారాన్ని ప్రభుత్వం ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటుందని తెలిపారు. రైతులకు న్యాయమైన, మెరుగైన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. చివరగా అమెజాన్ వెబ్ సర్వీసెస్ యాజమాన్యానికి, ప్రతినిధులకు అభినందనలు తెలియజేస్తూ, అవసరమైన అన్ని అనుమతులను ప్రభుత్వం అత్యంత వేగంగా మంజూరు చేస్తుందని హామీ ఇచ్చారు. తెలంగాణ అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములుగా కొనసాగాలని సంస్థను కోరారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టి నాయకత్వంలో తెలంగాణను 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ూాబొ) డేటా సెంటర్‌కు భూమిపూజ కార్యక్రమం నిర్వహించడం తెలంగాణకు గర్వకారణమని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు రాష్ట్రంలో డిజిటల్ మౌలిక సదుపాయాల విస్తరణకు, పెట్టుబడుల ఆకర్షణకు, ఉపాధి అవకాశాల కల్పనకు కీలక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. ప్రభుత్వం పరిశ్రమలకు నియంత్రణ సంస్థగా కాకుండా సహాయకుడిగా (ఖీఎఆశ్రీఛ్శీతీ) వ్యవహరిస్తోందని, పెట్టుబడిదారులకు అవసరమైన భూమి, అనుమతులు, మౌలిక సదుపాయాలు వేగంగా అందించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యతగా భావిస్తోందన్నారు. రాష్ట్రంలో ప్రత్యేక డేటా సెంటర్ పార్క్ ఏర్పాటు చేసి, నిరంతర విద్యుత్ సరఫరా, నీటి వసతి, రహదారులు, కనెక్టివిటీతో కూడిన సమగ్ర మౌలిక సదుపాయాలను కల్పించనున్నట్లు తెలిపారు. కృత్రిమ మేధస్సు (ూ×) విస్తరణతో పెరుగుతున్న డేటా ప్రాసెసింగ్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని తెలంగాణను అత్యాధునిక డిజిటల్ మౌలిక వసతుల కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీని పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక విధానాలు, వేగవంతమైన అనుమతి వ్యవస్థతో రూపొందించామని, పెట్టుబడిదారులు ఆశించిన దానికంటే వేగంగా సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి, ప్రభుత్వ సలహాదారు కె. రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్ సి డి ఏ ) కమిషనర్ శశాంక, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు కె.కిరణ్మయి, కె.చంద్రారెడ్డి, అమెజాన్ వెబ్ సర్వీసెస్ ప్రతినిధులు విక్రమ్, అనురాగ్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సందినేని లచ్చయ్య జ్ఞాపకార్థంగ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులతో మొక్కను నాటించడం





పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూలై 15 (లోకల్ గైడ్ తెలంగాణ) నారాయణపూర్ గ్రామములో ఇటీవల మృతి చెందిన సందినేని లచ్చయ్య జ్ఞాపకార్థంగ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులతో మొక్కను నాటించడం జరిగింది.వారి కుటుంబ సభ్యులకు ఈ మొక్క మీ నాన్నతో సమానం కాబట్టి దీనిని జాగ్రత్తగా పెంచాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సతీష్ 6వ వార్డు సభ్యులు మండల సదానందం 3వ వార్డు సభ్యులు గాజుల శ్రీకాంత్ పంచాయతీ కార్యదర్శి ఫీల్డ్ అసిస్టెంట్ కుడుదల కుమార్ పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన బోయిని జగన్‌ను పరామర్శించిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

భూంపల్లి గ్రామంలో బాధితుడిని కలిసి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న చైర్మన్.. వైద్యుల సూచనలు పాటించాలని సూచన




**లోకల్ గైడ్ అక్బర్ పెట్ భూంపల్లి, జూలై 15: ఇటీవల ప్రమాదంలో కాలుకు తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతున్న భూంపల్లి గ్రామానికి చెందిన బోయిని జగన్‌ను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య బుధవారం ఆయన స్వగృహంలో పరామర్శించారు.ఈ సందర్భంగా జగన్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న చైర్మన్ వెంకటయ్య, వైద్యుల సూచనలను తప్పనిసరిగా పాటిస్తూ తగిన విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. త్వరగా కోలుకుని సాధారణ జీవితంలోకి రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో భూంపల్లి సర్పంచ్ జన్నారెడ్డి, ఉపసర్పంచ్ బాల్శెట్టి అనూష నందం, దుబ్బాక మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు ఆస యాదగిరి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.**

## పోలీసుల మెరుపు దాడులు: గుడుంబా స్వాధీనం, బెల్లం పానకం ధ్వంసం




భూపాలపల్లి: (లోకల్ గైడ్ ప్రతినిధి)భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని అప్పాజిపేట గ్రామ పరిధిలో బుధవారం పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. జిల్లా పోలీసు శాఖ అక్రమ గుడుంబా తయారీ, రవాణా, మరియు విక్రయాల నిర్మూలనకు చేపట్టిన ప్రత్యేక చర్యల్లో భాగంగా పలిమెల ఎస్ఐ శశాంక్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ఈ దాడులు జరిపారు.ఈ దాడుల సందర్భంగా అక్రమంగా నిల్వ ఉంచిన05 లీటర్ల గుడుంబాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే గుడుంబా తయారీ కోసం సిద్ధంగా ఉంచిన సుమారు 30 లీటర్ల బెల్లం పానకాన్ని అక్కడికక్కడే ధ్వంసం చేశారు. ఈ ఘటనకు సంబంధించి నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో అక్రమ గుడుంబా తయారీ, రవాణా లేదా విక్రయాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గుడుంబా సేవించడం వల్ల ఆరోగ్యం క్షీణిస్తుందని, ప్రజలు ఇటువంటి అక్రమ వ్యసనాలకు, కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు.తమ గ్రామాలు లేదా పరిసర ప్రాంతాల్లో ఎక్కడైనా గుడుంబా తయారీ, నిల్వ లేదా విక్రయాలు జరుగుతున్నట్లు గమనించినట్లయితే, వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని పలిమెల పోలీసులు కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

## 11 ఏళ్ల సాన్వి లట్టాల చరిత్ర సృష్టించింది -- శ్రీకాకుళం జిల్లా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో మూడు స్వర్ణ పథకాలు



కుత్బుల్లాపూర్ జులై 15 (లోకల్ గైడ్ ప్రతినిధి)శ్రీకాకుళంలో జూలై 11, 12 తేదీల్లో నిర్వహించిన శ్రీకాకుళం జిల్లా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్--2026లో మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీకి చెందిన 11 ఏళ్ల సాన్వి లట్టాల అపూర్వమైన చరిత్ర సృష్టించింది.అండర్-13, అండర్-15, అండర్-17 బాలికల సింగిల్స్ విభాగాల్లో వరుసగా విజేతగా నిలిచి మూడు స్వర్ణ పతకాలు కైవసం చేసుకుంది. ఒకే జిల్లా ఛాంపియన్‌షిప్‌లో ఈ మూడు విభాగాల్లో విజేతగా నిలిచిన మొట్టమొదటి బాలికగా సాన్వి జిల్లా బ్యాడ్మింటన్ చరిత్రలో తన పేరును చిరస్థాయిగా నిలిపింది.ఇంకా విశేషమేమిటంటే, టోర్నమెంట్ మొత్తం ఒక్క మ్యాచ్‌లో కూడా ఒక్క సెట్‌ను కూడాకోల్పోకుండా అద్భుతమైన ఆటతీరుతో ప్రత్యర్థులపై పూర్తిఆధిపత్యం ప్రదర్శించింది.ఫైనల్ ఫలితాలుఅండర్-13 బాలికల సింగిల్స్ ఫైనల్ సాన్వి లట్టాల -- రామ కేతనపై విజయం స్కోరు: 15-8, 15-7అండర్-15 బాలికల సింగిల్స్ ఫైనల్ సాన్వి లట్టాల -- చిత్రి జ్యోత్స్నపై విజయం స్కోరు: 15-6, 15-9అండర్-17 బాలికల సింగిల్స్ ఫైనల్ సాన్వి లట్టాల -- మోక్షిత నందినిపై విజయం స్కోరు: 15-7, 15-8ఈ అద్భుత విజయంతో సాన్వి లట్టాల త్వరలో జరగనున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో శ్రీకాకుళం జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించే అర్హత సాధించింది.టోర్నమెంట్ ముగింపు సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవానికి శ్రీకాకుళం ఎమ్మెల్యే శ్రీ గొండు శంకర్ గారు, జాయింట్ కలెక్టర్ శ్రీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఐఏఎస్ గారు, శ్రీకాకుళం జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ సాగర్ గారు, చైర్మన్ శ్రీ రాజేంద్రన్ గారు, సీఈఓ శ్రీ సూరిబాబు గారు ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలకు ట్రోఫీలు, పతకాలు అందజేశారు.ఈ సందర్భంగా అతిథులు సాన్వి లట్టాల సాధించిన అరుదైన విజయాన్ని అభినందిస్తూ, రాష్ట్ర స్థాయిలోనూ ఇదే విజయపరంపర కొనసాగించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీ గ్రూప్ వ్యవస్థాపకులు మరియు చైర్మన్ శ్రీ వేణు ముప్పాల మాట్లాడుతూ,కేవలం 11 ఏళ్ల వయస్సులోనే మూడు వేర్వేరు విభాగాల్లో జిల్లా ఛాంపియన్‌గా నిలిచి, ఒక్క సెట్ కూడా కోల్పోకుండా చరిత్ర సృష్టించడం ఎంతో గర్వకారణం. సాన్వి విజయం ఆమె కృషి, క్రమశిక్షణ, పట్టుదలకు నిదర్శనం. మా అకాడమీ లక్ష్యం జాతీయ, అంతర్జాతీయ స్థాయి ఛాంపియన్లను తయారు చేయడం. సాన్వి విజయం ఆ లక్ష్యానికి తొలి అడుగు మాత్రమే. భవిష్యత్తులో మరెందరో క్రీడాకారులు ఇలాంటి విజయాలు సాధించి శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్‌కు కీర్తి తీసుకురావాలని ఆశిస్తున్నాము.” అని అన్నారు.సాన్వి లట్టాల సాధించిన ఈ చారిత్రాత్మక త్రిబుల్ గోల్డ్ విజయం శ్రీకాకుళం జిల్లా బ్యాడ్మింటన్ చరిత్రలో ఒక మైలురాయిగా నిలవడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా యువ బ్యాడ్మింటన్ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని క్రీడా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# మమ్మల్ని ఏం చేద్దామనుకున్నారు...?



ప్రాజెక్టు కోసం మా భూమిని లాక్కుంటే మేం ఎలా బతకాలి. ప్రాజెక్టు కోసం భూములు తీసుకుంటున్న మీరు భూ బాధితులు, కనీసం గ్రామ సర్పంచ్ కి కూడా సమాచారం ఇవ్వకపోవడం విడ్డూరం – బి మోహనాచారి పద్మారం సర్పంచ్.

లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు భూమి సర్వేకు వచ్చిన అధికారులను అడ్డుకున్న రైతులు వివిధ పార్టీల రాజకీయ నాయకులు. రైతులకు నచ్చచెప్పేందుకు ప్రయత్నించిన అధికారులను తిరిగి వెనక్కి పంపిన భూ బాధితులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు.

భూములు సర్వే చేయకుండానే వెనుదిరిగిన అధికారులు.

రంగారెడ్డి జిల్లా బ్యూరో/ జిల్లేడు చౌదరి గూడెం

(లోకల్ గైడ్ ): లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు నిర్మాణ కోసం తీసుకొనే భూములకు ఎలాంటి నష్టపరిహారం ప్రకటించకుండానే అధికారులు సర్వే చేయడానికి ఎలా వస్తారని భూ బాధితులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయమే జీవనాధారంగా బతుకుతున్న మమ్మల్ని ఈ ప్రభుత్వం భూములు తీసుకోని ఏం చేద్దామనుకొంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం రంగారెడ్డి పాలమూరు ( లక్ష్మీదేవి పల్లి) ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములను సేకరించేందుకు సర్వేకు వచ్చిన అధికారులను భూములకు నష్టపరిహారం ప్రకటించే వరకు మా భూముల్లో ఎలాంటి సర్వే చేయొద్దని అడ్డుకున్నారు. దీంతో కొద్దిసేపు అక్కడ ఆందోళన పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం భూమిని తీసుకునే రైతులకు ఇప్పటివరకు ఒక ఎకరాకు ఏం ధర ఇస్తారు..? భూములు కోల్పోతున్న రైతు కుటుంబాలకు ఎలాంటి హామీ ఇస్తారు..? ఇక్కడి భూములకు బదులుగా మరోచోట బాధితులకు భూములు ఇస్తారా..? ప్రభుత్వం నుంచి భూ బాధితులకు ఎలాంటి హామీలు ఇవ్వకుండాకు ఎలా సర్వే చేపడతారని రైతులు...? గ్రామ సర్పంచ్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రశ్నించారు. మా భూములకు నష్టపరిహారం ప్రకటించే వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని రైతులు అధికారులకు అడ్డంగా బైఠాయించారు.

భూములు కోల్పోయే రైతులకు ఎలాంటి నష్టపరిహారం ముందుగా ప్రకటించాలి. ప్రాజెక్టులో భూములు కోల్పోయే రైతులు, బాధితులకు ఇలాంటి నష్టపరిహారం ఇస్తారు ముందుగా ప్రకటించాలని రైతులు బాధితులు డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు లబ్ధి చేకూరుస్తారో అధికారుల ప్రకటిస్తే మంచిదని పద్మారం గ్రామ సర్పంచ్ వి.మోహనా చారి, మాజీ ఎంపీటీసీలు బొమ్మగల మానయ్య, దాని గళ్ళ రాములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెనిగారి నర్సింలు, ఇతర వివిధ పార్టీల నాయకులు, భూ బాధితులు, రైతులు అధికారులను కోరారు. రైతులు నష్టపోయే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటే ఏమాత్రం సహించేది లేదన్నారు. అయితే ముందస్తుగా ప్రాథమిక సర్వే చేస్తే తప్ప ఏ ఏ భూములు ప్రాజెక్టులోకి వస్తున్నాయానేది అధికారులకు తెలుస్తుంది అన్నారు. తదనంతరం భూములు కోల్పోతున్న రైతులు, బాధితులకు కూడా స్పష్టంగా తెలుస్తుందన్నారు. అందుకోసం ముందస్తుగా సర్వే చేస్తేనే మంచిదన్నారు. అనంతరం రైతులతో కలిసి గ్రామ సర్పంచ్ మోహనా చారి, మాజీ ఎంపీటీసీలు బొమ్మగల మాణయ్య, దాని గళ్ళ రాములు, మాజీ సింగల్ విండో డైరెక్టర్ సాయిబు గారి నారాయణ, , మల్లేష్, రమేష్ బి ఆర్ ఎస్, కాంగ్రెస్, బిజెపి ఇతర పార్టీల నాయకులు, రైతులు, భూబాధితులతో కలిసి అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న రైతులు బాధితుల డిమాండ్స్ ఈ విధంగా ఉన్నాయి.

రైతులకు 1 ఎకరానికి ఒక కోటీ రూపాయలు, 3. ప్రతి రైతు కుటుంబం నుంచి ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. 4 భూమి కోల్పోయిన రైతుకు 1 ఎకరానికి భూమిపై 120 గజాల ప్లాటు కేటాయించాలి. అదే విధంగా ప్రతి రైతుకు మరో 120 గజాల ప్లాటు కేటాయించాలి. 5. భూమి కోల్పోయిన కుటుంబాలకు ఉపాధి హామీ క్రింద ప్రతి నెల ?50,000 చొప్పున 20 సంవత్సరాల వరకు భృతి చెల్లించాలి. 6. భూమి కోల్పోయిన రైతులకు వారి పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థలలో ఉచిత విద్యను అందించాలి. 7. భూసేకరణ బాధితుల నిరుద్యోగ యువతకు ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. 8. ప్రాజెక్టు వల్ల నష్టపోయిన బాధితులందరికీ న్యాయం చేయాలి. 9. భూమి కోల్పోయిన రైతులకు ఇచ్చిన హామీలను ఒకే దశలో అమలు చేయాలి. 10) భూ నిర్వాసితులకు ప్రభుత్వం ద్వారా ఉచిత విద్యను అందించాలి. 11) భూ నిర్వాసితుల పిల్లలకు గురుకులల్లో ప్రత్యేక సీట్లు కల్పించాలి. 12) అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగ అవకాశం కల్పించాలి. 13) భూ నిర్వాసితులకు ఆరోగ్య కార్డు లు ఇవ్వాలి. ప్రతి కుటుంబానికి రూ. 25 లక్షల వరకు ఆరోగ్య భద్రత కల్పించాలి. 14) ప్రభుత్వ పథకాలలో భూ నిర్వాసితులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి. 15) భూ నిర్వాసితుల పిల్లలకు హాస్టల్ గదులు కేటాయించాలని జిల్లెట్ చౌదరి గూడెం మండలం తహసిల్దార్ జగదీశ్వర్ కు వినతి అందజేశారు.



## రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసిన తహసిల్దార్ జగదీశ్వర్..



ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములు తీసుకొనే రైతులు, బాధితులకు ప్రభుత్వం తగిన నష్టపరిహారం ఇస్తుందని జిల్లేడు చౌదరిగుడా మండలం తహసిల్దార్ జగదీశ్వర్ రైతులకు తెలిపారు. ముందుగా అధికారులు సర్వే చేసేందుకు నీటిపారుదల శాఖ, సర్వేర్లు, రెవెన్యూ అధికారులు వచ్చారని మీరు వారికి సహకరించాలని కోరారు. రైతుల డిమాండ్స్ ఏమున్నా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఎవరు కూడా ఆందోళన చెందవద్దని నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. రైతులు బాధితులు సర్వే చేయవద్దని మొండికేయడంతో వెనక్కి వెళ్లినట్టు తెలిపారు.

## నష్ట పరిహారం ప్రకటించకుండానే అధికారులు సర్వేలు ఎలా చేపడతారు...?

### పద్మారం గ్రామ సర్పంచ్ వి. మోహన చారి.



రైతులకు ఉన్న కొద్దిపాటి భూముల్లో వ్యవసాయం చేసుకుని బ్రతికే రైతుల భూములను ప్రాజెక్టు కోసం తీసుకుంటే రైతులు ఎలా బతుకుతారని పద్మారం గ్రామ సర్పంచ్ మోహనాచారి ప్రశ్నించారు. భూములు కోల్పోయే రైతులకు ఇలాంటి నష్టపరిహారం ఇస్తారు...? వారి కుటుంబం ఎలా బతుకుతుంది అనే అంశాలను ప్రభుత్వం ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ప్రాజెక్టు కోసం తీసుకునే భూముల్లో సర్వే కొచ్చిన అధికారులు కనీసం గ్రామ సర్పంచ్, భూ బాధితులకు ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడం విచారకరమన్నారు. ఇది సరైన విధానం కాదన్నారు. రైతులకు ఎలాంటి నష్టం జరిగినా చూస్తూ ఊరుకోబోమని, భూ బాధితులు, భూములు కోల్పోతున్న రైతులతో న్యాయపోరాటం చేస్తామన్నారు. సర్వేకు వచ్చిన అధికారులు ఇక్కడ ఎలాంటి సర్వే చేయవద్దని చెప్పారు. ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న రైతులు, భూ బాధితులతో చర్చించి రాతపూర్వకంగా వినతి పత్రాలను ఇస్తామని అధికారులకు తెలిపారు.

## ప్రాజెక్టు నిర్మాణానికి ఎలాంటి అభ్యంతరం లేదు- చెనిగారి నర్సింలు

### పద్మారం గ్రామం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు .



లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు నిర్మాణానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే భూములు కోల్పోతున్న రైతులకు ఎలాంటి నష్టపరిహారం ఇస్తారో చెప్పాలని పద్మారం గ్రామం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింలు అన్నారు. చాలామంది రైతులు ప్రాజెక్టు నిర్మాణానికి భూములు ఇచ్చేందుకు సానుకూలంగా ఉన్నారన్నారు. అయితే భూములు కోల్పోయే రైతులకు ఎలాంటి నష్టపరిహారం ఇస్తారు, ఇంకా ఏమేమి ఆయా కుటుంబాలకు ఇస్తారో అధికారుల ప్రకటిస్తే మంచిది అన్నారు. రైతులు నష్టపోయే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందన్నారు. అయితే ముందస్తుగా ప్రాథమిక సర్వే చేస్తే తప్ప ఏ ఏ భూములు ప్రాజెక్టులోకి వస్తున్నాయానేది అధికారులకు తెలుస్తుంది అన్నారు. తదనంతరం భూములు కోల్పోతున్న రైతులు, బాధితులకు కూడా స్పష్టంగా తెలుస్తుందన్నారు

## రైతులకు అన్యాయం చేస్తే ఊరుకునేది లేదు- పద్మారం గ్రామం మాజీ ఎంపీటీసీ దాని గళ్ళ రాములు



లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములు తీసుకునే అధికారులు రైతుల భూములకు ఎలాంటి నష్టపరిహారం ఇస్తారనేది ముందుగా ప్రకటించకపోవడం సరైన విధానం కాదని పద్మారం గ్రామం మాజీ ఎంపీటీసీ దాని గళ్ళ రాములు తెలిపారు. అయితే ఈ ప్రాజెక్టు నిర్మాణంలో ఏఏ సర్వే నెంబర్లలో ఎంత భూమి తీసుకుంటున్నారో ముందుగా సర్వే చేస్తే తప్ప తెలియదన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో భూములు తీసుకొని అంశంపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు నిర్మాణానికి ఇలాంటి అభ్యంతరం లేదని, అయితే భూములు కోల్పోతున్న ఏ ఒక్కరికి అన్యాయం జరిగితే మాత్రం ఊరుకోబోమన్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి ఎలాంటి అభ్యంతరం లేదు



# కర్మ యోగం... కర్తవ్య పాలన



భారతీయ జీవన దర్శనం ప్రకారం ఈ జగత్తంతా దైవమయం. మనం చేసే ప్రతి కర్మను ఆ పరమాత్మకు అర్పించే 'నైవేద్యం'గా భావించాలి. ఉపనిషత్తులు బోధించిన సూత్రం ప్రకారం, కర్మలను చేస్తూనే వాటి ఫలితాలకు అంటకుండా ఉండటమే జీవన ముక్తి. అహంకారాన్ని వీడి, 'నేను కర్తను కాదు, కేవలం ఒక నిమిత్త మాత్రుడను' అనే భావనతో పని చేసినప్పుడు ఆ కర్మకు పుణ్యపాపాలు అంటవు. ఆర్ష ధర్మం ప్రతిపాదించిన అదుతే జీవన వేదాంతం కర్మయోగం. లోకంలో జన్మించిన ప్రతి మానవుడు కర్మ చేయక తప్పదు. అయితే, ఆ కర్మను బంధనంగా మార్చుకోవాలా లేక మోక్ష మార్గంగా మలచుకోవాలా అన్నదే ఇక్కడి అసలైన ప్రశ్న. భగవద్గీతలో క ృష? పరమాత్మ అందించిన 'కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన' అనే దివ్య శ్లోకం మానవాళికి ఒక శాశ్వత దిక్సూచి. పని చేయడంపైనే నీకు అధికారం ఉంది గానీ, ఫలితంపై లేదని చెప్పడం వెనుక లోతైన మనస్తత్వ శాస్త్రం దాగి ఉంది. ఫలితంపై అతిగా ఆశ పెంచుకున్నప్పుడు మనిషిలో ఆందోళన, భయం, అసహనం ప్రవేశిస్తాయి. అదేపనిని దైవ కార్యంగా భావించి చేసినప్పుడు ఆ కర్మ 'యోగం'గా మారుతుంది. ఇది కేవలం సిద్ధాంతం కాదు, నిత్య జీవితంలో అనుసరించదగిన పరమ సత్యం. కర్మయోగం అంటే పలాయనవాదం కాదు, అది సంపూర?మైన క్రియాశీలత. ఒక శిల్పి విగ్రహాన్ని చెక్కుతున్నప్పుడు కేవలం ఆ ప్రతిమ ఎంత ధరకు అమ్ముడవుతుందనే ఆలోచనతో ఉంటే, ఆ శిల్పంలో జీవం ఉట్టిపడదు. అదే శిల్పి తన నైపుణ్యాన్ని పరమాత్మకు అర్పిస్తున్నాననే భావనతో చెక్కితే, ఆ పనిలో ఒక అలౌకికానందం వెల్లివిరుస్తుంది. అలాగే ఒక వైద్యుడు కేవలం ధనం కోసమే చికిత్స చేస్తే అది వ్యాపారం అవుతుంది. అదే వైద్యుడు రోగిలో దైవాన్ని చూస్తూ, తన విజ్ఞానాన్ని ప్రాణదానానికి అంకితం చేస్తే అది పవిత్ర యజ్ఞమవుతుంది. ఫలితం భగవంతుడి నిర?యమని నమ్మి, తన శక్తినంతా చికిత్సపైనే కేంద్రీకరించినప్పుడు ఆ వైద్యుడికి మానసిక ఒత్తిడి ఉండదు. ఈ నిష్కామ బుద్ధి మనిషిని నిరంతరం ఉన్నత స్థితిలో నిలబెడుతుంది. అగ్ని తన ధర్మాన్ని తాను నిర్వర్తించినట్లు, మనిషి తన స్వధర్మాన్ని నిష్కామంగా ఆచరించాలి. ఈ మార్గంలో అత్యంత ముఖ్యమైనది 'ఫలత్యాగం'. అంటే ఫలితాన్ని వదిలేయడం కాదు, ఫలితం వల్ల కలిగే హర్ష విచారాలకు అతీతంగా ఉండటం. విజయం వస్తే పొంగిపోకుండా, అపజయం ఎదురైతే కుంగిపోకుండా ఉండే స్థితి కర్మయోగికి మాత్రమే సాధ్యం. యోగశాస్త్రం బోధించిన ఈ నిష్కామ కర్మ సిద్ధాంతం వ్యక్తిని కర్తవ్యోన్ముఖుడిని చేస్తుంది. చేసే పనిలో దైవత్వాన్ని వెతుక్కున్నప్పుడు ఒత్తిడి మాయమై శాంతి ప్రవహిస్తుంది. ప్రతి క్షణం మన కర్మను ఒక ఆరాధనగా మలుచుకుంటే, ఈ ప్రపంచమే ఒక వైకుంఠమవుతుంది. స్వార్థపు చీకటిని తొలగించి, సేవా భావం అనే జ్యోతిని వెలిగించుకుందాం. సర్వం ఈశ్వరార్పణమస్తు! నిప్పు నిప్పును కాల్చదు గానీ, దానిపై పడిన వస్తువును కాలుస్తుంది. అలాగే, అహంకారంతో చేసే కర్మలు బంధాలను స ృష్టిస్తే, నిరహంకారంతో చేసే కర్మలు మనసును నిర్మలం చేస్తాయి. సూర్యుడు ప్రతిరోజూ లోకానికి వెలుగును ఇస్తాడు, తనే వెలుగునిస్తున్నాననే అహంకారం ఆయనకు ఉండదు. అటువంటి నిస్వార్థ గుణమే మనల్ని మహోన్నతులుగా తీర్చిదిద్దుతుంది. నిత్య జీవిత సవాళ్లను సాకులు చెప్పకుండా ఎదుర్కోవడం, బాధ్యతలను భారం కాకుండా గౌరవంగా భావించడం కర్మయోగపు అంతరార్థం. ఈ జ్ఞానమే మనల్ని నిరంతరం కర్మపథంలో నడిపిస్తూ, అంతిమంగా ఆత్మానందానికి చేరువ చేస్తుంది.

# డాక్టరమ్మలు తగ్గిపోతున్నారు!

### ఎంబీబీఎస్‌లో పెరిగిన విద్యార్థినులు

### వృత్తిలో చేరాక మానేస్తున్న వైద్యులు

### అనుకూలంగా లేని పరిస్థితులే కారణం

### భవిష్యత్తులో ఆరోగ్య రంగానికి దెబ్బే!

### 'బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్' నివేదిక



డాక్టరమ్మకే కష్టం వచ్చి పడింది! విరామం లేని డ్యూటీలు, మానసిక ఒత్తిడి, ఇంటికిఉఆసుపత్రికి మధ్య నలిగిపోయే దైనందిన పోరాటం.. ఆమెను వైద్య వృత్తిని వదిలిపెట్టేలా చేస్తున్నాయి. నిజానికి ఎంబీబీఎస్ పట్టాను సాధించటం అన్నది ఎన్నో నిద్ర లేని రాత్రుల కల! ఆ కలను నెరవేర్చుకున్నప్పటికీ, వృత్తి ధర్మాన్ని నిర్వర్తించలేని పరిస్థితులు లేడీ డాక్టర్‌లకు ఎదురవుతున్నాయి. మెడలో స్టెతస్కోప్ ధరించి, డాక్టరమ్మ చిరునవ్వుతో కనిపిస్తే చాలు.. జబ్బు సగం నయం అయినట్లే ఉంటుంది. కానీ ఇప్పుడా డాక్టరమ్మకే కష్టం వచ్చి పడింది! విరామం లేని డ్యూటీలు, మానసిక ఒత్తిడి, ఇంటికిఉఆసుపత్రికి మధ్య నలిగిపోయే దైనందిన పోరాటం.. ఆమెను వైద్య వృత్తిని వదిలిపెట్టేలా చేస్తున్నాయి. నిజానికి ఎంబీబీఎస్ పట్టాను సాధించటం అన్నది ఎన్నో నిద్ర లేని రాత్రుల కల! ఆ కలను నెరవేర్చుకున్నప్పటికీ, వృత్తి ధర్మాన్ని నిర్వర్తించలేని పరిస్థితులు లేడీ డాక్టర్‌లకు ఎదురవుతుండటం దురదృష్టకరమే కాదు, దేశ ఆరోగ్య వ్యవస్థకే నష్టం. ఇండియాలో ఎంబీబీఎస్ చదివే మహిళల సంఖ్య పెరుగుతున్నప్పటికీ.. ప్రాక్టీస్ చేసే సమయానికి మహిళా పట్టభద్రులుబీ ఉద్యోగంలో చేరి కొంత కాలం పని చేసిన తర్వాత మహిళా డాక్టర్లు వైద్య వృత్తిని వదిలిపెట్టేస్తున్నారట. బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బి.సి.జి.)ఉ దస్రా అనే స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా విడుదల చేసిన తాజా నివేదిక 'అడ్వాన్సింగ్ విమెన్ ఇన్ లీడర్‌షిప్ ఇన్ హెల్త్ కేర్'లో ఈ విషయాలు వెల్లడయ్యాయి. అనుకూలంగా లేని పరిస్థితులే అందుకు ప్రధాన కారణమని నివేదిక పేర్కొంది.

**తీవ్రమైన ఒత్తిడి**

పురుష డాక్టర్ల కంటే మహిళా డాక్టర్లు ఎక్కువ మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు. నివేదిక ప్రకారం, సుమారు 87 శాతం మంది మహిళా డాక్టర్లు మానసిక అలసటతో విధులను నిర్వర్తిస్తున్నారు.

**ఇల్లుఉఆసుపత్రి**

ఆసుపత్రిలో వారానికి 60 నుండి 80 గంటల కఠినమైన పని వేళలతో పాటు ఇంట్లో పిల్లల పెంపకం, ఇతర కుటుంబ బాధ్యతలు కూడా మహిళలే చూసుకోవాల్సి వస్తోంది. ఈ రెండు రకాల బాధ్యతలను సమన్వయం చేసుకోలేక లేడీ డాక్టర్‌లు తమకు ఇష్టమైన వైద్య రంగాన్ని వదులుకోవలసి వస్తోంది.

**భద్రతా సమస్యలు**

మహిళా డాక్టర్లకు పని ప్రదేశంలో భద్రత అనేది పెద్ద సవాలుగా మారింది. ముఖ్యంగా చిన్న నగరాల్లో పనిచేసే వారిలో 70 శాతం కంటే ఎక్కువ మంది తాము సురక్షతంగా లేమని భావిస్తున్నట్లు తెలిపారు.

**ప్రోత్సాహ లేమి**

పని వేళలు అనుకూలంగా లేకపోవడం, ప్రసూతి సెలవుల తర్వాత తిరిగి చేరడానికి సరైన ప్రోత్సాహం లేకపోవడం వంటివి మహిళా వైద్యులను వెనక్కి లాగుతున్నాయి. అలాగే, వైద్య వృత్తిలో ఉన్నత పదవుల్లో మహిళలు తక్కువగా ఉండటం వల్ల మహిళా వైద్యుల సమస్యలను పట్టించుకునే వారు కరువయ్యారు.

**ప్రభావం**

మహిళా డాక్టర్లు వృత్తిని వదిలితే భవిష్యత్తులో గైనకాలజీ, పీడియాట్రిక్స్ వంటి విభాగాల్లో డాక్టర్ల కొరత ఏర్పడుతుంది. ఇది దేశ ఆరోగ్య వ్యవస్థపై ప్రభావం చూపుతుంది.

**పరిష్కారం**

పని ప్రదేశంలో మహిళా డాక్టర్ల భద్రతను పెంచటం పని వేళల్లో వెసులుబాటును కల్పించటం సమానమైన పనికి సమాన వేతనం పదోన్నతుల్లో సమానత్వం

**గణాంకాలు.. ముఖ్యమైన అంశాలు**

**వృత్తిలో లేనివారు**

పురుషుల్లో కేవలం 5ఉ10 శాతం మంది మాత్రమే ఖాళీగా ఉండగా, మహిళా పట్టభద్రుల్లో 30 శాతం మంది వైద్య వృత్తిలో కొనసాగటం లేదు.

**స్పెషలైజేషన్‌లో వ్యత్యాసం**

సర్జరీ, కార్డియాలజీ, ఆర్థోపెడిక్స్ విభాగాలలోని మొత్తం నిపుణుల్లో మహిళల వాటా 10 శాతం కంటే తక్కువే.

**ప్రవేశాలలో కొరత**

దేశ వ్యాప్తంగా ఇంకా 7ఉ8 లక్షల మంది వైద్య నిపుణుల అవసరం ఉన్నప్పటికీ, సుమారు 60ఉ70 వేల మంది మహిళా నిపుణులు వైద్య వృత్తిలోకి ప్రవేశించటం లేదు.

**నర్సుల్లో మహిళలే అధికం**

దేశంలోని ఆసుపత్రుల్లో ఉన్న నర్సుల్లో సుమారు 70ఉ85 శాతం మహిళలే. కానీ, డాక్టర్లలో సీనియర్ లీడర్‌షిప్ విభాగాల్లో మాత్రం మహిళల సంఖ్య 20 శాతానికే పరిమితమైంది.

# సీఎం రేవంత్ రెడ్డి జిల్లా పర్యటకు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేయండి -- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

అంజనపురం పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం కు సిద్ధం చేయాలి

తరలివచ్చే రైతులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి చర్యలు చేపట్టాలి.

ముఖ్యమంత్రి ప్రారంభించే కొణిజర్ల మండలంలోని గోద్రెజ్ పామాయిల్ ఫ్యాక్టరీ వద్ద ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, జూలై -15:లోకల్ గైడ్ :వైరా నియోజకవర్గంలోని కొణిజర్ల మండలం అంజనపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన గోద్రెజ్ పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న నేపథ్యంలో చేపడుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీసు కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డితో కలిసి బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఫ్యాక్టరీ ప్రాంగణం, సభా వేదిక, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రాంతాలు, రాకపోకల మార్గాలు, భద్రతా ఏర్పాట్లు, ప్రజలకు కల్పించాల్సిన సౌకర్యాలపై అధికారులు, గోద్రెజ్ సంస్థ ప్రతినిధులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన అత్యంత ప్రతిష్ఠాత్మకమైన కార్యక్రమమని, పనిచేసి ప్రతి ఏర్పాటును ముందస్తుగా పూర్తి చేయాలని, ప్రారంభోత్సవ కార్యక్రమానికి రైతులు, ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు.సభా ప్రాంగణంలో ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను శాస్త్రీయంగా రూపొందించాలని, వీఐపీలు, ప్రజాప్రతినిధులు, రైతులు, మహిళలు, మీడియా ప్రతినిధులు, ప్రజల కోసం ప్రత్యేక మార్గాలు, ప్రత్యేక కూర్చునే ఏర్పాట్లు చేయాలని తెలిపారు. బ్యారికేడింగ్, సూచిక బోర్డులు, తగినంత వెలుతురు, తాగునీటి సదుపాయం, తాత్కాలిక మరుగుదొడ్లు, పారిశుధ్య నిర్వహణ వంటి అంశాలను అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేయాలని సూచించారు.భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని పోలీసు శాఖకు సూచిస్తూ, ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా బహుస్థాయి భద్రతా చర్యలు చేపట్టాలని అన్నారు. సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వీఐపీ మార్గాలు, పార్కింగ్ ప్రాంతాలు, ప్రజల రాకపోకలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు.హెలిప్యాడ్ నుండి సభా ప్రాంగణం వరకు ప్రయాణ మార్గాలను ముందుగానే పూర్తిస్థాయిలో పరిశీలించి, రహదారుల మరమ్మతులు, శుభ్రత, ట్రాఫిక్ నియంత్రణ చర్యలను పూర్తి చేయాలని తెలిపారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేసి, ప్రజలకు ముందస్తుగా సమాచారం అంభద్రని సంబంధిత అధికారులను ఆదేశించారు.వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అంబులెన్సులు, వైద్య బృందాలు, అత్యవసర చికిత్సా కేంద్రాలను సిద్ధంగా ఉంచాలని, అగ్నిమాపక శాఖ ఫైర్ టెండర్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. విద్యుత్ శాఖ నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, తాగునీటి సరఫరా, పారిశుధ్యం, వ్యర్థాల తొలగింపు, పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం రాష్ట్రంలో పామాయిల్ సాగు అభివృద్ధికి ప్రోత్సాహకరంగా నిలుస్తుందని ఈ కార్యక్రమం ద్వారా రైతులకు మార్కెటింగ్, ప్రాసెసింగ్ సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని తెలిపారు. అందుకు తగిన విధంగా రైతుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు.సభా ప్రాంగణంలోని ప్రతి విభాగాన్ని సంబంధిత శాఖల అధికారులు స్వయంగా పరిశీలించి, ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయడంలో ప్రతి శాఖ బాధ్యతాయుతంగా వ్యవహరించి, అప్పగించిన పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ స్పష్టం చేశారు.ఈ పరిశీలనలో పోలీసు ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, రెవెన్యూ, విద్యుత్, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక, రవాణా, మున్సిపల్, వ్యవసాయ, ఉద్యాన, పరిశ్రమల శాఖల అధికారులు, గోద్రెజ్ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## దళిత క్రైస్తవ గర్జన భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

రాజ్యాంగ హక్కుల సాధన సమితి మహబూబ్నగర్ జిల్లా సలహాదారులు మిట్టు టైటాస్,సురేందర్,డేవిడ్




( లోకల్ గైడ్ షాద్నగర్ )దళిత క్రైస్తవ గర్జన భారీ బహిరంగ సభను జయప్రదం చేయగలరని రాజ్యాంగ హక్కుల సాధన సమితి మహబూబ్ నగర్ జిల్లా సలహాదారులు మిట్టు టైటాస్,సురేందర్,డేవిడ్ అన్నారు. బుధవారం నాడు షాద్ నగర్ పట్టణంలోని ఎం బి చర్చిలో క్రైస్తవ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 17 వతేదీన మహబూబ్ నగర్ జిల్లాలోని జె జె ఆర్ ఫంక్షన్ హల్ లో ఉదయం 11 గంటలకు నిర్వహించే దళిత క్రైస్తవ గర్జన భారీ బహిరంగ సభను జయప్రదం చేయగలరని వివరించారు.ఐక్యమత్యంతో కలిసి క్రైస్తవులంతా హక్కులు సాధించుకోవాలని తెలిపారు. క్రైస్తవ్యంలోకి మారిన ఎస్సిలకు ఎస్సి హోదా కల్పించాలని అన్నారు. అంతేకాకుండా నిత్యం క్రైస్తవులపైన నిరంతరం జరిగే దాడులను అరికట్టేందుకు చర్యలుతీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సభకు ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, ఎంపీ మల్లురవి, బిఆరెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్,సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ,ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్రైస్తవ నాయకులు దేవయ్య,అభిషేక్ అబ్రహం, స్వామిదాస్,జోసఫ్ ఫ్రాంక్లిన్, తిమోతి,కృష్ణపాల్,ఐజాక్,రవితేజ, మల్లేష్,పీటర్,రవి,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## "ప్రజాస్వామ్య బలోపేతానికి ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలి : రాయికల్ శ్రీనివాస్"





( లోకల్ గైడ్ షాద్నగర్ )కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో విజయవంతంగా అమలు చేయాలని ఫరూక్నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయికల్ శ్రీనివాస్ అన్నారు.ఫరూక్నగర్ మండలంలోని రాసుమల్లగూడెం గ్రామ సర్పంచ్ నత్తి శివరాములు ఆహ్వానం మేరకు గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఇంటింటికీ సాగుతున్న ఓటర్ల నమోదు, వివరాల సవరణ, అవసరమైన పత్రాల సేకరణ ప్రక్రియను పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి కార్యక్రమం పురోగతిని తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రాయికల్ శ్రీనివాస్ మాట్లాడుతూ ...ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హత కలిగిన ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుంచి మిస్ కాకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని సూచించారు.గ్రామ ప్రజలు కూడా తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా పరిశీలించి, అవసరమైతే సవరణలు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ూ×= ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమిష్టిగా పనిచేస్తే ప్రతి అర్హుడికి ఓటు హక్కు అందుబాటులోకి వస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ మహేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజ్ గౌడ్, చించోడ్ గ్రామ సర్పంచ్ ర్యాకల శ్రీనివాస్, దేవునిపల్లి సర్పంచ్ మల్లేష్, కంసాన్‌పల్లి మాజీ ఎంపీటీసీ తుపాకుల శేఖర్,చించోడు అనంతం,చించోడు రాజు,అప్పారెడ్డిగూడ డిప్యూటీ సర్పంచ్ సీతారాములు, గ్రామ అధ్యక్షుడు రాజేష్ రెడ్డి, వార్డ్ సభ్యుడు దంగుల నరేందర్, మెరుగు రవీందర్, తిరంగి నవీన్, నరసింహులు, నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన ఏ వ్యక్తి ఓటు హక్కు కోల్పోవదు..

కొందుర్గ్ మండల కేంద్రంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ విజయవంతం చేయాలి

కొందుర్గ్ మండల మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్



( లోకల్ గైడ్ షాద్ నగర్ )స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ లో భాగంగా కొందుర్గ్ గ్రామ పంచాయతీలో దీూా లు మరియు అధికారులు నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొని, ూ×= విజయవంతం కోసం ప్రయత్నం చేయాలని పిలుపునిచ్చిన కొందుర్గ్ మండల మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ ., ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామ ప్రజలు,యువజన సంఘాలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రతి ఒక్కరు భాగస్వామ్యం అయ్యి, అర్హత కలిగిన ఏ వ్యక్తి కూడా కోల్పోకుండా చూసుకొని కొందుర్గ్ మండల కేంద్రంలో సార్ ప్రక్రియ విజయవంతం చేయాలని రాజేష్ పటేల్ కోరారు..ఈ కార్యక్రమంలో గ్రామ లో గల 73,74,75,76,77 బూతులకు భాధ్యులైన బి పి ఓ లు, జిపిఓ లు హరీష్ మరియు లక్ష్మి మరియు బి ఎల్ ఓ లు యశోద రజియా బేగం సంతోష ప్రమీలమ్మ మరియు యాదగిరి సున్నాల శ్రీనివాస్ కృష్ణ సంజీవ్ సాయి కులకర్ణి సచిన్ పద్మారావు మరియు,గ్రామ ప్రజలు, యువజన సంఘాలు తదితరులు పాల్గొన్నారు....

## మోత్కులగూడలో రూ.1.71 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





( లోకల్ గైడ్ షాద్నగర్ ) నందిగామ మండలం మోత్కులగూడ గ్రామంలో డీఎంఎఫ్టీ నిధులతో రూ.5.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులు, రూ.5.50 లక్షల అండర్ డ్రైనేజ్ నిర్మాణం, అలాగే మోత్కులగూడ--కేసారం గ్రామాల మధ్య రూ.1.60 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఫరూక్నగర్ నుంచి ఈదులపల్లి వరకు ఎంఎంఆర్ గ్రాంట్స్ కింద రూ.5.60 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ప్రజలకు మెరుగైన రహదారులు, పారిశుద్ధ్య సౌకర్యాలు, మౌలిక వసతులు కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు.గత పదేళ్లలో గ్రామాల అభివృద్ధిని బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని విమర్శించిన ఎమ్మెల్యే శంకర్, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల రూపురేఖలు మారేలా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందన్నారు. పారదర్శక పాలనతో ప్రతి రూపాయి ప్రజల అభివృద్ధికే ఖర్చు చేస్తున్నామని, గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ చక్రధర్ గౌడ్, మాజీ ఎంపీపీ ఎం. శివశంకర్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దేపల్లె కుమార్ గౌడ్, మాజీ అధ్యక్షుడు జంగ నరసింహులు, మోత్కులగూడ సర్పంచ్ జట్ట లావణ్య రమేష్, పలువురు సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## శాఖాంబరి ఉత్సవాలను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని...

అమ్మవారి కృపాకటాక్షలతో అందరూ బాగుండాలని కోరుకున్న ఎమ్మెల్యే..



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై15(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ,శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయంలో నిర్వహిస్తున్న శాఖాంబరి ఉత్సవాల సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్-నీలిమ రెడ్డి కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకొని, అధికారికంగా జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు.ఆలయ ప్రధాన అర్చకులు, పాలకమండలి సభ్యులు ఎమ్మెల్యే దంపతులకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి, వేదమంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా ఆలయ మర్యాదలు నిర్వహించారు. అనంతరం శ్రీ మహాగణపతి, శ్రీ ఆంజనేయస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే దంపతులు, శ్రీ భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అధికారిక జ్యోతి ప్రజ్వలనతో శాఖాంబరి ఉత్సవాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న ఈ పవిత్ర సంప్రదాయంలో ఈ ఏడాది శాఖాంబరి ఉత్సవాలను తన చేతుల మీదుగా ప్రారంభించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు నెలకొన్న వేళ, అమ్మవారి ఆశీస్సులతో సమృద్ధిగా వర్షాలు కురిసి కరువు తొలగిపోవాలని, ప్రజలంతా ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఉత్సవాల నిర్వహణలో భక్తుల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్న ఎమ్మెల్యే, ఉత్సవాల సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ నిర్వాహకులకు సహకరించాలని భక్తులను కోరారు. శ్రీ భద్రకాళి అమ్మవారి కృపాకటాక్షాలు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ సునీత,ఆలయ ప్రధాన అర్చకులు శేషు మరియు నాయకులు ఆంజనేయులు,పూర్ణ,సతీష్,వీరన్న,భక్తులు పాల్గొన్నారు.

## ఇథనాల్ ఫ్యాక్టరీ మూసివేసే వరకు ఉద్యమం కొనసాగిస్తాం.. కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ సవాల్

రసమయి బాలకిషన్‌పై అసత్య ఆరోపణలు సహించం --

ప్రజాక్షేత్రంలో చర్చకు సిద్ధమన్న పాకాల మహిపాల్ రెడ్డి




లోకల్ గైడ్ బెజ్జంకి జులై 15: బెజ్జంకి మండల కేంద్రంలోని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. స్థానిక ఇథనాల్ ఫ్యాక్టరీ వల్ల పర్యావరణ కాలుష్యం, నీటి వనరుల కలుషితం, చేపల మరణాలు, ప్రజలు--పశువుల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడుతోందని ఆరోపిస్తూ, ఫ్యాక్టరీ మూసివేసే వరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమం కొనసాగుతుందని ప్రకటించారు.మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ నేతృత్వంలో జరిగిన ప్రజా ఉద్యమాన్ని విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్ నాయకులకు లేదన్నారు. ఇథనాల్ ప్లాంట్‌కు అనుమతులు కాంగ్రెస్ హయాంలోనే ఇచ్చారని, బయో-పవర్ ప్లాంట్ పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. ఫ్యాక్టరీ యాజమాన్యం నుంచి కాంగ్రెస్ నాయకులు లబ్ధి పొందినట్లు తమ వద్ద ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు.రసమయి బాలకిషన్‌పై అసత్య ఆరోపణలు చేస్తే ఉపేక్షించబోమని హెచ్చరించిన ఆయన, ప్రభుత్వ భూముల వ్యవహారాలపై కాంగ్రెస్ నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బోనగిరి రామచంద్రంకు సంబంధించిన ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 559ను నాలా కన్వర్షన్ చేసి పట్టా భూమిగా మార్చి విక్రయించారా అనే విషయాన్ని స్పష్టం చేయాలని కోరారు.ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు తమ వైఖరి మార్చుకుని ప్రజా ఉద్యమంలో భాగస్వాములు కావాలని, లేకుంటే ప్రజాక్షేత్రంలో చర్చకు సిద్ధంగా ఉన్నామని పాకాల మహిపాల్ రెడ్డి అన్నారు. ప్రజా సమస్యలపై ప్రజలతో కలిసి పోరాడాలని, లేకపోతే ప్రజలే తగిన తీర్పు ఇస్తారని పేర్కొన్నారు.ఈ సమావేశంలో లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి తదితర నాయకులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ (అలుమ్ని) భవన నిర్మాణానికి అందరూ సహకరించాలి

ప్రభుత్వ పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ఇ.వి. శ్రీనివాస్ రావు...వెల్లడి.



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి,జూలై(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పూర్వ విద్యార్థుల కోసం (అలుమ్ని) ఆత్మీయ భవన నిర్మాణం చేపట్టనున్నట్లు ప్రభుత్వ పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సంఘం (ూూా) అధ్యక్షుడు ఇ.వి. శ్రీనివాస్ రావు తెలిపారు. త్వరలో భూమిపూజ కార్యక్రమం నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు.కళాశాల ప్రాంగణంలో అలుమ్ని భవన నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని పూర్వ విద్యార్థుల సంఘం కమిటీ సభ్యులతో కలిసి ఆయన సందర్శించి, స్థల అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం కళాశాలలో శరవేగంగా కొనసాగుతున్న నూతన భవన నిర్మాణ పనులను కూడా పరిశీలించి, ప్రాజెక్టు పురోగతిపై అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా ఇ.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో చదివిన పూర్వ విద్యార్థులందరూ తమ కళాశాల పట్ల ఉన్న అనుబంధాన్ని చాటుతూ అలుమ్ని భవన నిర్మాణానికి స్వచ్ఛందంగా విరాళాలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ భవనం భవిష్యత్ తరాల పూర్వ విద్యార్థులకు సమావేశాలు, సేవా కార్యక్రమాలు, శిక్షణలు, మార్గదర్శక కార్యక్రమాలకు శాశ్వత వేదికగా నిలుస్తుందని తెలిపారు.అలుమ్ని భవన నిర్మాణానికి విరాళాలు అందించదలచిన వారు క్రింది బ్యాంకు ఖాతాకు జమ చేసి, రశీదు వివరాలతో పాటు తమ పేరు, బ్యాచ్, సంప్రదింపు వివరాలను సంఘం కోశాధికారి పడిశాల ఆనంద్ కుమార్ కు తెలియజేయాలని కోరారు.ఖాతా వివరాలు:ఖాతా పేరు: పూర్వ విద్యార్థుల సంఘం -- ప్రభుత్వ పాలిటెక్నిక్, వరంగల్ ఖాతా సంఖ్య: 62052476227బ్యాంకు: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ( ఎంజీఎం శాఖ, వరంగల్ఈ సందర్భంగా కళాశాల నూతన భవన నిర్మాణానికి నిధుల కేటాయింపులో, అలాగే అలుమ్ని ‌ వనానికి స్థల కేటాయింపునకు అనుమతులు పొందడంలో విశేష సహకారం అందించిన కళాశాల మాజీ ప్రిన్సిపాల్ బైరి ప్రభాకర్ సేవలను కొనియాడారు. ఆయన అనుభవం, మార్గదర్శకత్వం కళాశాల అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని పేర్కొంటూ, ప్రభుత్వ పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సంఘానికి శాశ్వత ఆహ్వానితుడిగా ఆయన సేవలను వినియోగించుకోవాలని కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు ప్రకటించారు.అనంతరం ప్రాజెక్టు మేనేజర్ లక్ష్మణ్ నూతన కళాశాల భవన నిర్మాణ పనుల పురోగతిని పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులకు వివరించారు.ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి మేకల అక్షయ్ కుమార్, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాస్, సంఘం కమిటీ సభ్యులు ఉమేందర్, భిక్షపతి, సాయిరాజ్, మధుసూదన్, భావనరుషి, కుమార్, శశి, రవి, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి పేద కుటుంబానికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం. దత్తాయిపల్లిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు.

-- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి.

వనపర్తి లోకల్ గైడ్ జున్ 15 :ప్రతి పేద కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. బుదవారం వనపర్తి మండలం దత్తాయపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శాసనస భ్యులు తూడి మేఘారెడ్డి శంకుస్థాపనలు, భూమి పూజలు చేశారు. ఈ సందర్భంగా రెండు అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణం, గ్రామపంచాయతీ భవన నిర్మాణం, గోదాముల నిర్మాణం, శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజలు నిర్వహించి శంకుస్థాపనలు చేశారు. అనంతరం గ్రామంలోని 8 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నూతన గృహప్రవేశ కార్యక్రమాలకు హాజరై వారికి నూతన వస్త్రాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు.సొంత ఇంటి కల నెరవేరిన ప్రతి కుటుంబంతో ఆప్యాయంగా మమేకమై వారి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో సొంత ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని, రేకుల ఇళ్లు, గుడిసెలు, అద్దె ఇళ్లలో జీవనం సాగిస్తూ ఎండలు, వర్షాలు, గాలివానలు వచ్చిన ప్రతిసారి ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బతికామని వారు పేర్కొన్నారు.చిన్న చిన్న పిల్లలను పెట్టుకొని వర్షపు నీరు కారే ఇళ్లలో, వేసవిలో భరించలేని వేడిలో, చలికాలంలో తీవ్ర ఇబ్బందులతో జీవనం గడిపిన పరిస్థితులను గుర్తు చేశారు. ఒక సురక్షితమైన గూడు కోసం ఎన్నో సంవత్సరాలు ఎదురుచూసామని కన్నీటి పర్యంతమైయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించిందని ఎమ్మెల్యే తెలిపారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి వారి సొంత ఇంటి కలను నిజం చేస్తోందని అన్నారు. పేద కుటుంబాలు గౌరవంగా, ఆత్మవిశ్వాసంతో, సురక్షితమైన వాతావరణంలో జీవించేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, దత్తాయపల్లి గ్రామ అభివృద్ధికి ఇప్పటికే దాదాపు రూ.7 కోట్ల విలువైన అభివృద్ధి పనులు మంజూరు చేసినట్లు తెలిపారు.గ్రామంలో మౌలిక వసతుల కల్పన, రహదారులు, భవనాలు, తాగునీరు, విద్యుత్, ఇతర ప్రజావసరాల కల్పనకు ప్రత్యేక ప్రణాళికతో పనిచేస్తున్నామని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రతి కుటుంబంలో ఆర్థిక భరోసా, సామాజిక భద్రత, అభివృద్ధి ఫలాలు చేరేలా పనిచేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ వెంకటయ్య ఉప సర్పంచ్ కిషన్ నాయక్ మాజీ ఎంపీపీలు శంకర్ నాయక్, కిచ్చారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మైనార్టీ నాయకులు రహీం, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అధికారులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\